ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

26-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 326, పేజీలు : 10+4 వెల : 6.50


సామాన్యుడికి అందని 'వైకుంఠం'! 2లో

దంతెవాడలో ఎన్‌కౌంటర్.. ముగ్గురు నక్సల్స్ మృతి

## మైనారిటీ సంక్షేమం కోసం

# ప్రత్యేక ఆర్థిక ఉపప్రణాళిక



● వక్ఫ్‌బోర్డు ఆస్తుల రక్షణకు చర్యలు ● ప్రత్యేక ఉర్దూ వర్సిటీ ఏర్పాటు చేస్తాం ● ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రత్యేక ఉప ప్రణాళిక ద్వారా మైనార్టీల సంక్షేమానికి నిధులు అధికంగా నమకూరతాయని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఉప ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు, నిర్దేశిత సంక్షేమ కార్యక్రమాల కార్యచరణ సత్వరం జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు..మైనార్టీలకు చెందిన వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ విషయంలో చర్యలు చేపట్టాలన్నారు. ఆస్తులపై ఆరా తీయడంతో పాటు కబ్జాకు గురైన వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటవుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటరు సేవలను వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం.వారి అభ్యున్నతికి చేపట్టిన పలు పథకాల అమలు, ఉప ప్రణాళిక ఏర్పాటు తదితరంశాలపై సిఎం జగన్ సోమవారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముస్లిము మైనార్టీల ప్రయోజనాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. ఇందులో భాగంగా వారికి ఆర్ధికంగాను, సామాజికంగా సమున్నత స్థానాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుందన్నారు. వారికి ఉపకరించే దిశలో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. విద్యా, వైద్య, ఆరోగ్యపరంగా వారికి అనేక సేవలను అందుబాటులో ఉంచి నట్లు వివరిం చారు. రాష్ట్రం వక్ఫ్ ఆస్తులనుకాపాడే లక్ష్యంతో ప్రభుత్వం అడుగులు వేస్తోం దన్నారు. గత ప్రభుత్వం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. వక్ఫ్ ఆస్తులను అన్యాక్రాంతం చేసే దిశలో వ్యవహ ≫2

## విశాఖలో జనవరి 7న ఒబిసి మోర్చా బహిరంగ సమావేశం 2లో



సోమవారం పులివెందుల చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సిఎం జగన్, తల్లి విజయమ్మ

## క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో

# సిఎం జగన్


### కిలోమీటర్ల మేర బారికేడ్లు ఏర్పాటు

**పులివెందుల, డిసెంబరు 25, ప్రభాతవార్త:** పులివెందులలోని సిఎస్ఐ చర్చిలో సోమవారం ఉదయం క్రిస్మస్ ప్రత్యేక ప్రార్థనల్లో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మూడోరోజు సోమవారం ఇడుపులపాయ ఎస్టేట్ నుండి హెలికాప్టర్ ద్వారా సిఎం జగన్ పులివెందుల చేరుకున్నారు. చర్చిలో జరిగిన సామూహిక ప్రార్థనా కూటములో సిఎం జగన్, తల్లి విజయమ్మ, సతీమణి వైఎస్ భారతి, వైఎస్ ప్రకాష్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితర కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. క్రిస్‌మస్ పర్వదిన ఆవశ్యకత గురించి ఫాస్టర్ వివరించారు. అనంతరం తల్లి విజయమ్మతో కలిసి సిఎం జగన్ కేకు కట్ చేసి ఇరువురు తినిపించుకున్నారు. తల్లి విజయమ్మ కుమారుడు జగన్‌కి ముద్దుపెట్టిఆశీర్వదించారు. అనంతరం నూతనసంవత్సరానికి సంబంధించిన క్యాలెండరును సిఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సత్యపథంవైపు నడవాలని, ఆ కరుణామయుడి ఆశీస్సులు అందరికీ అందాలని ఆకాంక్షించారు. అక్కడున్న క్రైస్తవ మతస్థులకు క్రిస్‌మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముంచిన పొగమంచు

◆ పలు రాష్ట్రాల్లో దట్టంగా కమ్ముకున్న వైనం ◆ విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** దేశ రాజధాని ఢిల్లీ సహా పలు రాష్ట్రాలను పొగమంచు కమ్మేసింది. ఢిల్లీలో ఉష్ణోగ్రత 9.4 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయింది. ఈ కారణంగా రహదారిపై ప్రయాణాలు అత్యంత కష్టంగా మారాయి. మరోవైపు పాలం విమానాశ్రయంలో ఎదురుగా కొద్ది మీటర్ల దూరంలో ఉన్న వస్తువులు కూడా కనిపించనంత దట్టంగా పొగ మంచు కమ్ముకుంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం ఇక్కడ రన్‌వేపై విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. దీంతో అత్యవసరంగా టేకాఫ్ కావాల్సిన విమానాల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి వచ్చింది. పలు జాతీయ,అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఇప్పటికే ఈ విమానాశ్రయానికి వస్తున్న పలు విమానాలను దారి మళ్లించారు. ప్రయాణికులు ఫ్లైట్ స్టేటస్‌ను తరచూ చెక్ చేసుకోవాలని స్పైస్‌జెట్ కోరింది. ఢిల్లీ చుట్టుపక్కల రాష్ట్రాల్లోని వివిధ ఎయిర్‌పోర్టుల్లో కూడా విజిబిలిటీ 0 మీటర్లకు పడిపోయినట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇక హైదరాబాద్ విమానాశ్రయానికి వస్తున్న కొన్ని విమానాలను కూడా తక్కువ విజిబిలిటీ కారణంగా దారి మళ్లించారు. దట్టమైన పొగమంచు కారణంగా సోమవారం ఉదయం 6 గంటలకు దిగాల్సిన బెంగళూరు, ముంబై విమాన సర్వీసుల ల్యాండింగ్‌కు ఎటిసి అధికారులు అనుమతించలేదు. మరో మూడు విమాన సర్వీసులను గన్నవరం మళ్లించారు.



అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంపై పొగమంచు ఆవరించిన దృశ్యం

## రాష్ట్రంలో పెరుగుతున్న

# కరోనా కేసులు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో కరోనా కొత్త వేరియంట్ జీఎస్-1లు కేసులు పెరుగుతున్నాయి. దీంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కేరళలో ఈ వేరియంట్ వ్యాప్తిలో ఉన్నందున అక్కడ నుంచి వచ్చే అయ్యప్పస్వాములకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ వేరియంట్ వలన వచ్చే కోవిడ్ రుగ్మతలు అంతగా ఆందోళనకరమైన అంశాలు కాకున్నా, సాక్షాత్తు ముఖ్యమంత్రి సిఎం జగన్ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ≫2

## 31లోగా పరిష్కరించకుంటే

# సమ్మె మరింత ఉధృతం

### అంగన్‌వాడీ కార్యకర్తల హెచ్చరిక

**విజయవాడ,డిసెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** పనిభారానికి తగిన వేతనం అడుతున్న తమ ఆందోళనను చులకన భావంతో చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరి తీవ్ర ఆక్షేపణీయమని అంగన్‌వాడీవర్కర్స్ సంఘం(సీఐటీయు) నాయకులు వ్యాఖ్యానించారు. తమ సమస్యలను పరిష్కరించడానికి బదులు అణచివేత వైఖరిని ప్రభుత్వం వ్యవహరించడం సహించరానిదన్నారు. తమ సమ్మె విషయంలో ప్రభుత్వం ఈ నెల 31 నాటికి పరిష్కరించకుంటే ఆందోళనను తీవ్రతరం చేస్తామని సిఐటియు హెచ్చరించింది. కనీస వేతనం రూ. 26వేలుకు పెంచాలని, గ్రాట్యూటీతోపాటుగా ఇతరసమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని గత 14రోజులుగా ≫2






# సామాన్యుడికి అందని 'వైకుంఠం'!

## నేరుగా కొండకు వస్తే ఆలయానికి నో 'వే'?

**తిరుమల, డిసెంబరు 25, ప్రభాతవార్త ప్రతినిధి:** ధనుర్మాసంలో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలోపల పవిత్రమైన వైకుంఠద్వార దర్శనం సామాన్యభక్తులకు నిరాశే కలిగిస్తోంది. రోజువారీగా సాధారణ సర్వదర్శనం కల్పించే తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఈ పదిరోజులు ఆ దర్శనాలను పూర్తిగా రద్దుచేయడంతో ఇప్పటికే తెలుగురాష్ట్రాలనుండేగాక తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుండి భక్తులు తిరుమలకు తరలివస్తున్నారు. ఈ భక్తులకు ఎటువంటి దర్శన టోకెన్లుగానీ, టిక్కెట్లు గానీ అందుబాటులో లేకపోవడంతో ఆలయంలోపలకు వెళ్లే అవకాశం లేకపోతోంది. దీంతో చాలామంది రెండు రోజులుగా నరసరి మూడునాలుగువేలమంది వరకు భక్తులు తిరుమలకు చేరుకుని ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయ కొట్టి మొక్కులు తీర్చుకుని, తిరుమలలో విశేషాలంకరణలతో ఏర్పాటుచేసిన రంగనాథస్వామి ఆలయం దర్శించుకుని తిరుగుప్రయాణమవుతున్నారు. గత రెండు రోజులుగా శని, ఆదివారాల్లో వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి పర్వదినాల్లో తిరుమలకు భారీగా భక్తులు చేరుకున్నారు. 80వేలవరకు టిక్కెట్లు, సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేయడంతో అందుకున్న భక్తులే ఆలయంలోపలకు చేరుకుని మోక్షమార్గం వైకుంఠద్వారంలో స్వామివారిని దర్శించుకోగలిగారు. టోకెన్లులేని భక్తులు మూడునాలుగు వేలమంది వరకు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఇలాంటి వారిలో తమిళనాడు నుండి వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య అధికంగా ఉంది.

పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి డిసెంబర్ 23వతేదీ నుండి జనవరి 1వరకు ఆన్‌లైన్‌లో పదిరోజులకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు 2.25లక్షల టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో పదిరోజులకు 4.23లక్షలు టైమ్‌స్లాట్ టోకెన్లు విడుదల చేసిన టిటిడి నరసరి సోమవారం ఉదయం వరకు పూర్తిగా జనవరి 1వరకు దర్శన టోకెన్లు మంజూరుచేసింది. ఈ టోకెన్లు జారీ సంగతి తెలియని భక్తులు సాధారణరోజుల్లాగే తిరుమలకు చేరుకుంటున్నారు. ఇక్కడ వైకుంఠం-2క్యూకాంప్లెక్స్‌లో అనుమతించక పోతుండటంతో పరిస్థితి తెలుస్తోంది. దీంతో చేసేది లేక సామాన్యభక్తులు శ్రీవారిని దర్శించుకోలేమని నిరాశ వెలిబుచ్చుతున్నారు. పెరిగిన భక్తుల రద్దీతో సోమవారం ఉదయం నుండి 2లడ్డూలు ప్రతి భక్తునికి విక్రయిస్తున్నారు. అదనపు లడ్డూలు కావాలంటే కౌంటర్లలోని సిబ్బంది ఇవ్వలేమని నిస్సహాయత వ్యక్తం చేస్తున్నారు. దీంతో సామాన్యభక్తులు దర్శనం లేకపోయినా లడ్డూలు ఇవ్వలేరా?అని నిట్టూర్చుతున్నారు. గత రెండురోజుల పరిస్థితి గమనిస్తే 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు, ఆఫ్‌లైన్ టైమ్‌స్లాట్ సర్వదర్శన టోకెన్లు, ప్రోటోకాల్‌లో ఉన్న స్వయంగా వచ్చిన ప్రముఖులకు విఐపి బ్రేక్, శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్లు కలిగిన భక్తులు తిరుమలకు చేరుకుని స్వామివారిని వైకుంఠద్వారంలో దర్శనం చేసుకున్నారు. ఏకాదశిరోజు శనివారం అర్ధరాత్రి వరకు 67,906మంది భక్తులు మహాలఘులో స్వామివారిని దర్శించుకోగా,కానుకల ద్వారా 2.50కోట్లు ఆదాయం, ద్వాదశిరోజు ఆదివారం 63,519మంది భక్తులు దర్శనం చేసుకోగా 5.05కోట్లు హుండీ ఆదాయం లభించింది. సోమవారం సాయంత్రం వరకు 45వేలమంది భక్తులకు మహాలఘులో వైకుంఠద్వార దర్శనం చేయించారు. ఆలయంలోపల అన్ని ఆర్జిత సేవలు రద్దు చేయడం, సిఫార్సులేఖలు రద్దుతో సామాన్యభక్తులు మాత్రం ముక్తిమార్గం వైకుంఠద్వార దర్శనం చేసుకోలేకపోతున్నామని అసంతృప్తి చెందుతున్నారు. మరీ టిటిడి అధికారులు ఈ సామాన్యభక్తుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుంటారా అనేది చూడాల్సిందే. 2024 జనవరి 1వతేదీ వరకు సాధారణ సర్వదర్శనం రద్దుచేయడంతో సామాన్యభక్తులకు కష్టాలు తప్పడంలేదు.

# ప్రత్యేక ఆర్థిక ఉపప్రణాళిక

≫ రించిందన్నారు.మైనార్టీలను ఎంత మాత్రం పట్టించుకో లేదన్నారు. తమ ప్రభుత్వం ఈ మూడేళ్లకాలంలో మైనార్టీలకు అండగా నిలిచింద న్నారు.అధికారులు వక్ఫ్ భూములపై పూర్తి స్థాయిలో అధ్యయనం చేయాలన్నారు. వక్ఫ్ ఆస్తుల సంరక్షణలో భాగంగా ఆయా భూముల చుట్టూ ప్రహరీ నిర్మించాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వీటి నిర్మాణం చేపట్టే విధంగా అధికారులు కార్యచరణను చేపట్టాలన్నారు.భూముల చుట్టూ ప్రహరీ నిర్మించిన తరువాత ఆయా చోట్ల హోం గార్డులను వాటి రక్షణకోసం ఏర్పాటు చేయాల న్నారు. ఆయా భూములను ఏ మేరకు వాడుకో గలమనే విషయంపై అధ్యయనం చేయాలన్నారు. నిపుణుల సలహాలు తీసుకోవాలన్నారు.ఉర్దూ అకాడమీని మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలన్నారు. అకాడమీలు ఎలా అభివృద్ధి చేయాలన్న దానిపై ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు.షాదీఖానాల నిర్వాహణను మైనార్టీ శాఖకు బదిలీ చేయాల న్నారు. మైనార్టీ శాఖలో ఖాళీ పోస్టుల వివరాలను గురించి అధికారుల నుంచి సీఎం జగన్మోహనరెడ్డి ఈ సమావేశంలో తెలుసుకుంటూ ఆయా ఉద్యోగా లను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉద్యోగాల నియమాకానికి సంబంధించి ఆర్థిక శాఖ అధికా రులతో సమావేశమై, అందుకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలన్నారు.విజయవాడ,గుంటూరు పరిసర ప్రాంతాల్లో హజ్‌హౌస్ నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు సీఎం జగన్మోహనరెడ్డి ఎదుట ప్రవేశపెట్టారు.ఈ ప్రతిపాదనపై సిఎం జగన్మోహనరెడ్డి సానుకూలరీతిలో స్పందిస్తూ కచ్చితంగా హౌస్ నిర్మిస్తామని తెలిపారు.ఈ దిశలో అన్ని చర్యలు చేపట్టాలన్నారు.హజ్ కమిటీలు,వక్ఫ్ కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తి చేయాల న్నారు. కమిటీల ఏర్పాటు దిశలో అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.మైనార్టీ సంక్షేమానికి ఉద్దేశించిన రుణ,రాయితీ పథకాలను వారికే అంద జేయాలన్నారు.ఆయా పథకాలకు సంబంధించిన అర్జీలను వెంటనే పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం గుంటూరులో నిర్మాణం చేపట్టి, అర్థాం తరంగా నిలిపివేసిన క్రిస్టియన్ భవన నిర్మాణ పనులను చేపట్టాలన్నారు.అసంపూర్ణంగా వున్న ఈ భవన నిర్మాణాన్ని చేపట్టి,పూర్తి చేయాలన్నారు. విజయవాడలో ఇటీవలనే క్రిస్టియన్ పాస్టర్లుకు గౌరవ వేతనాలను అందజేసినట్లు తెలిపారు.

విదారాష్ట్రంలోని ముస్లిం మైనార్టీలందరి సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం అంకితభావంతో ప్రత్యేక చర్యలు తీసుకు ంటున్నట్లు వివరించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ, మజీదులు, ఇమామ్, మౌజమ్‌లకు గౌరవ వేతనం, ఇతరంశాలపై మైనా ర్టీలకు సీఎం జగ్మోహనరెడ్డి కీలక ఆదేశాలు జారీ చేసారు.ఆమేరకు మైనార్టీ సంక్షేమానికి సంబంధించి సంబంధిత అధికారులకు సిఎం జగన్ ఎప్పటి కప్పుడు కీలకాదేశాలు జారీచేస్తున్నారు.ఈ సంద ర్భాల్లో అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వక్ఫ్ భూములు,ఇతర ఆస్తుల పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.వక్ఫ్ ట్రిబ్యు నల్ ద్వారా సమస్యలను తక్షణం పరిష్కరించు కోవాలన్నారు. మైనార్టీలకు ఇబ్బందికరంగా మారిన అంశం తగిన స్మశానవాటికలు లేకపోవడ మన్నారు. మైనార్టీలకు కొత్త స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు ఈ ఏడాది ప్రాధాన్యత అంశంగా తీసుకుని మైనార్టీలకు కొత్త శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలన్నారు. ఇమా మ్‌లు, మౌజములు, పాస్టర్లుకు సకాలంలో గౌరవ వేతానాల చెల్లింపులు జరగాలన్నారు.వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇమామ్.,మౌజమ్‌లకు గౌరవ వేతనం కోసం కొత్త దరఖాస్తులు వచ్చినట్లు అధికా రులు సమాచారం అందిస్తున్నారన్నారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాల న్నారు. మైనార్టీ విద్యార్థుల వసతి గృహాలు అద్దె భవనాలులో కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపన సమాచారంపై సిఎం జగన్మోహనరెడ్డి స్పందిస్తూ ఈ హాస్టళ్లకు సొంత భవనాల నిర్మాణం జరగాలన్నారు.ఆ దిశలో జరుగు తున్న కార్యచరణ నివేదికను ఆయన అధికారులను అడిగి తెలుసుకు న్నారు.రూ.75కోట్లుతో అయిదు గురుకుల పాఠశా లలు, రెండు వసతి గృహాలను ఏర్పాటు చేస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఇప్పటికే ప్రారంభమైన అన్ని ప్రాజెక్టులు, అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాల న్నారు. వైఎస్సార్ జగనన్న సమగ్ర భూసర్వేతో పాటు వక్ఫ్ భూముల సర్వే జరగాలన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 500 ఎకరాల వక్ఫ్‌బోర్డు ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇతరుల స్వాధీనంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి సూచించారు.

## విశాఖలో జనవరి 7న ఒబిసి మోర్చా బహిరంగ సమావేశం

### బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి

**విజయవాడ, డిసెంబర్25, ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పేద ప్రజల గురించి కార్యచరణతో కూడిన పథకాలను అమలు చేసిన ఘనత దివంగత మాజీ ప్రధాని అటల్‌బీహరి వాజ్‌పాయ్‌కు దక్కుతుందని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.వాటిని చిత్తశుద్ధితో అమలు చేస్తూ, మరిన్ని పథకాలను అందుబాటు లోకి ప్రధాని నరేంద్రమోడీ తీసుకుని వస్తున్నార న్నారు. జనవరి7న విశాఖపట్టణంలో ఒబిసి మోర్చా బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడ భారతీయ జనతా పార్టీ ఒబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది.ఈ కార్యక్ర మంలో భాగంగా దివంగత వాజ్‌పాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి దగ్గుబాటి పురందేశ్వరి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వాజ్‌పేయ్ రాజకీయ నాయకుడు కాదన్నారు.రాజనీతి కలిగిన వ్యక్తి అని కొనియాడారు.అందరిని కలుపుకొని పోయే వ్యక్తి వాజ్‌పేయ్ అన్నారు.




ఒడిశాలోని పూరీలో సముద్రం ఒడ్డున సోమవారం క్రిస్మస్ సందర్భంగా శిల్పి పట్నాయక్ ఇసుకతో అద్భుతంగా తీర్చిదిద్దిన శాంతాక్లజ్ సైకత శిల్పం

## గిన్నెస్‌కు ఎక్కిన 'సైకత' శాంతాక్లజ్

**భువనేశ్వర్, డిసెంబరు 25:** సైకతశిల్పిగా పేరు పడిన ఒడిశా శిల్పి సుదర్శన పట్నాయక్ ఈసారి ఏకంగా గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కారు. 20 అడుగుల ఎత్తున క్రిస్మస్‌డే సందర్భంగా ఆయన పూరిలోని బ్లూఫ్లాగ్‌లో భారీ శాంతాక్లాజ్ విగ్రహాన్ని రూపొందించారు. రెండు టన్నుల ఉల్లిగడ్డలను కూడా ఈ విగ్రహం ఏర్పాటుకు వినియోగించినట్లు తెలిపారు. 100 అడుగుల పొడవు, 20 అడుగుల ఎత్తు, 40 అడుగుల వెడల్పుతో ఈ విగ్రహాన్ని రూపొందించారు. ప్రతి ఏటా క్రిస్మస్‌రోజున ఒక ప్రత్యేకతను రూపొందిస్తామని ఈసారి భారీ శాంతా క్లాజ్ విగ్రహాన్ని రూపొందించినట్లుతెలిపారు. అంతేకాకుండా విగ్రహం దిగువభాగంలో పుడమిని హరితంచేయండి, మొక్కలను బహూకరించండి అన్న సందేశంకూడా ఇచ్చారు.

పర్యావరణ పరిరక్ష ణకు ఈ సందేశం ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. మరిన్ని మొక్కలు నాటాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. పర్యావరణ మార్పులు ఎలా ఉన్నాయో మనందరికీ తెలుసునని అందు వల్లనే మరిన్ని మొక్కలు నాటాలన్నారు. ఈ శిల్పాన్ని పూరినతచేసేందుకు ఎనిమిది గంటలు పట్టిందని, ప్రపంచం మొత్తం క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న తరుణంలో మానవాళికి క్రిస్మస్ శుభాకాంక్షలు చెపుతూ ఈ శిల్పం తయారుచేసినట్లు తెలిపారు. ఉల్లిగడ్డలు, ఇసుకతోనే రూపొందిం చినట్లు చెప్పారు.

## శాంతి, సమాధానం,ప్రేమ,కరుణల్లోని అంతరార్థాన్ని విశ్వానికి అందించిన మహనీయుడు క్రీస్తు: గవర్నర్ అబ్దుల్ నజీర్



సోమవారం రాజ్‌భవన్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో గవర్నర్ నజీర్‌ను సన్మానిస్తున్న క్రైస్తవ పెద్దలు

**విజయవాడ.డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి, సమాధానం,ప్రేమ,కరుణల్లోని అంతర్థాన్ని విశ్వానికి అందించిన మహనీయుడు క్రీసు అని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు.రాష్ట్ర ప్రజ లకు, క్రైస్తవ సోదరులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రాజభవన్‌లో క్రిస్మస్ పర్వదినం సంద ర్భంగా ప్రత్యేకంగా వేడుకలను చేసారు. క్రిస్మస్ ఉత్సవాల్లో భాగంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ తన సతీమణి,చిన్న పిల్లలతోకలిసి భారీ కేక్‌ను కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి,కరుణ,సహనం, ప్రేమలు ప్రపంచా నికి చాటి చెప్పిన మహనీయుడు ఏసు ప్రభువన్నారు. విశ్వమానవళికి ఆయన శాంతిసందేశం అందిం చారన్నారు. ప్రజలందరు సంఘటితంగా ఉండాలని ఆకాంక్షించారు.క్రిస్మస్ అంటే యేసు ప్రభువును జ్ఞా పకం చేసుకునే సమయ మన్నారు. విశ్వవ్యాప్తంగా ప్రజలందరిలో ప్రేమ, సహనం, కరుణ పూర్వక అనుబంధాలను మేలు కొలుపుతూ యేసు బోద లను ఆదరించే సందర్భం. ధర్మం, విశ్వాసపూర్తి మైన గమనానికి యేసుక్రీస్తు జీవనం మనందరికి ప్రేరణనిస్తుందన్నారు. క్రైస్తవ సోదరులతో కలిసి ప్రపంచంలో శాంతి, సామరస్యం కోసం ప్రార్థిస్తు న్నట్లు తెలిపారు."అందరికి హ్యాపీ మెరి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్ర మంలో బిషప్ సంపత్,అబినేజర్‌లు సువార్త వర్తమానం తెలిపారు.



ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

## మరింత ఉధృతం

≫ అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్లు సమ్మె చేస్తునన్నారు. సిపిడిఒ, ఆర్డీవో, మండల రెవెన్యూ కార్యాలయాల ఎదుట రిలే నిరాహారదీక్షలు చేస్తున్నారు. ఆయా జిల్లా,మండల కేంద్రాల్లోని వివిధ కూడళ్లలో ధర్నాలు చేస్తున్నారు.55,607 అంగన్‌వాడీ కేంద్రాలు ఈ ఆందోళన కారణంగా మూతపడ్డాయి. ప్రభుత్వం ఈ కేంద్రాలను సచి వాలయ సిబ్బంది తెరిచినా అంగన్‌వాడీ కార్యకర్తలు అడ్డుకుంటున్నారు.దాదాపు లక్షమంది అంగన్‌వాడీ కార్యకర్తలు,సహాయకులు ఈ ఆందోళనలో పాల్గొంటున్నారు. సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ సంఘం(సీఐటీయు) నాయకులు మీడియాతో మాట్లాడుతూ జనవరి మొదటి వారం నుంచి తమ ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

## కరోనా కేసులు

≫ హెచ్చరించిన పరిస్థితులున్నాయి.కోవిడ్ సోకగానే సాధారణ లక్షణాలు జలుబును పోలి ఉంటాయి. తలనొప్పి, గొంతు, రొమ్ముపడిశం, తలనొప్పి.జ్వరం ఒళ్ళు నొప్పులు దగ్గు వంటివి మాత్రమే రోగుల్లో కన్పిస్తున్నాయంటున్నారు, విశాఖ,ఉబయగోదావరి జిల్లాలు,అక్కడ ఉమ్మడి కృష్ణా జిల్లాలో జేఎస్-1 లక్షణాలున్న కేసులు గుర్తిస్తున్నట్లు్ల వైద్యులు చెబుతున్నారు.ఇప్పటి వరకు ఈ తరహా లక్షణాలతో 24మంది వరకు రోగులు ఇబ్బందులు పడుతున్నట్లు చెబు తున్నారు. వీరికి వెంటనే వైద్య రక్షక చర్యలను చేపట్టి,నమునాలను జీనోమ్ టెస్టులకు పంపించినట్లు తెలిపారు.వీటిలో ఇప్పటి వరకు పాజిటీవ్ నివేదికలు రాలేదంటున్నారు. అయిన ప్పటికి ఆస్పత్రుల్లో అన్ని మందులు,ర్యాండప పరీక్షలు అందుబాటులో ఉన్నామని అధికారుల వివరిస్తున్నారు.ఎక్కడిక్కడ వైద్యులు,55వేలకు పైగా కాన్‌సెన్‌ట్రేషన్లను ఏర్పాటు చేసామని వైద్యులు చెబుతున్నారు.

## దంతెవాడ సుక్మా సరిహద్దులో ఎన్‌కౌంటర్

### ముగ్గురు నక్సలైట్లు మృతి

**ముంచంగిపుట్టు, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడ సుక్మా సరిహద్దు ప్రాంతంలోని తుమ్మాకపాల్, డబ్బాకున్నా గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలకు, నక్సలైట్లకు మధ్యజరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు నక్సలైట్లు మరణించారు. ముగ్గురి మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఈ సమయంలో భారీ మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి, నక్సల్స్ సంబంధిత సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. కాటేకళ్యాణ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దబ్బకున్న గ్రామ సమీపంలోని కొండ సమీపంలో ఎన్‌కౌంటర్ జరిగిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (బస్తర్ రేంజ్) సుందర్ రాజ్ పి. మీడియాకు తెలిపారు. ఆదివారం సాయంత్రం 5.30గం.ల ప్రాంతంలో పోలీసులకు, నక్సలైట్లకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి.

నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ సమయంలో భద్రతా సిబ్బంది ఉమ్మడి బృందం ఆ ప్రాంతంలో ఉందని ఆయన చెప్పారు. ఆ సమయంలో నక్సలైట్లతో ఎదురుకాల్పులు జరిగాయి. రాష్ట్ర పోలీసు, జిల్లా రిజర్వ్ గార్డ్ (డిఆర్‌జి), బస్తర్ ఫైటర్స్‌లోని రెండు విభాగాల సిబ్బంది ఆపరేషన్‌ను ప్రారంభించారని సుందర్‌రాజ్ పి. చెపాపరు. ఈ ఆపరేషన్ దంతెవాడ సుక్మా అంతర్ జిల్లా సరిహద్దులోని తుమ్‌క్‌పాల్ పోలీస్ క్యాంపు నుంచి దబ్బకున్న వైపు సాగుతోంది.

## వారం - వర్జ్యం

తేది : 26-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మార్గశిర మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
పౌర్ణమి తె.6.02, మృగశిర రా.10.21,
వర్జ్యం లేదు, దు.ఉ.8.47-9.32,
2) రా.10.50-11.42
శుభసమయం ఉ.7.00-7.40, మూల కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** గృహం, వాహనాల కొనుగోలు యత్నాలను ముమ్మరం చేస్తారు. స్పెక్యులేషన్ లాభించదు.

**వృషభం :** ఆర్థికంగా బాగుంది. రావాల్సిన ప్రయోజనాలకు ప్రయత్నాలు ముమ్మరం

**మిథునం :** వృత్తి, ఉద్యోగాల పరంగా పురోభివృద్ధి గోచరిస్తోంది. నిర్మొహమాట వైఖరి లాభిస్తుంది.

**కర్కాటకం :** దైవానుగ్రహం వెన్నంటి రక్షిస్తున్నట్లుగా సంఘటలు చోటు చేసుకుంటాయి.

**సింహం :** కొత్త వ్యాపారాన్ని ప్రారంభించడానికి గాను సమాలోచనలు ప్రారంభిస్తారు.

**కన్య :** భాగస్వామ్య వ్యాపారాలలో అభిప్రాయ భేదాలు చోటు చేసుకునే సూచనలున్నాయి.

**తుల :** అపార్థాలు పొరపాట్లు చోటు చేసుకోకుండా ముందుచూపుతో వ్యవహరించండి.

**వృశ్చికం :** పెన్షన్ తాలూకు వ్యవహారాలలో ఏర్పడిన ప్రతిబంధకాలు తొలగిపోతాయి.

**ధనుస్సు :** ఎడ్డెమంటే తెడ్డెమనే వారితో చికాకులు ఏర్పడతాయి. చాలా వరకు అనుకూలంగానే ఉంది.

**మకరం :** కొనుగోళ్ళు, చిన్నపాటి పెట్టుబడులు, ధనవ్యయానికి కారణం అవుతాయి.

**కుంభం :** అనుకూలమైన బదిలీ లేక ఉపకరించే రాయితీలు లభిస్తాయి. ఋణాలను చేస్తారు.

**మీనం :** న్యాయపరమైన అంశాలు ఆశించిన స్థాయిలో ఉండవు. దైవ దర్శనం చేసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:25/12/23

| DAY - SINGAM SERIES Dr No:219 | DAY - KUIL SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 471338 | 1st Prize Rs.100000/- 999925 |
| 2nd Prize Rs.7000/- 17139 | 2nd Prize Rs.7000/- 44459 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14514 21352 44304 52986 68834 | 41388 41829 43103 48039 60978 |
| 73582 89313 89387 91784 97731 | 64345 72640 83189 83255 96111 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0644 1791 1811 2022 2511 3465 3789 | 0805 1169 2511 3052 3317 4202 6201 |
| 4225 6207 7785 | 8907 9158 9296 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0543 1052 2223 2258 2811 2860 7765 | 1180 5485 5806 6129 6770 7607 8335 |
| 8510 8778 9778 | 8374 8435 9787 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0137 1239 2659 4463 6131 8068 8789 | 0107 2010 3613 5170 6095 7475 8888 |
| 0140 1242 2742 4687 6137 8202 8854 | 0167 2030 3720 5190 6109 7497 9047 |
| 0173 1263 2837 4728 6306 8248 8867 | 0388 2194 3795 5220 6232 7636 9102 |
| 0454 1291 3186 4858 6441 8300 9492 | 0586 2256 3797 5448 6233 7683 9365 |
| 0758 1311 3371 5128 6709 8319 9648 | 1305 2291 3907 5459 6237 7873 9423 |
| 0830 1376 3444 5224 6740 8339 9650 | 1403 2398 4124 5488 6349 7885 9445 |
| 0887 1478 3446 5235 7166 8403 9787 | 1425 2425 4308 5640 6618 7988 9569 |
| 0910 1566 3795 5352 7334 8438 9874 | 1519 2590 4327 5703 6642 8029 9764 |
| 0911 1757 4017 5416 7403 8441 9899 | 1553 2997 4405 5754 6732 8130 9777 |
| 0929 2176 4020 5645 7484 8466 9927 | 1573 3051 4406 5798 6941 8543 9908 |
| 1041 2284 4084 5695 7504 8474 | 1675 3210 4429 5912 7240 8585 |
| 1060 2395 4153 5825 7505 8639 | 1712 3262 4780 5970 7322 8618 |
| 1074 2420 4157 5975 7560 8779 | 1763 3275 4860 5996 7324 8665 |
| 1118 2495 4171 6002 7827 8782 | 1839 3282 4875 6015 7413 8767 |
| 1222 2555 4433 6054 7956 8785 | 1920 3574 4970 6024 7420 8769 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:25/12/23

| DAY - ROSA SERIES Dr No:219 | DAY - DEAR SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.100000/- 348747 | 1st Prize Rs.100000/- 124854 |
| 2nd Prize Rs.7000/- 99372 | 2nd Prize Rs.7000/- 87648 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02176 13657 28796 29755 30910 | 14664 15296 19174 22092 27102 |
| 32462 44559 46860 68817 77537 | 37539 39465 45357 67988 89396 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2488 4174 4407 4768 5255 5773 6382 | 1125 2255 3259 4167 4210 6529 6608 |
| 7774 9204 9338 | 6866 7527 9982 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0200 1831 2577 5581 5594 6444 7435 | 0802 2343 3241 4035 5364 5479 8637 |
| 8435 8812 9123 | 9074 9491 9603 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0027 1422 3786 4952 6291 7148 8917 | 0106 1914 2967 4735 5853 7454 9354 |
| 0033 1676 3913 4956 6410 7370 9174 | 0144 1932 3038 4736 6026 7505 9361 |
| 0190 1957 3970 4990 6416 7453 9266 | 0434 2054 3123 4746 6450 7620 9420 |
| 0419 2295 4033 5035 6443 7475 9314 | 0583 2105 3189 4812 6694 7688 9550 |
| 0421 2325 4034 5038 6500 7587 9334 | 0640 2126 3403 4827 6788 7708 9617 |
| 0445 2334 4070 5104 6530 7847 9412 | 0663 2134 3534 4837 6812 7765 9723 |
| 0498 2400 4086 5212 6666 8098 9507 | 0877 2179 3901 4849 6943 8206 9855 |
| 0602 2506 4155 5393 6727 8370 9598 | 1042 2244 3924 4936 6982 8240 9857 |
| 0760 2536 4325 5491 6805 8401 9615 | 1065 2417 4071 5047 7014 8312 9975 |
| 0810 2627 4411 5702 6910 8437 9674 | 1134 2446 4257 5055 7124 8547 9995 |
| 0950 2889 4414 5747 6951 8456 | 1221 2499 4293 5120 7253 8712 |
| 1073 3296 4437 5776 6986 8486 | 1230 2537 4424 5172 7288 8841 |
| 1165 3565 4459 5816 7033 8507 | 1311 2670 4531 5563 7354 8890 |
| 1280 3592 4719 6067 7118 8659 | 1553 2690 4633 5702 7375 8986 |
| 1281 3671 4737 6195 7126 8671 | 1560 2911 4668 5808 7398 9038 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:25/12/23

| DAY - THANGAM SERIES Dr No:219 | DAY - VAIRAM SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.100000/- 219110 | 1st Prize Rs.50000/- 843500 |
| 2nd Prize Rs.7000/- 15096 | 2nd Prize Rs.7000/- 96330 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10694 28574 39378 55227 56083 | 00141 17238 17855 18723 59636 |
| 60174 82998 84696 87461 99362 | 75153 82629 83206 90904 92001 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0253 1956 3265 5129 5445 5612 6119 | 1494 1615 1625 3949 5740 5906 6244 |
| 6869 6902 7263 | 6749 7061 7390 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1052 1233 1257 2627 5073 5550 6507 | 1414 2079 2093 4145 4669 5091 6908 |
| 6568 8007 9269 | 8192 9613 9615 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0020 1706 3225 4869 6676 7351 9203 | 0023 1243 3224 4597 5847 7896 9074 |
| 0039 1796 3259 4933 6694 7560 9332 | 0026 1393 3369 4642 6081 7962 9255 |
| 0233 1865 3560 5011 6768 7578 9448 | 0336 1454 3524 4782 6095 8307 9461 |
| 0471 1882 3701 5199 6780 7733 9604 | 0354 1481 3624 4883 6165 8317 9502 |
| 0732 1931 3754 5241 6812 8151 9655 | 0394 1586 3689 5035 6278 8509 9574 |
| 0840 2072 4038 5255 6926 8165 9750 | 0565 1629 3777 5104 6346 8513 9731 |
| 0946 2102 4130 5493 6934 8215 9774 | 0703 1749 3835 5266 6399 8614 9740 |
| 1088 2223 4166 5591 7052 8293 9785 | 0706 1853 3894 5267 6456 8682 9839 |
| 1145 2589 4180 5654 7091 8506 9864 | 0742 2095 3976 5515 6484 8771 9922 |
| 1218 2689 4263 5673 7147 8545 9939 | 0831 2256 4166 5527 6745 8861 9985 |
| 1395 2730 4343 5919 7154 8680 | 0895 2261 4240 5567 7163 8883 |
| 1404 2762 4392 6093 7165 8965 | 0972 2574 4260 5696 7415 8921 |
| 1429 3098 4560 6185 7182 9127 | 1183 2627 4271 5749 7569 8995 |
| 1658 3131 4761 6419 7221 9132 | 1210 2697 4348 5805 7604 9031 |
| 1685 3213 4776 6534 7290 9141 | 1219 2817 4579 5827 7801 9070 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:25/12/23

| DAY - NALLANERAM SERIES Dr No:219 | DAY - MANI SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 569253 | 1st Prize Rs.50000/- 546411 |
| 2nd Prize Rs.7000/- 74079 | 2nd Prize Rs.7000/- 95410 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10565 10821 30085 46573 54774 | 10414 12607 33279 58087 59916 |
| 57809 68507 86127 97661 98958 | 68141 72870 75973 89069 90576 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0480 0736 1253 1351 3903 4521 4815 | 1959 2271 2430 2778 2801 4369 4461 |
| 5112 7013 7822 | 4499 6299 7681 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0678 1020 1109 1257 2375 4624 5623 | 0891 2056 6844 6848 7325 7469 8499 |
| 5694 6508 8591 | 9045 9634 9868 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1662 2638 3997 5971 7602 9153 | 0002 1088 3533 4940 6406 7958 9553 |
| 0077 1728 2673 4002 6008 7656 9321 | 0059 1215 3661 5171 6574 7973 9569 |
| 0208 1852 2695 4262 6117 7799 9391 | 0232 1282 3689 5280 6585 8125 9591 |
| 0512 1911 2788 4315 6151 7968 9393 | 0237 1771 3698 5351 6667 8126 9674 |
| 0595 1920 2833 4365 6179 8003 9507 | 0375 1804 3970 5621 6727 8132 9707 |
| 0676 1981 2859 4632 6234 8034 9630 | 0525 1808 4055 5642 6832 8239 9778 |
| 0763 2064 3110 4900 6249 8080 9816 | 0537 1822 4112 5668 6887 8372 9848 |
| 0806 2211 3114 4979 6528 8178 9861 | 0544 1882 4146 5720 7116 8706 9911 |
| 0891 2440 3197 5216 6755 8234 9893 | 0629 2167 4270 5975 7131 8749 9942 |
| 0931 2446 3563 5223 6806 8517 9970 | 0746 2352 4277 6053 7152 8982 9977 |
| 1084 2516 3565 5239 7211 8752 | 0753 2466 4296 6054 7343 9039 |
| 1199 2521 3585 5274 7353 8839 | 0773 2576 4742 6079 7359 9168 |
| 1291 2570 3674 5298 7463 8854 | 0840 2996 4760 6101 7512 9412 |
| 1444 2604 3756 5524 7488 8922 | 0923 3101 4783 6163 7573 9498 |
| 1474 2613 3919 5560 7536 9130 | 1007 3277 4885 6284 7914 9551 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:25/12/23

| DAY - KUMARAN SERIES Dr No:219 | DAY - VISHNU SERIES Dr No:219 |
|---|---|
| 1st Prize Rs.50000/- 167439 | 1st Prize Rs.50000/- 443940 |
| 2nd Prize Rs.7000/- 52715 | 2nd Prize Rs.7000/- 34674 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01391 10596 34325 45942 64383 | 00587 10979 14339 30826 31851 |
| 78137 79309 81975 87141 97182 | 38137 41184 51898 81358 83135 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1812 2302 5124 5985 6263 6537 8831 | 0337 1781 4062 5980 6381 6472 8179 |
| 9215 9488 9731 | 8361 8457 8459 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0021 0104 1874 2532 3537 4215 4484 | 1183 2360 2540 3248 3910 4712 4966 |
| 5677 6071 8015 | 6340 8208 8757 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0017 1566 3340 4816 6129 7366 8884 | 0180 2091 3218 5117 6689 8017 9043 |
| 0064 1725 3693 4845 6155 7536 8903 | 0584 2133 3441 5127 6771 8107 9098 |
| 0107 1795 3705 5004 6253 7572 8989 | 0586 2182 3493 5139 6776 8134 9109 |
| 0330 1830 3803 5279 6634 7723 9278 | 0719 2283 3500 5210 6798 8298 9330 |
| 0479 1877 3908 5311 6678 7823 9332 | 0764 2314 3577 5263 6851 8302 9389 |
| 0489 1932 3925 5385 6732 7881 9715 | 0944 2345 3761 5376 7039 8334 9518 |
| 0497 1984 3930 5462 6870 7960 9723 | 0994 2426 3829 5550 7100 8371 9591 |
| 0549 2178 3948 5589 6883 7963 9765 | 1063 2459 3847 5671 7232 8434 9827 |
| 0813 2210 4029 5612 6955 8044 9894 | 1094 2555 3945 5735 7310 8469 9994 |
| 0819 2222 4219 5723 7009 8097 9962 | 1175 2646 3972 5917 7402 8687 9995 |
| 1054 2489 4436 5733 7107 8216 | 1247 2712 3978 6306 7414 8707 |
| 1104 2680 4627 5875 7210 8226 | 1277 2927 4090 6418 7497 8743 |
| 1121 2728 4709 5981 7220 8324 | 1351 3044 4702 6609 7846 8831 |
| 1229 2864 4720 6005 7311 8713 | 1642 3160 4895 6635 7856 8883 |
| 1366 2919 4753 6066 7333 8834 | 1663 3200 4935 6670 7965 8923 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:25/12/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:219 | DAY - LION SERIES Dr No:78 |
|---|---|
| 1st Prize Rs.50000/- 735686 | 1st Prize Rs.50000/- 745982 |
| 2nd Prize Rs.7000/- 68975 | 2nd Prize Rs.7000/- 91279 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13899 24457 35353 46262 57101 | 12506 23883 34898 45569 56109 |
| 57618 68689 79654 81999 92599 | 67725 78790 89707 91580 91891 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2564 2702 2737 3205 5677 5802 6758 | 0366 1357 1898 1994 2669 3357 5195 |
| 7880 9237 9266 | 5631 7065 7281 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1858 2649 2916 3685 3818 4583 5406 | 0521 0641 0911 2079 5824 5874 7987 |
| 6992 9911 9975 | 9022 9302 9350 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1743 2975 4554 6461 7939 9080 | 0040 2393 3778 5237 6240 7845 9397 |
| 0151 1918 3051 4957 6540 8034 9094 | 0475 2676 4084 5263 6366 8042 9418 |
| 0260 1995 3061 5310 6655 8226 9191 | 0618 2805 4087 5264 6443 8043 9483 |
| 0288 2012 3144 5496 6671 8254 9209 | 0662 2813 4411 5302 6457 8084 9496 |
| 0401 2017 3195 5752 6782 8270 9245 | 0800 2868 4438 5322 6632 8457 9560 |
| 0502 2052 3445 5925 7193 8278 9478 | 0996 2911 4679 5419 6863 8532 9720 |
| 0526 2142 3504 5940 7204 8291 9481 | 1100 2954 4686 5518 6927 8575 9754 |
| 0666 2166 3564 6025 7406 8543 9778 | 1168 3105 4707 5539 7038 8715 9810 |
| 0764 2229 3604 6032 7408 8692 9815 | 1336 3122 4803 5603 7066 8908 9882 |
| 1005 2403 3955 6188 7452 8740 9931 | 1532 3244 4863 5606 7571 9089 9927 |
| 1035 2415 4093 6337 7471 8882 | 1569 3273 4990 5873 7576 9114 |
| 1130 2451 4153 6370 7589 8885 | 1971 3277 5071 5886 7629 9178 |
| 1334 2610 4282 6408 7607 8943 | 1987 3292 5153 5964 7738 9267 |
| 1465 2739 4469 6414 7612 9012 | 2098 3375 5160 6010 7748 9378 |
| 1479 2917 4530 6425 7817 9051 | 2374 3680 5207 6113 7755 9385 |



## శాంతి సమాధానం కలిగి ఉండాలి

### సిఎం జగన్ క్రిస్మస్ సందేశం

**విజయవాడ.డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రజలంతా శాంతిసమాధానం కలిగి ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆకాంక్షించారు. కిస్మస్ పర్వదినం సందర్భగా ఆయన రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువులపట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులులేని త్యాగం, శాంతియుత సహజీవనం,శత్రువుల పట్ల సైతం క్షమాగుణం ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలన్నారు. క్రీస్తుబోధనలు ఎప్పటికి మనుషులందరిని సన్మార్గంలో నడిపిస్తాయి అని సిఎం జగన్ పేర్కొన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉండటం ఎంతో మంచిదన్నారు. సహోదరులంతా ఐక్యంగా ఉండటం ఎంతో సుందరమన్నారు. రాష్ట్ర ప్రజలందరికి మంచి జరిగేలా ఎల్లప్పుడు దేవుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు. ఆయన పులివెందుల సీఎస్ఐ చర్చిలో తన తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతితో కలిసి ప్రత్యేక ప్రార్దనలు చేసారు.

# రాష్ట్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో క్రిస్మస్ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. రోమన్ కాథ్యలిక్, ప్రోటస్టెంట్‌లకు చెందిన వివిధ ప్రార్దనాలయాల్లో నిన్నటి రాత్రి నుంచే వేకువ జాము వరకు క్రిస్మస్ ప్రార్దనలు జరిగాయి,రాష్ట్రంలోని చర్చిలన్నింటిని రంగురంగుల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేసారు.పలు చర్చిల్లో క్రీస్తు జనన ఘట్టాన్ని ఆవిష్కరించే దృశ్యాలతో కూడిన బొమ్మలను ఏర్పాటు చేసారు.మరియతల్లి క్రీస్తును తన పొత్తిళ్ళలో ఎత్తుకుని ముద్దాడుతున్న శిల్పాలను ఏర్పాటు చేసారు.క్రైస్తవ భక్తులు అర్ధరాత్రి నుంచే క్రీస్తు ఆలయాల్లో ప్రార్ధనలో నిర్వహించారు,అనేక ఆర్సీఎం చర్చిల్లోను,ఇతర డినామినేషన్‌ల మందిరాల్లోను దేవదూతగా శాంతాక్లాజ్ బహుమతులు ఇచ్చి ఆశీర్వచనాలు అందచేస్తున్నారు. పర్వదినం సందర్భంగా విజయవాడలోని రాజ్‌భవన్‌ను విద్యుద్దీపాలతో అలంకరించారు. క్రీస్తు జననాన్ని తెలియచేసేలా చర్చిల్లో బొమ్మలు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కుటుంబసభ్యులతో కలిసి పులివెందుల సీఎస్ఐ చర్చిలో ప్రార్దనలను నిర్వహించారు.హోంమంత్రి తానేటి వనిత, సమాచారశాఖమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్, జోగి రమేష్ తదితర మంత్రులు తమ నియోజక వర్గాల్లోని వివిధ చర్చిల్లో ప్రార్దనలు నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ,టిడిపి కార్యాలయాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్దనలు జరిపారు. విజయవాడలోని పలు డినామినేషనులకు చెందిన క్రీస్తు మందిరాల్లో గుణదల మేరిమాత ఆలయంలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి, క్రీస్తు గీతాలను ఆలపించారు. కృష్ణాజిల్లా నందిగామలో ప్రార్ధనల కోసం ప్రార్ధనా మందిరాల ఆవరణలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రాఘవాపురంలోని పురాతన చర్చిలో ప్రార్ధనలు జరిగాయి.కోటగిరి లంకలో ఆర్సీఎం చర్చిలో ఏర్పాటు చేసిన భారీ క్రిస్మస్ స్టార్ ఆకర్షణగా నిలిచింది. అన్నివర్గాల ప్రజలు ఏసుక్రీస్తును ప్రార్ధించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. నగరంలోని ప్రధానప్రాంతాలమందిరాలకు భక్తులు పెద్ద ఎత్తునతరలివచ్చారు.ప్రకాశంజిల్లాలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి.చీరాల, వేటపాలెం,పరుచూరు ప్రాంతాల్లో క్రిస్మస్ సందడి నెలకొంది.విజయవాడ పాతబస్టాలోని సిఎస్ఐ చర్చిలోను, ఆర్సీఎం చర్చిలోను, నగరంలోని బాపిస్టు,ఎల్ఈఎఫ్ చర్చిల్లోను ప్రత్యేకంగా క్రిస్మస్ ప్రార్ధనలు నిర్వహించారు. అనంతపురం, కడప, కర్నూలు, ఉభయగోదావరి జిల్లాల్లోను, విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, గుంటూరు జిల్లాల్లోని క్రైస్తవ ఆరాధనాలయాలు, ప్రార్ధనా స్థలాల్లోను క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసారు.రాష్ట్రంలోనిదాదాపు క్రైస్తవ దేవాలయాన్నింటి లోను క్రిస్మస్ సందడి కన్పించింది.



క్రిస్మస్ సందర్భంగా విద్యుత్‌దీపాలతో అలంకరించిన చర్చిలు

# తిరుమల సమాచారం

## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచిజరగాలి

**తిరుమల,డిసెంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆనందంగా ఉండాలని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు ప్రముఖులు ఆకాంక్షించారు.పదిరోజుల వైకుంఠద్వార దర్శనంలో భాగంగా మూడవరోజు సోమవారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బివి నాగరత్న, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృపాసాగర్, జస్టిస్ సురేష్‌రెడ్డి, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్టోరియా గౌరి, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హేమలేఖ, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తదితరులు కుటుంబసభ్యులతో కలసి విఐపి బ్రేక్‌లో శ్రీవేంకటేశ్వరస్వామిని వైకుంఠద్వారంలో దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## వరుససెలవులతో తిరుమలకు పోటెత్తుతున్న భక్తులు

### పదిరోజుల టోకెన్లు పూర్తిగా కేటాయింపు, జనవరి 2నుండే సర్వదర్శనం టోకెన్లు జారీ



**తిరుమల,డిసెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** ఎంతో పవిత్రమైన వైకుంఠద్వార దర్శనాల్లో భాగంగా మూడవరోజు సోమవారం తిరుమలకు భక్తులు భారీగా చేరుకున్నారు. రోజువారీగా దర్శన టిక్కెట్లు, టోకెన్లు కలిగిన భక్తులు 80వేలమంది వరకు ఉండగా, ఎటువంటి టిక్కెట్లు,టోకెన్లులేని భక్తులు కూడా తిరుమలకు చేరుకొంటుండటంతో విపరీతంగా రద్దీ ఏర్పడింది. నిత్యాన్నదానంలో లక్షమంది వరకు భక్తులు అన్నప్రసాదాలు స్వీకరిస్తుండటం ఇందుకు నిదర్శనం. సోమవారం ఉదయానికి తిరుమలలో భక్తులుభారీగా ఉన్నారు. ఉదయం నుండి అలిపిరి తనిఖీ కేంద్రంలో భక్తుల వాహనాలు బారులు తీరాయి. భక్తుల సంఖ్య పెరగడంతో తనిఖీలు కూడా ఆలస్యమవుతున్నాయి.ఆఫ్‌లైన్‌లో పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి జనవరి 1వ తేదీవరకు ఉన్న 4.23లక్షల టోకెన్లన్నీ సోమవారం ఉదయానికి జారీ చేసేశారు. ఈ టోకెన్లు పూర్తవడంతో ఇక జనవరి 2వతేదీ నుండే సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు తిరిగి పునరుద్దరిస్తారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని టిటిడి అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇదిలా ఉండగా వరుసగా శని, ఆది, సోమవారాలు సెలవులు రావడంతో తిరుమలకు లక్షమందికిపైగా భక్తులు చేరుకోవడంతో కొండ కిటకిటలాడుతోంది. వైకుంఠం కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు అన్నప్రసాదాలు, పాలు, టీ శ్రీవారిసేవకులు పంపిణీ చేస్తున్నారు. లడ్డూప్రసాద వితరణశాలలో ఒక్కో భక్తునికి 2లడ్డూలు మాత్రమే ఇస్తున్నారు.

# భారత్‌ను అణుశక్తి దేశం చేసిన ఘనత వాజ్‌పేయిదే

## రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్



అటల్ బీహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయంగా భారతదేశానికి అణుశక్తి దేశంగా నిలిపిన ఘనత దివంగత ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పాయ్‌దని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్‌అన్నారు. సంపన్నదేశాలు, అధిపత్య శక్తులు అభ్యంతరాల నడుమ దేశంలో అయిదు అణుపరీక్షలను నిర్వహించిన ఘనత ఆయనదన్నారు. భారత్ శాంతి కాముక దేశమనైప్పటికి, శత్రుదేశాలకు దీటుగా సమాధానం చేప్పే అణుశక్తి సంపద ఉందనే విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పారన్నారు.నాలుగు ప్రధాన నగరాలను కలుపుతూ ఆయన హైస్పీడ్ రహదారులను ఏర్పాటు చేసారన్నారు.దివంగత భారత మాజీ ప్రధాని అటల్‌బీహారీ వాజ్‌పాయ్ జయంతిని రాజ్‌భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.తొలుత వాజ్‌పాయ్ చిత్రపటానికి ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం దర్బారు హాలులో జరిగిన సమావేశంలో ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ మాట్లాడుతూ వాజపాయ్ జయంతి సందర్భంగా సుపరిపాలనా దినోత్సవం దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా జరుపుకోవడం గొప్పవిష యమన్నారు. వాజ్‌పేయ్ ధైర్యవంతమైన చర్యలు ఫలితంగా ప్రవాస భారతీయులు గర్వంగా, గౌరవంగా జీవించగలుగుతున్నామన్నారు. అణు పరీక్షల తరువాత పశ్చాత్తాపం పొందిన పెద్ద శక్తులు ప్రపంచసమస్యల పరిష్కారానికి భారత దేశాన్ని ఆహ్వానించాయన్నారు. భారత్‌దేశం ఏ దేశంతో యుద్ధం చేయదని,ఇతర దేశాలు దాడికి వస్తే గట్టిగా తిప్పికొట్టగలమని ఆయన ప్రపంచదేశాలకు తన నిర్ణయంతో స్పష్టం చేసారని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నశీర్ అన్నారు.వాజ్‌పేయ్ స్ఫూర్తితో తమ ప్రభుత్వంలో పారదర్శకత, జవాబు దారీతనం పెంపొందిస్తూ వారికి అవగాహన కల్పించడానికి కృషి జరుగు తుందన్నారు. సమాజంలో అవినీతికి చోటులేదన్నారు.ప్రతి ఒక్కరూ ఆనందం, గౌరవం, సమాన అవకాశాలతో జీవించే హక్కు ఉందని ఈ రోజుమనకు గుర్తు చేస్తుందన్నారు. దేశంలో 60ఏళ్ళుదాటిన వారికి ఉచితంగా బియ్యం, గ్రామీణ రహదారుల అభివృద్ధి ఆయన కృషిచేసారని తెలిపారు. గవర్నర్‌ప్రత్యేకప్రధాన కార్యదర్శి అశోక్ సింఘాల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఏసు ప్రేమను అందరికి పంచుదాం

### పట్టణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్‌మస్ పండుగను పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని పలుచర్చిల్లో ప్రార్ధనలు నిర్వహించారు.ఆదివారం రాత్రి నుంచి ప్రార్ధనల్లో క్రైస్తవ సోదరులు తలమునకలయ్యారు. పట్టణంలోని లూధరన్‌చర్చి, కేథలిక్‌చర్చిల్లో క్రైస్తవ సోదరులు విశేషసంఖ్యలో హాజరయ్యారు. ఇక్కడి కాసాగార్డెన్ సమీపంలోని లూధరన్‌చర్చి క్రైస్తవసోదరులతో కిటకిటలాడింది. ఆదివారం రాత్రి ఇక్కడి చర్చిలో పలువురు చిన్నారులు ఏసుక్రీస్తు జన్మదినం, పలు అంశాలతో కూడిన నాటకాలను ప్రదర్శించారు. ప్రతి ఏడాది ఎంతో వైభవంగా ఇక్కడ వేడుకలను నిర్వహించడం జరుగుతోంది. ఇక్కడి ఫాస్టర్ ఆద్వర్యంలో ఏసుక్రీస్తు సందేశాన్ని సోదరులకు వినిపించారు. పలుప్రాంతాలనుంచే కాకుండా సమీపంలోని గ్రామీణ ప్రాంతాల్లోని క్రైస్తవసోదరులు ఇక్కడి చర్చికి విశేషసంఖ్యలో హాజరయ్యారు. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న ఆర్‌సిఎం చర్చిలో మేరిమాత విగ్రహం ముందు క్యాండిల్స్ వెలుగులతోనిండిపోయింది.ఇక్కడి చర్చిలో సోమవారం ఉదయం రేణిగుంటలోని ఎస్టి జాన్ లూధరిన్ చర్చి,ప్రేయర్ టవర్ చర్చలో ప్రార్థనలను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి పాల్గొన్నారు.

**మేరీమాత నామస్మరణలో నిమగ్నం:** పట్టణంలోని



పలు చర్చిల్లో క్రైస్తవ సోదరులు,మహిళలు మేరిమాతను స్మరిస్తు క్రైస్తవులు ప్రత్యేకప్రార్ధనలు నిర్వహించారు. చిన్నారులు ఏర్పాటుచేసిన ఏసుక్రీస్తు జననంకు సంబందించి ఘట్టాలను ఏర్పాటుచేశారు. ఇక పట్టణంలోని పాగనల్‌లో వెలసిన చర్చిలో ఉదయం నుంచే క్రైస్తవసోదరులు ప్రత్యేక ప్రార్థనల్ని ఫాస్టర్,కమిటి సారధ్యంలో నిర్వహించారు. ఎంఎల్‌ఏ లూథరన్, పునీతశౌరి వారి చర్చిలతోపాటు పలు చర్చిల్లో క్రిస్మస్‌వేడుకల్లో ఎంఎల్‌ఏ బియ్యపు మధు సూధన్‌రెడ్డి తనయుడు బియ్యపు ఆకర్షరెడ్డి, ఆయన కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డిలు వివిధ మండలాల్లో పాల్గొన్నారు. కార్యక్రమాల్లో ఎంఎల్‌ఏతో పాటు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల పనితీరు మెరుగుకు పుస్తకావిష్కరణ



సోమవారం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఇస్రో ప్రతినిధులు

**శ్రీహరికోట (తడ), డిసెంబర్ 25 ప్రభాతవార్త:** ఇస్రో ఇంజనీరింగ్ విభాగాన్ని పటిష్టం చేయడం, తద్వారా శాస్త్రవేత్తల పనితీరును మెరుగుపరచడం కోసం ఫీస్ట్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. త్రివేంద్రంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్ సెంటర్‌లో ఈ పుస్తకాన్ని ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్, ఎఐసిటిఎఫ్ ఛైర్మన్ ప్రొఫెసర్ సీతారాములు ఆవిష్కరించినట్లు సోమవారం ఇస్రో ప్రతినిధులు పేర్కొన్నారు. ఇంట్రడక్షన్ టు ఫినయిట్ ఎలిమెంట్ అనాలసిస్ ఆధ్వర్యాన ఇంజనీరింగ్ స్టుడెంట్ల కోసం ఈ పాఠ్య పుస్తకాన్ని సోమనాథ్‌తో పాటు విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్ని కృష్ణన్ నాయర్‌ల సంపాదకీయంతో రూపొందించారు. పరిమిత మూలక విశ్లేషణ రంగంలో ఉన్న నిపుణులు దీన్ని రచించారు. సాఫ్ట్‌వేర్ వినియోగం ద్వారా వాణిజ్యపరంగా లభించే ఇతర పరిమిత ఎలిమెంట్ ప్యాకేజిలతో పోలిస్తే ఇది తక్కువ ధరకే విక్రయించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు ఆత్మనిర్భర్ భారత్ కోసం విస్తృత శ్రేణి ఇంజనీరింగ్ సమస్యలను పరిష్కరించడం, సాఫ్ట్‌వేర్ సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడం దీని లక్ష్యంగా చెబుతున్నారు. నేషనల్ ఫినిట్ ఎలిమెంట్ డెవలపర్ (ఫీస్ట్) ప్రతి సంవత్సరం యూజర్స్ మీట్ నిర్వహిస్తుందని, దీనిద్వారా సాఫ్ట్‌వేర్ రంగంలో విద్యార్థులు మరియు ప్రాక్టీస్ చేసే ఇంజనీర్లను దృష్టిలో ఉంచుకొని ఈ సారి ఈ పుస్తకం రూపొందించినట్లు చెప్పారు. ముఖ్యంగా అండర్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ పాఠ్యాంశాలకు ఉపయోగకరంగా ఇది ఉంటుందని పేర్కొన్నారు.

ఇస్రో ప్రధాన కార్యాలయంలో జరిగిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సంపాదకత్వం వహించిన ఇస్రో చీఫ్ ఎస్.సోమనాథ్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఎస్.ఉన్నికృష్ణన్ నాయర్‌తో పాటు ఇస్రో సైంటిఫిక్ సెక్రటరి శాంతను పతావుదేకర్, ప్రొఫెసర్ టిజి సీతా రామ్, పబ్లిషర్ తరపున స్ప్రింగర్ నేచర్ స్వాతి మెహరిషి, విఎస్ ఎస్‌సి డిప్యూటీ డైరెక్టర్ సిరాజుద్దిన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎపి ఎక్స్‌ప్రెస్ సహా తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్ల దారిమళ్లింపు

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 25 ప్రభాతవార్త:** విశాఖపట్నం–న్యూఢిల్లీ–విశాఖపట్నం మధ్య తిరిగే ఆంధ్రప్రదేశ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే పలు రైళ్లను దారి మళ్లించి నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో జరుగుతున్న మూడో రైలు మార్గానికి సంబంధించిన సాంకేతిక పనుల కారణంగా రైల్ల రాకపోకల నిర్వహణకు అంతరాయం ఏర్పడింది. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ రైల్వే డివిజన్ ఖాజీపేట–బల్హార్షా సెక్షన్‌లోని హసన్ పర్తిరోడ్–ఉప్పల్ స్టేషన్ మధ్య జరుగుతున్న మూడో రైలు మార్గం ప్రీ–నాన్ ఇంటర్లాకింగ్/నాన్ ఇంటర్లాకింగ్ పనులు జరుగుతున్నందున విశాఖపట్నం–దువ్వాడ– విజయవాడ–వరంగల్లు–బల్హార్షాల మీదుగా రెగ్యులర్ గా తిరిగే పలు రైలు సర్వీసులను, విజయనగరం–రాయ్‌గడ్–తిర్లాఘర్–రాయ్‌పూర్–నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. విశాఖపట్నం–న్యూఢిల్లీ–విశాఖపట్నంల మధ్యతిరిగే నెంబర్ 20805/06 ఆంధ్రప్రదేశ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనవరి 01 నుంచి 12 వరకు విజయనగరం– రాయ్‌పూర్–నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించామన్నారు. అలాగే జనవరి 01, 11 శుక్రవారాల్లో విశాఖపట్నం నుంచి గాంధీధామ్‌కు బయల్దేరే నెంబర్ 20803 వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 07న ఆదివారం గాంధీధామ్ నుంచి విశాఖపట్నంకు బయల్దేరే నెంబర్ 20804 వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలును, జనవరి 01, 05, 08, 12 తేదీల్లో మంగళ, శుక్రవారాల్లో విశాఖపట్నం నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు బయల్దేరే నెంబర్ 12803 స్వర్ణజయంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 07, 10 తేదీల్లో బుధ, ఆదివారాల్లో హజరత్ నిజాముద్దీన్ నుంచి విశాఖపట్నం బయల్దేరే నెంబర్ 12804 స్వర్ణ జయంతి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, జయనవరి 07 ఆదివారం పూరి నుంచి ఓఖాకు బయల్దేరే నెంబర్ 20819 సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌ను, జనవరి 03, 10 తేదీల్లో బుధవారాల్లో ఓఖా నుంచి పూరి వెళ్లే నెంబర్ 20820 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను విజయనగరం, రాయగడ, తిత్లాఘర్, రాయ్‌పూర్, నాగ్‌పూర్‌ల మీదుగా మళ్లించారు. ఇదిలా ఉండగా సెంట్రల్ రైల్వే జోన్ పరిధిలో సాంగ్లీ–మిరజ్‌ల మధ్య పూర్తి అయిన డబ్లింగ్ రైలు మార్గానికి సంబంధించిన నాన్ ఇంటర్లాకింగ్ పనుల కారణంగా ఈ నెల 26 నుంచి జనవరి 06 వరకు తిరుపతి– కొల్హాపూర్–తిరుపతిల మధ్య తిరిగే నెంబర్ 17415/16 హరిప్రియ ఎక్స్‌ప్రెస్ రైళ్లను బెల్గాం–కొల్హాపూర్–బెల్గాంల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. దీంతో ఈ రైళ్లు జనవరి 06 వరకు తిరుపతి–బెల్గాం–తిరుపతిల మాత్రమే రాకపోకలు సాగిస్తాయి.

# రాష్ట్రంలో రాక్షసపాలన సాగుతోంది

## ప్రజలకు 10 ఇచ్చి 100 రూపాయలు లాకున్న జగన్‌మోహన్‌రెడ్డి

### నెల్లూరుజిల్లా ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి

**బద్వేలు, డిసెంబరు 25 ప్రభాతవార్త :** రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని, ఎదురుచెప్పిన వారిని అణగదొక్కడమే కాకుండా ఇబ్బంది పెట్టే నాయకుడు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. బద్వేలులో బిజివేముల వీరారెడ్డి 23వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన నెల్లూరు జిల్లా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పరిపాలనకన్నా నియంత పాలన సాగుతుందని ఎదురుచెప్పినవారిని ఇబ్బంది పెట్టేలా ముఖ్యమంత్రి తయారయ్యారని మండిపడ్డారు. 2024 ఎన్నికలలో టీడీపీ, జనసేన పొత్తుతో రాష్ట్రంలో తిరుగులేని మెజార్టీ సాధించి వైసీపీకి గుణపాఠం చెబుతామన్నారు. ప్రజలకు ముఖ్య మంత్రి రూ.10లు ఇచ్చి 100లు లాక్కునే విధా నాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇప్పటికే ఓటమి భయం పట్టుకున్నదని అందుకే నియోజ కవర్గంలో మార్పులు చేర్పులు చేపడుతున్నారని ఈ ఎన్నిక టీడీపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగుతుందన్నారు. ఎవరో చెప్పిన మాటలు విని పరిపాలన సాగిస్తున్న ఎమ్మెల్యే లను ఇబ్బందిపెట్టడమేకాకుండా బయటకు పంపే కార్యక్రమాలు చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి సాటి లేరన్నారు. ఈసారి కడప జిల్లాలో తెలుగుదేశం జెండా ఎగురవేయడమే కాకుండా పులివెందులలో కూడా జగన్‌ను ఎదుర్కొనే నాయకులు సిద్ధంగా ఉన్నారని గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈ సారి ఎన్నికలలో మార్పులు తధ్యమన్నారు. రాజకీయాలను భ్రష్టుపట్టిస్తున్న నాయకులు జగన్ అని విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన స్వస్తి పలికారని, ఆయన భజన చేసేవారిని నెత్తిన ఎక్కించుకోవడం, మిగిలిన వారిని చిన్న చూపు చూడడం సమంజం కాదన్నారు. వీరారెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషిచేశారని ఆనాడు రాజకీయాలు వేరు, నేటి రాజకీయాలు వేరన్నారు. అప్పట్లో జగన్ మోహన్‌రెడ్డి రాజకీయం ఉండి ఉంటే ఎన్నో మార్పులు జరిగేవని, ఒక నిబద్దతతో రాజకీయాలు చేశామని ఇలాంటి రాజకీయాలు ఎన్నడూచూడలేదని, కక్ష సాధింపునకు ప్రాధాన్యత ఇవ్వడం, అభివృద్ధికి వెనకడుగు వేయడం లాంటివి జగన్ చేస్తున్నారని ఎమ్మెల్యేలుమండిపడ్డారు.ప్రభుత్వం పైవ్యతిరేక పవనాలు వీస్తున్నాయని, జయం టీడీపీదేనని అన్నారు.



మాట్లాడుతున్న నెల్లూరుజిల్లా ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి

# గణతంత్ర వేడుకల్లో పాల్గొనడంతో ఏకాదశ రుద్రులకు ప్రపంచ ఖ్యాతి

## సమాచారశాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్‌కుమార్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 25, ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢీల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలలో ఈ ఏడాది (జనవరి 26, 2023) ప్రదర్శించిన ప్రభల శకటంతో ఏకాదశ రుద్రులకు ప్రపంచ ఖ్యాతి లభించిందని సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్ కుమార్ చెప్పారు. మండలంలోని గంగలకుర్రు అగ్రహారంలో శివకేశవ యూత్, గ్రామస్థుల సంయుక్త ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ కార్యక్రమం ద్వారా గుర్తింపు లభించిన బృంద అధికారులకు, కళాకారులకు, సభ్యులకు ఆదివారం సన్మానం జరిగింది. గ్రామ సర్పంచ్ దొంగ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ పోతుల కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ తాను కూడా కోనసీమలోని రాజోలు వాసి కావడంతో గణతంత్ర దినోత్సవం వేడుకలలో కోనసీమ ప్రాంతం నుండి ఒక ప్రదర్శన నిర్వహించాలనే ఆలోచన ఆరు సంవత్సరాల క్రితమే వచ్చిందన్నారు. అయితే గణతంత్ర వేడుకల ప్రదర్శనను 11 మంది విశిష్ట వ్యక్తుల కమిటీ పరిశీలిస్తుందని ఏకాదశ రుద్రుల ప్రభల శకటాన్ని ప్రదర్శిస్తే మంచి ఫలితం లభిస్తుందని భావించామన్నారు. దీనిపై గంగలకుర్రు అగ్రహారం శివకేశవ యూత్ సభ్యులను సంప్రదించి, వారి సహకారంతో



పూర్తిగా అవగాహన చేసుకుని పూర్వపరాలు సేకరించి, ప్రభ, ఆకృతి, ఎత్తు, వాహనం ఊరేగించే విష యంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. చిన్నతనం నుండి తనకు, తన కుటుంబానికి ఎంతో ఆధ్యాత్మిక పథం, చింతన ఉందని, దీపావళికి బాణాసంచా సామాగ్రి ఎక్కువగా తయారు చేసేవారమని, శివకోడు వెళ్లే మార్గంలో ఉన్న పుంతలో మునలమ్మ ఉత్సవాన్ని ఎంతో వైభవంగా నిర్వహించేవారని, మేము తయారు చేసుకున్న బాణాసంచాను అమ్మవారి గుడికి విరాళంగా ఇచ్చేవారమన్నారు. తాను ఆంధ్రప్రదేశ్ నుండి గత 20 ఏళ్ళ నుండి గణతంత్ర వేడుకల ప్రదర్శనలకు ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెప్పారు. అయితే ఈ ఏడాది ప్రదర్శించిన ఏకాదశ రుద్రుల ప్రభల నమూనా తనకెంతో సంతృప్తినిచ్చిందని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. కోనసీమ ప్రాంత వాసుల సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించేటట్లు ప్రభ తయారీపై తన సహాయకులైన గంటా మధు తదితరులకు చెప్పడంతో వారు కూడా అంగీకరించామన్నారు. అయితే ప్రభల శకటం ప్రదర్శించడానికి సాంకేతికరమైన ఇబ్బందులు వచ్చాయని వాటిని ఏకాదశ రుద్రుల అనుగ్రహంతో అధిగమించామన్నారు. అలాగే కోనసీమ ప్రాంత వరిచేల వచ్చదనాన్ని కనిపించేలా ఒక సెంటు భూములో వరి పెంచి యధాతథంగా అక్కడికి తీసుకు వెళ్ళామని, కోనసీమ కొబ్బరి చెట్లను బ్యాక్ గ్రౌండ్ సీన్‌గా కనిపించేందుకు సజీవమైన కొబ్బరి చెట్లను తీసుకు వెళ్లి ప్రత్యేకంగా రూపుదిద్దామన్నారు. ఇన్ని చర్యలతో పాటు ఏకాదశ రుద్రుల ఆశీస్సులతో ప్రభల శకటానికి కీర్తి లభించిందన్నారు. దేశ ప్రథమ పౌరురాలైన ద్రౌపదీ ముర్మ్ స్వతహాగా శివ భక్తురాలు కావడంతో ఏకాదశ రుద్రుల ప్రభల శకటం వస్తుండటంతో తన్మయత్వం చెందడం తమ కష్టానికి ఫలితం దక్కిందన్నారు. అనంతరం గంగలకుర్రు అగ్రహారంతో పాటు కోనసీమలోని పలు ప్రాంతాల అభివృద్ధి కారకుడు జయంతి భాస్కర సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో కిరణ్‌కుమార్‌కు ఘన సన్మానం జరిగింది. అలాగే శివ కేశవ యూత్ సభ్యులు, గ్రామస్థులు జయంతి భాస్కర సుబ్రహ్మణ్యానికి కూడా సన్మానం చేశారు. ఈ బృందంలో పనిచేసిన నృత్య కళాకారులకు, ప్రతీ ఒక్కరికీ గ్రామస్థులు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగలకుర్రు సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్ పర్సన్ మట్టపర్తి చంద్రశేఖర్, ఎంఎం శెట్టి, అడబాల బాబ్జి, పెద్దిరెడ్డి సతీష్, విత్తనాల శేఖర్, రాయుడు కృష్ణ మహేష్, మట్టపర్తి రెడ్డమ్మ, శివ కేశవ యూత్ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రతి ఆధ్యాత్మిక ధోరణి వెనుక రాజకీయ భావన దాగి ఉంటుంది.

-థామస్ మాన్

# మాటలు కాదు చేతలు కావాలి!

బాధపడడమే తప్ప బాధించడం తెలియని రైతన్నల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటపడుతున్నారు. తమకు ఎంతటి నష్టం జరిగినా, ఎవరు ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి చివరకు ప్రాణత్యాగం చేయడానికి అయినా సిద్ధపడతారేతప్ప తమను దగా చేసినవారిపై కక్షకట్టి దాడులు చేసేందుకు, ఆందోళనల కార్యక్రమాలు చేపట్టేందుకు సాహసించక పోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో మోసాలకు గురవుతున్నా తమకర్మకు తామే బాధపడి మౌనరోదనతో ఇంటి ముఖం పట్టేవారు. ఇటీవలకాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు, నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకు రాజకీయాలకు అతీతంగా అన్నదాతలు ముందుకు వస్తున్నారు. అవి ఆయా సందర్భాలను బట్టి అప్పటికప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరగడం లేదనే చెప్పొచ్చు. దేశవ్యాప్తంగా చూసినా అధిక మార్కెట్ యార్డుల్లో దళారులదే రాజ్యం. ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉన్నారు. రైతులు మోసపోతూనే ఉన్నారు. మోసపోయే వారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారంటే ఈ దళారీ వ్యవస్థ ఉన్నంతకాలం రైతులకు ఈ బాధలు తప్పవు. వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీవో, నాసిరకమో అయితే రైతులు నిస్సహాయులైపోతున్నారు. మరొకపక్క నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువునా మోసం చేసేవారిని ఏ పరిస్థితిలో వదిలిపెట్టే ప్రసక్తి లేదని పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటాల వెనక్కి పంపేందుకు కూడా వెనుకాడమని హెచ్చరికల మీద హెచ్చరికలు పాలకులు చేస్తూనే ఉన్నారు. మొన్న తెలంగాణ నూతన ముఖ్యమంత్రి నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించారు. రైతులను మోసం చేసేవారిపై పటిష్టమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అధికారులను హెచ్చరించారు. ఇప్పుడే కాదు గత రెండు, మూడు దశాబ్దాలుగాముఖ్య మంత్రులు,మంత్రులు ఈ హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. కొందరు నకిలీ విత్తనాల వ్యాపారులు పట్టుబడుతూనే ఉన్నారు. అందులో కొందరు జైళ్లకు పోయి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. అసలు ఈ నకిలీ విత్తన వ్యాపారులకు ప్రభుత్వమన్నా, చట్టాలన్నా ముఖ్యంగా అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లాయని చెప్పొచ్చు. అందుకే యేడాదియేడాదికి ఈ నకిలీ విత్తన వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. కొన్ని నిషేధించిన విత్తనాలను కూడా నిరాటంకంగా అమ్ముకుంటున్నారు. కూరగాయల విత్తనాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అదుపే లేకుండాపోతున్నది. రసీదులు, బిల్లులు లాంటి ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలను ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెప్పించుకొని ఇష్టానుసారంగా అమ్ముతున్నారు. వీటికి రైతులు అడిగినా ఎలాంటి రసీదులు ఇవ్వకుండా ఆధారాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా అధికారులకు తెలిసినా మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యల వైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారు మూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడం లేదు. అన్ని నగరాల్లోనూ, పట్టణాల్లోనూ బాహాటంగానే జరుగుతుంది. ప్రస్తుతం తెలంగాణలో రబీ సీజన్ ఆరంభమైంది. విత్తనాల కొరత స్పష్టంగా కనపడుతున్నది. మొన్న ఖరీఫ్‌లో కూడా ఈ నకిలీ విత్తనాలు కొని నష్టపోయిన రైతులు ఎందరో ఉన్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా రైతులు ఈ వ్యాపారులపై ఆధారపడక తప్పడం లేదు. అన్నింటికంటే ముఖ్యంగా అసలు విత్తన చట్టమే రైతుల కంటే దళారులకే ఉపయోగకరంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. కొత్త పటిష్టమైన చట్టం కావాలని రైతులు ఏనాటి నుంచో కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. మనదేశంలో విత్తనచట్టం 1966 నాటిది. 1983లో విత్తన నియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్రప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన చట్టం 1986లో తీసుకువచ్చారు. ఉన్న చట్టాలను కూడా త్రికరణశుద్ధిగా అమలు చేయలేకపోతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు దుకాణాల నుంచి నమూనాలను సేకరించి ప్రయోగశాలలో క్షుణ్ణంగా పరిశీలిస్తే తప్ప నకిలీవో, నాణ్యమైనవోననే విషయం బయటపడే అవకాశాలు లేవు.కానీ కీలకమైన ఈ పరీక్షలు అవసరం మేరకు జరగడం లేదు. విదేశాల్లో విత్తనాల మోసాలను పకడ్బందీగా నియంత్రించడమేకాక అన్నదాతలను మోసగిస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నారు. చైనా లాంటి దేశాల్లో తీసుకుంటున్న చర్యల కారణంగా నకిలీ నాసిరకం విత్తనాలు అసలు లేవనే చెప్పొచ్చు. ప్రభుత్వమే ఉచితంగా నాణ్యమైన విత్తనాలను రైతులకు అందిస్తున్నది. మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. జరుగుతున్న రైతుల ఆత్మహత్యల్లో విత్తనాల్లో మోసపోయినవారు అధికశాతం ఉన్నారు. నకిలీలపై ఉక్కుపాదం మోపుతామని రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యం కాదు కావల్సింది చేతల్లో చూపాలి.

ఒక సవాలు ఎదురైతే నీలోని అహం ఎలా స్పందిస్తుందో నిర్ణయించేది నీ మనసు నాణ్యత.



స్వామి చిన్మయానంద

తెలివైన మనసు, వయసు తీసుకుపోయిన దానిని గురించికాక, అది వదిలిపెట్టిన దానిని గురించి విలపిస్తుంది.



విలియం వర్డ్స్‌వర్త్

# కల్తీకాటుతో ప్రజారోగ్యం విలవిల

**ప్రపంచ ఆరోగ్య సంస్థ, అన్నిదేశాల ప్రభుత్వ యంత్రంగాలు కల్తీ వలన ఏర్పడుతున్న ప్రాణహానిని నివా రించడానికి పటిష్ఠమైన చర్యలుతీసుకోవాలి.కాలుష్యం కంటే అతి భయంకరంగా తయారైన ఆహార పదార్థాల కల్తీని అరి కట్టకపోతే ముమ్ముందు ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదముంది. ప్రజా చైతన్యం వెల్లివిరియాలి. కల్తీభూతం కోరలు పెకిలించాలి.కల్తీతో కాసులు సంపాదించడంఅత్యంత దారుణం,అమానుషం.కల్తీవ్యాపారంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడడం వికృతమైన చర్య. ఇలాంటి చర్యలను ఉపేక్షించడం తగదు. కల్తీ కారకులపై ఉక్కుపాదం మోపాలి.**



సుంకవల్లి సత్తిరాజు

ఎన్నో ఆరోగ్యసమస్యల మధ్య ఆర్థిక ఇబ్బందుల మధ్య మధ్య తరగతి ప్రజలు నలిగిపోతున్నారు. చాలీచాలని సంపాదనతో కుటుంబాలను నెట్టుకొస్తున్న వారు అనారోగ్యం పాలైతే వారి బాధలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిపోయింది. ఇలాంటి నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్య సంరక్షణ పట్ల శ్రద్ధ తీసుకోవాలి. అయితే ఇలాంటి సలహాలు వినడానికి ఇంపుగానే ఉంటున్నాయి. అలసత్వం పనికి రాదు. ప్రభుత్వాలు, ప్రజలు సమిష్ఠిగా సమస్యను పరిష్కరించడంలో తోడ్పాటునందించాలి. పలురకాల ఆరోగ్య సమస్యలకు "కల్తీ" పాత్ర వహిస్తున్న నేపథ్యంలో కల్తీ నివారణ విషయంలో తగిన శ్రద్ధతీసుకోవాలి. నిత్యావసర వస్తువులే కల్తీకి లక్ష్యంగా చేసుకోవడం జరుగుతున్నది. సరఫరా తక్కువగా ఉండి,డిమాండ్ ఎక్కువగా ఉండి, మధ్య, దిగువగా ఉండి,మధ్య, దిగువ తరగతి ప్రజలు కొనలేని స్థితిని ఆసరాగా చేసుకుని సృష్టించిన అనైతికమైన ప్రక్రియకు వినూత్న పర్యాయపదమే "కల్తీ". లాభాపేక్షతో కొంత మంది స్వార్థపరులు పేద ప్రజల బడ్జెట్‌కు వీలుగా,ఆహార పదార్థాల్లో హానికరమైన పదార్థాలు కలపడం,ఆకర్షణ కోసం,అసలు రంగును తలపించే విధంగా కృత్రిమమైన రంగులు మిళితం చేసి,రుచికోసం,నిల్వకోసం రకరకాల రసాయనాలను కలిపి, అత్యంత చాకచక్యంగా ప్రజల ముందు కల్తీప్రపంచాన్ని ఆవిష్కరిస్తున్నారు.కాయాకష్టం చేసి అష్టకష్టాలు పడి సంపాదించిన డబ్బుతో కల్తీసరుకులను కొని, రోగాలను కొని తెచ్చుకుంటున్నాం.నిత్యావసరాలు నిత్యనరకప్రాయంగా మారిపోయాయి.పాలు కల్తీ, నీరు కల్తీ,కూరగాయలు,పండ్లు,బియ్యం అన్నీ కల్తీ మయమే. కల్తీకి అనర్హమైన వస్తువంటూ ఏదీ లేదు.అంగట్లో కల్తీని కొని ముంగిట్లోకి తెచ్చుకుంటున్నాం. కల్తీని ఆరగించి, శరీర అవయవాలను రోగాలతో నింపి పూర్ణాయుష్షును అల్పాయుష్షుగా మార్చేస్తున్నాం.'రవి గాంచని చోటు కవి గాంచును' అనే కల్తీ విషయంలో అక్షర సత్యం.కల్తీని చవిచూడని ఆహార పదార్థమంటూ ఈ భూప్రపంచలో లేనేలేదు. కల్తీ వ్యాపారుల ఘరానా మోసానికి ఘోరంగా బలైపోతున్నాం. ఈ తప్పేవరిది. శిక్షెవరికి? కల్తీ కారకులు కోటీశ్వరులౌతుంటే, అమాయకులేమో బలిపీఠం మెక్కుతున్నారు. ఈ దారుణ కల్తీ ఘోరకృత్యాలు ఇంతింతై వాటుడింతై..అన్నట్టుగా దినదిన ప్రవర్ధమానమై వెలుగొందుతున్నాయి.విపణి వీధులన్నీ కల్తీకి కేరాఫ్ అడ్రస్‌గా మారాయి. అమాయక ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.అయినా చలనం లేని వ్యవస్థ చేష్టలుడిగి చూస్తున్నాది. కల్తీరాయుళ్ల స్వార్థచింతనకు రెక్కలొచ్చాయి. అమ్మబోతే అడవి కొనబోతే కొరివిలా తయారైన మార్కెట్ వ్యవస్థలో చెమటోడ్చి,కష్టించిన రైతన్న శ్రమ ఫలితమంతా దగాకోరుల భోషాణాల్లో స్వర్ణకాంతులీనుతున్నది. ఆరుగాలం కష్టించిన రైతన్న అప్పుల తిప్పలు పడలేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే,పంటచేలో తయారైన నికార్సయిన సరుకంత స్వార్థపరుల చేతుల్లో కల్తీగా మారి, కాలకూట విషంలా జనం ఊపిరి తీయడం ఘోరం. మానవ జీవితమే కల్తీమయమైన దారిలో పయనిస్తుంది. ప్రస్తుత ప్రపంచంలో ఆద్యంతాలు కనుగొనడం కూడా అసాధ్యమైన అవినీతి ప్రక్రియగా మారిన కల్తీ గురించి ఎంత చెప్పినా తక్కువే. సంపూర్ణ పౌష్టికాహారంగా పేరొందిన 'పాలు' హానికారకాలతో విషతుల్యమౌతున్నాయి. పాలల్లో పలురకాల టాక్సిన్లు కలపడం ద్వారా ప్రజారోగ్యం పడకేస్తున్నది. మనకు లభిస్తున్న పాలతో 60శాతం పైగా కల్తీనిండి ఉన్నది. చిన్న పిల్లలు ఇలాంటి పాలు త్రాగడం ద్వారా బాల్యంలోనే అనేక రోగాలకు గురౌతున్నారు. పాలలో యూరియా, అమ్మోనియం సల్ఫేట్ వంటి హానికారకాలను కలపడంవలన కేన్సర్, జీర్ణ కోశవ్యాధులు ప్రబలుతున్నాయి. పాల చిక్కదనానికి స్టార్చ్, పాలు త్వరగా చెడిపోకుండా కాస్టిక్ సోడా కలుపుతున్నారు.



పాల చిక్కదనాన్ని ఎస్.ఎస్.ఎఫ్.స్కేలు ద్వారా గుర్తిస్తారు. వాషింగ్ సోడా, బేకింగ్ సోడా వంటివి పాలతో కలిపి కలుషితాలు, కృత్రిమ పాల తయారీలో యూరియా, డిటర్జెంటులను ప్రధానంగా వినియోగిస్తున్నారు. బెల్లంతో చాక్‌పౌడర్, వాషింగ్ సోడా, టీ పొడిలో వాడేసిన టీపొడి, ఇనుపరజను కలపడం, కాఫీపొడిలో చింతగింజల పౌడర్‌ను కలపడం, అద్భుతమైన రుచికోసం చకోరీని కలపడం ద్వారా కాలేయ సంబంధిత వ్యాధులు, గుండె జబ్బులు,పక్షవాతం సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కందిపప్పులో కేసరి పప్పులో కలవడం వలన బ్రెయిన్ కేన్సర్ వంటి వ్యాధులు వస్తున్నాయి. రంగు కోసంమెటనిల్ రంగు కలపడం వలన పలు రోగాలు వస్తున్నాయి.కృత్రిమ రంగుల వలన లివర్, కిడ్నీ వ్యాధులు తలెత్తుతున్నాయి. ఆవాల్లో బ్రహ్మ జెముడు, మిరియాల్లో బొప్పాయి గింజలు,కారంలో రంపపు పొడి లేదా ఇటుకల చూర్ణ, గోధుమ పిండిలో గంజిపొడి, వేరుశనగలో పత్తి గింజల నూనె, యాలకుల్లో ఎండిన ఆకుల చూర్ణం వంటి ఇతర పదార్థాలను మిళితం చేసి కల్తీకి పాల్పడుతున్నారు. కల్తీ గోధుమ పిండి వలన ఉదర సంబంధ వ్యాధులు ఏర్పడుతున్నాయి.పక్వానికి రాని పండ్లను కార్బైడ్ వంటి రసాయనాలతో మగ్గబెట్టడం వలన కలిగి దుష్ఫలితాల గుంచి అవగాహన చేసుకోవాలి. అధిక ధరలు గల నూనెల పేరుతో నాసిరకం నూనెల తయారీ, తక్కువ ధర గల నూనెలతో కల్తీమయం చేసి, ఆకర్షణీయమైన ప్యాకింగ్‌లతో బ్రాండెడ్ నూనెలుగా విపణిలో చెలామణి చేస్తున్నారు. ఒకసారి వినియోగించిన నూనెలను మరలా వినియోగించే విధంగా నరికొత్త పద్ధతుల్లో నూనెలను కల్తీ చేస్తున్నారు. మనం ఉపయోగించే నూనెల్లో దాదాపు 10 నుంచి 20 శాతం వరకు కల్తీమయమేనని నిపుణులు చెబుతున్నారు. నెయ్యి కూడా కల్తీమయమైపోతుంది. కల్తీ ఆహార పదార్థాల వాడకం వలన కేన్సర్, పక్షవాతం,పలురకాల చర్మ సంబంధమైన సమ్యలు ఏర్పడుతున్నాయి. శరీర అవయవాలు చెడిపోయి అకాల మరణాలు సంభవిస్తున్నాయి.కల్తీ ఆహారపదార్థాల నుండి ప్రజలను రక్షించడానికి 1954లో అమల్లోకి వచ్చిన ఆహారకల్తీ చట్టం లక్ష్యాలు నెరవేరలేదు. సరికొత్త చట్టం ఆవశ్యకత,అమలులో చిత్తశుద్ధి అవసరం.డబ్బుపోయినా సరిపెట్టుకోవచ్చు.ఆరోగ్యాలు చెడి,రోగాలతో ఆసుపత్రుల పాలైతే ఆదుకునే నాధుడెవరు? ఖరీదైన వైద్యానికి తట్టుకోలేక, కిడ్నిలుచెడి, కేన్సర్,అల్సర్,ఉదర,శ్వాసకోస వ్యాధులు పట్టి పీడిస్తే, వైద్యం చేయించుకునే స్థోమత లేక గతిస్తున్న మధ్య తరగతి ప్రజల దయనీయ గాథలు కంటికికనబడవు. చిరుప్రాయంలోనే కంటిచూపు పోవడం, పక్షవాతం, గుండె జబ్బులు, కాలేయ సంబంధిత వ్యాధులు ప్రబలుతుంటే భావితరాల భవితవ్యం ప్రశ్నార్థకమౌతున్నది. మనం త్రాగే నీరుకూడా కల్తీమయం, వ్యాపారమయమైపోయింది. పూర్వకాలంలో చెరువుల్లో,బావుల్లో నీటినిత్రాగి ఆరోగ్యంగా ఉండే మనం ప్రస్తుతం స్వచ్ఛమైనజలం పేరుతో విక్రయించేనీటిని తాగుతున్నాం.సరైన నాణ్యతా ప్రమాణాలు లేని నీటిని వినియోగించడంవలన ఆరోగ్యకరమైన సమస్యలు తలెత్తుతున్నాయి.నీటిలో ఉండే ఉప్పు,సీసంవంటి హానికారకాలతో పాటు ఆరోగ్యానికి ఉపకరించే ఖనిజాలు ఆర్.ఓ ప్రక్రియలో తొలగించబడతాయి.అయితే నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వ్యాపార దృక్పథంతో నీటిని అమ్మడంనేరం, స్వచ్ఛమైన నీటిలో పిహెచ్ విలువ 7గా ఉంటుంది. వివిధ దేశాల్లో వినియోగించే స్వచ్ఛజలం పిహెచ్ విలువల్లో స్వల్ప మార్పులుంటున్నాయి.మన దేశం లో ప్రస్తుతం ఇబ్బడి ముబ్బడిగా వెలుస్తున్న ఆర్వోప్లాంట్లను తరచూ తనిఖీ చేసి, నాణ్యతా ప్రమాణాలను కాపాడాలి. నీటిని పరీక్షించే కిట్లను ప్రజలకు అందుబాటులోకి తేవాలి. భారతదేశం లాంటి ఎన్నోదేశాల్లో కల్తీ నియంత్రణ చట్టాలున్నాయి. వీటికితోడు వినియోగదారులు చట్టబద్ధమైన హక్కులపైన పోరాడితే ఒరిగేదేమీఉండదు. ప్రజల భాగస్వామ్యం, సమిష్టి బాధ్యత లేని ఏ ఉద్యమమైనా విఫలంగాకతప్పదు. ఆహార పదార్థాల కల్తీవిషయంలో కూడా ప్రజాస్పందన అవసరం. ప్రాణాలకు పెను ముప్పుగా ఏర్పడిన కల్తీ మాఫియాను కూకటివేళ్లతో పెకిలించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ, అన్నిదేశాల ప్రభుత్వ యంత్రంగాలు కల్తీ వలన ఏర్పడుతున్న ప్రాణహానిని నివారించడానికి పటిష్ఠమైన చర్యలుతీసుకోవాలి.కాలుష్యం కంటే అతి భయంకరంగా తయారైన ఆహార పదార్థాల కల్తీని అరికట్టకపోతే ముమ్ముందు ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయే ప్రమాదముంది. ప్రజా చైతన్యం వెల్లివిరియాలి. కల్తీభూతం కోరలు పెకిలించాలి.కల్తీతో కాసులు సంపాదించడంఅత్యంత దారుణం,అమానుషం.కల్తీవ్యాపారంతో ప్రజల జీవితాలతో చెలగాటమాడడం వికృతమైనచర్య.ఇలాంటి చర్యలను ఉపేక్షించడం తగదు. కల్తీ కారకులపై ఉక్కుపాదం మోపాలి. ●

# గృహ కార్మికుల వ్యధలు తీరేదెన్నడు?

ఐ.ప్రసాదరావు

జన కంటికి కనిపించే అనేక అసంఘటిత రంగంలో పనిచేసేవారిలో గృహ కార్మికులు ఒకరు. ప్రపంచ వ్యాప్తంగా 76 మిలియన్ల మంది గృహ కార్మికులుగా పనిచేస్తున్నట్లు ప్రపంచ కార్మిక సంఘం (ఐ.ఎల్.ఓ) గణాంకాలు చెబుతున్నాయి. మనదేశంలో సుమారు 40లక్షల మంది గృహ కార్మికులుగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది.ఉన్నత, మధ్య తరగతి కుటుంబాల్లో చంటి పిల్లల సంరక్షణకు, ఇల్లు శుభ్రం చేయడానికి, పాత్రలు కడగడానికి, బట్టలు ఉతకడానికి, ఇస్త్రీ చేయడానికి, ఇంటికి కాపలా కాయడానికి, పెంపుడు జంతువుల సంరక్షణ నిమిత్తం, గార్డెనింగ్ చేయడానికి వృద్ధులను, అనారోగ్యవంతులకు సేవలు అందించడానికి, కారు డ్రైవర్లుగా, బయట నుంచి వస్తువులు తేవడానికి, కిరాణా, కూరగాయలు తేవడానికి ఇలా పలు పనులు చేయడానికి కొన్ని లక్షల మంది వివిధ కుటుంబాల్లో గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరు ఈ ఉపాధిని వ్యక్తిగతంగా ఏదైనా సర్వీస్ ప్రొవైడర్ ద్వారా పొందుతున్నారు. ముఖ్యంగా 24.7 సెలవులు, హక్కులు, సరైన వేతనాలు, సౌకర్యాలు లేకుండా పనిచేస్తూ తమ దైనందిన జీవితాన్ని దీనంగా గడుపుతున్నారు. కనీస వేతన చట్టం, పనిగంటలు కూడా వీరికి తెలియవు అంటే అతిశయోక్తికాదు. ముఖ్యంగా సమాజంలో అట్టడుగు, బడుగు బలహీన వర్గాల నుంచి అందునా బాలికలు మహిళలు ఈ వృత్తిచేపడుతూ తమ జీవిత అవసరాలు తీర్చుకోవడానికి గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. 10 సంవత్సరాల వయస్సు నుంచి వృద్ధాప్యం ఉన్నవారు వరకు ఈ వృత్తిలో ఉండుట గమనార్హం. పగలు రాత్రి తేడా లేకుండా, పనిగంటలు లేకుండా నెలకు ఇరవై వేల నుంచి నలభైవేల వేతనాల మధ్య పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా కనీస వేతన చట్టం, మెటర్నిటీ చట్టం, బాలకార్మిక నిర్మూలన చట్టం అమలు చేయాలి. ముఖ్యంగా అవగాహన కల్పించాలి. కేర్ సర్వీస్‌లో సేవలు అందిస్తున్న ఈ గృహ కార్మికుల పట్ల పలువురు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. వీరికి సరైన వేతనాలు, పనిగంటలు, సక్రమంగా పనిచేయడానికి సరైన వసతులు ఏర్పాటు చేయాలి. గృహ కార్మికుల్లో మూడోవంతు అనగా 76.2 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారు. కేవలం ఒక వంతు మాత్రమే మగవారు గృహ కార్మికులుగా పనిచేస్తున్నారు. వీరిలో అధికశాతం అనగా 81 శాతం మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్నారు. గృహకార్మికుల సంరక్షణకు సరైన చట్టాలు చేయాలి. అమలు చేయాలి. పోలీసులు, న్యాయవ్యవస్థ వీరి రక్షణకు కావలసిన చర్యలు చేపట్టాలి. సామాజిక మాధ్యమాల ద్వారా వీరికి అవగాహన కల్పించాలి. పనిచేయించుకునే యజమానులు, సంస్థలు కూడా గృహ కార్మికుల సంరక్షణకు సరైన చర్యలు చేపట్టాలి. గృహకార్మికులు బానిసలు కారు అనే భావన మరువరాదు.అలాగే వివిధ రాష్ట్రాలకు, దేశాలకు వెళ్లిన గృహకార్మికుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా గృహ కార్మికులుగా మన దేశ ప్రజలు కూడా మారకూడదు అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్య అందరికి అందుబాటులోకి తేవాలి. నైపుణ్యాలు అభివృద్ధిపరచాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అవసరమైన మేరకు సంక్షేమ పథకాలు అందించాలి. పరిశ్రమలు స్థాపన ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడమే కాకుండా ఈ గృహకార్మిక వ్యవస్థను సాధ్యమైనంత వరకూ తగ్గించవచ్చు. బడ్జెట్లో ఎక్కువ నిధులు మంజూరు చేయడమే చాలా సమస్యలకు పరిష్కారం. ఆత్మనిర్భర్ భారత్‌గా భవిష్యత్తులో భారత్ వెలుగొందుతుంది. ●

## ప్రజావాక్కు



### తక్షణమే పదోన్నతులు కల్పించాలి

తెలంగాణరాష్ట్రంలో పాఠశాలవిద్యాశాఖలో వివిధ స్థాయిల్లో అనేక టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. జిఓ నెం.5 ప్రకారం తెలంగాణ రాష్ట్రం మొత్తం గెజిటెడ్ హెడ్‌మాస్టర్ల పదోన్నతులు ఇచ్చినప్పటికీ కేవలం రెండో మల్టీజోన్‌లో కోర్టుకేసు కారణంగా ఇవ్వలేదు.దీనివల్ల 750 జిహెచ్ఎమ్ పోస్టులు ఖాళీగా ఉంటూ విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రాష్ట్రంలో టీచర్‌ల ప్రమోషన్లు చేసి ఎనిమిది సంవత్సరాలు అయింది. ఏ శాఖలో లేని విధంగా విద్యాశాఖలోనే ఏ పోస్టులో నియమింపబడిన టీచర్లు అదే పోస్టులోనే రిటైర్ అవుతున్నారు. ఉపాధ్యాయుల విద్యార్థుల సంక్షేమం దృష్ట్యా వెంటనే రెండో మల్టీజోన్‌లో ఆగిపోయిన గెజిటెడ్ హెడ్‌మాస్టర్‌ల పదోన్నతులు చేపట్టి విద్యా ప్రమాణాలు కాపాడాలి.

-శాగ శ్రీనివాస్, జనగామ జిల్లా

### రెజ్లింగ్ సమాఖ్యపై వేటు

భారత రెజ్లింగ్ సమాఖ్య నూతన కార్యవర్గం అత్యుత్సాహ నిర్ణయంతో కేంద్రం స్పందించి సస్పెన్షన్ విధించింది. ఇటీవల జరిగిన డబ్ల్యుఎఫ్ఓ ఎన్నికల్లో మాజీ అధ్యక్షుడు, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్ సన్నిహితుడు సంజయ్‌సింగ్ కొత్త ప్రసిడెంట్‌గా ఎన్నికయ్యారు. కొత్త కమిటీపై తీవ్రంగా స్పందించిన రెజ్లర్లు తమకు లభించిన పతకాలు, అవార్డులను వెనక్కి ఇచ్చేస్తున్నట్లు ప్రకటించారు. రెజ్లర్ల పోరాటంతో పాటు సమాఖ్య ఏకపక్ష నిర్ణయాలతో కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ తక్షణమే స్పందించడం స్వాగతించదగ్గ నిర్ణయం.అయితే సమాఖ్యకు మహిళా అధ్యక్షురాలు ఉంటేనే మహిళా రెజ్లర్లకు మెరుగైన రక్షణ ఉంటుందన్న మహిళా రెజ్లర్ల డిమాండ్ నెరవేరాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### దళిత దివ్యాంగులకు దళితబంధు!

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో దళితబంధు దరఖాస్తులు స్వీకరించడంతో గ్రామ పంచాయతీ తీర్మానం ద్వారా దళిత దివ్యాంగులు, దళిత తెలంగాణ ఉద్యమకారులు, దళిత ఉన్నత విద్యావంతులు దరఖాస్తులు చేసుకొని బ్యాంకులలో ఖాతాలు తెరిచి గ్రౌండింగ్ వర్క్‌పూర్తి చేశారు. ముఖ్యమంత్రి దీనికి నిధులు విడుదల చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### బుసలు కొడుతున్న ర్యాగింగ్

హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం అయిన హన్మకొండ జిల్లాలో వేలాదిమంది విద్యార్థులకు ఉన్నతమైనటువంటి విద్యనందిస్తున్న కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ భూతం జడలు విప్పుతోంది.ఒకప్పుడు కాకతీయ మెడికల్ కాలేజీ, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఎక్కువగా ర్యాగింగ్ జరిగేది. ర్యాగింగ్ చేయబడ్డ విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్న ఘటనలు కూడాగలవు. ప్రస్తుతం కాకతీయ యూనివర్సిటీ మహిళా హాస్టల్స్‌లో అధికంగా ర్యాగింగ్ జరుగుతున్నది. అన్ని విభాగాలకు పాకుతుంది.ముఖ్యంగా మహిళాహాస్టల్‌లోనే ఈ ర్యాగింగ్ అనేది సాగుతున్నట్లు తెలుస్తుంది.మొత్తం 84మంది సీనియర్స్ విద్యార్థినిలు ర్యాగింగ్ చేసినందుకుగాను వారిని సస్పెండ్ చేయడం యూనివర్సిటీ చరిత్రలోనే మొట్టమొదటిసారి .

-కామిడి సతీష్‌రెడ్డి, హన్మకొండ జిల్లా

### ఆన్‌లైన్ గేమ్స్‌తో బహుపరాక్!

ఈమధ్యకాలంలో మీడియాలో వచ్చిన ఓ వార్త తీవ్ర ఆందోళన కలిగించేలాఉంది.అదేమిటంటే కింగ్ 567అనే ఆన్‌లైన్ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకొని మరీ ఆడిన హర్షవర్ధన్ రెడ్డి అనే డిగ్రీ చదువుతున్న విద్యార్థి ఏకంగా ఏదో అవసరం నిమిత్తమై తమ తల్లిదండ్రులు తన ఖాతాలోకి బదలీ చేసిన 95 లక్షల రూపాయలనుపోగొట్టుకున్న తీరునుచూస్తుంటే ఈ సమాజంలోని యువత ఎలా చెడు, వక్రమార్గంలో పయనిస్తున్నారో ఇట్టే ఊహించుకోవచ్చు.ఈ సంఘటనకు కేవలం ఆవిద్యార్థిని ఒక్కడినే బాధ్యున్ని చేయలేం.దీనికితమ పిల్లల అలవాటును పసిగట్టలేక అత్యంత నిద్రాణావస్థలోఉండి బాధ్యతరాహిత్యంతో వ్యవహరించిన వారి తల్లి దండ్రుల ఘోర తప్పిదం కూడా అందులో దాగి ఉంది.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### పోటీతత్వం పెరగాలి

దక్షిణాది రాష్ట్రాలకు ప్రోత్సాహకం అవసరం అయితే డిలిమిటేషన్‌లో లోక్‌సభఅసెంబ్లీ ఎన్నికలసీట్ల పెంపు అనేది ఆయా రాష్ట్రాలు సామాజికంగా ఆర్థికంగా సాధించిన ప్రగతిపైన ఆధారపడి చేయాలి.పేదరికం తగ్గింపులో చేపట్టిన చర్యల ఆధారంగా చేపట్టాలి. జనాభా ఆధారంగా చేస్తే దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలుచేసిననేపథ్యంలో ఆయా రాష్ట్రాలు ఆర్థికాభివృద్ధిని ఆధారంగా చేసుకుంటే రాష్ట్రాల మధ్య పోటీతత్వం నెలకొని రాష్ట్రాలు ముందడుగు వేస్తాయి.

-నైనిక, హన్మకొండజిల్లా

# కాంగ్రెస్ నెత్తిన పాలుపోసిన బిజెపి



డాక్టర్ సంగని మల్లేశ్వర్

బిజెపి హిందుత్వ అజెండాను అమలు చేయడంలో, నాటి టిఆర్ఎస్‌ను ధీటుగా ఎదుర్కోవడంలో సరైన వ్యక్తిగా బిజెపి జాతీయ నాయకత్వం సంజయ్‌వైపు మొగ్గుచూపింది. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షపదవి కోసం లక్ష్మణ్,డికె అరుణ, జితేందర్ రెడ్డి తీవ్రంగాపోటీ పడ్డారు. 2023లో రాష్ట్రంలో అధికారంలోకి తేవాలన్న లక్ష్యంతో ఆర్ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధం, పార్టీ ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించే నేతగా కరుడుగట్టిన హిందుత్వవాదిగా, దూకుడు స్వభావం గల ఓబిసి నాయకుడిగా బండి సంజయ్‌ను రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా నియమించారు. బాధ్యతలు తీసుకున్న తర్వాత జరిగిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తనదైన శైలిలో, భాగ్యలక్ష్మి టెంపుల్ వేదికగా బిఆర్ఎస్‌తో నువ్వా,నేనా అన్నరీతిలో పోటీపడి నాలుగు సీట్లను 48కి తెచ్చిన ఘనత బండి సంజయ్‌దే అన్న పేరుంది.ఆయన అధ్యక్షుడుగా దుబ్బాక, హుజురాబాద్ గెలుపు బిజెపిలో బండి గ్రాఫ్ అమాంతం పెరిగింది. జాతీయ కార్యవర్గ సమావేశాల్లో జాతీయ నేతలు అందులో మోడీ, అమిత్‌షా సైతం అభినందించే స్థాయికి ఎదిగారు. 2014లో కేవలం 4.2 శాతం ఉన్న పొత్తులో భాగంగా ఐదు సీట్లు సంపాదించింది.అదే 2018లో కాంగ్రెస్ ఓట్ షేర్ 28.4శాతం మాత్రమే. బిజెపి ఓట్‌షేర్ ఏడు శాతానికి పెరిగిన ఒకే ఒక సీటుకు పరిమితం అయింది.2019 పార్లమెంట్ ఎన్నికల్లో 19.4శాతానికి పెరగడంతో బిజెపిజాతీయ నాయకత్వానికి ఆశలు చిగురించాయి.బండి సంజయ్ అధ్యక్షుడు అయిన తర్వాత కెసిఆర్‌కు ధీటైన వ్యక్తిగా ప్రజలు విశ్వసించడం మూలాన ఓట్‌షేర్ గ్రేటర్ ఎన్నికల నాటికి 35.5 శాతం పెరిగింది. 2023 ఎన్నికల్లో అధికారం తమదే అన్న ధీమాతో ముందుకు సాగింది. పెరుగుడు విరుగుడు కొరకే అన్నట్లుగా తెలంగాణబిజెపిలో అంతర్గతకుమ్ములాటలు పెరిగినాయి. అమృతమహోత్సవ కాలంలో ఎన్నడూలేని విధంగా ఎదుగుతున్న దశలో పార్టీ అధ్యక్షుడుబండి సంజయ్ వ్యవహారశైలిపై అప్పటికే సీనియర్ నాయకులు అధిష్టానానికి ఫిర్యాదులు కోకొల్లలు.ఇంకా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సొంత పార్టీలో అధ్యక్షుడే టార్గెట్‌గా అసమ్మతి గొంతెత్తారు. ట్విట్టర్ వేదికగా రఘునందన్ రావుకు జితేందర్ రెడ్డి మద్దతు ప్రకటిస్తున్నట్టుగా తెలిపారు. కట్ చేస్తే ఎన్నికల్లో పుస్తెల తాడు అమ్మి గెలిచిన అని చెప్పే ఎంపి బండి సంజయ్‌కు ఓ పేపర్‌యాడ్ ఇచ్చేందుకు వంద కోట్ల రూపాయలు ఎక్కడినుండి వచ్చాయంటూ ప్రశ్న లేవనెత్తారు. అధ్యక్షుడంటే పవర్ సెంటర్ కాదని కేవలం సమన్వయకర్త అని ధర్మపురి అరవింద్ బండిమీద నిప్పులు చెరిగారు. ఆధిపత్యపోరు బిజెపి బలహీనం కావడానికి కారణం అయింది.దుబ్బాక ఉప ఎన్నికల్లో రఘునందన్ గెలుపు తర్వాత నిజంగానే బిజెపివైపు గాలి వీస్తోందని భావించి ఈటెల రాజేందర్ పార్టీలోకి వచ్చారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో యుద్ధ వాతావరణం మరిపించే విధంగా హోరాహోరి జరిగిన పోటీలో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపొందే సరికి,ఇక కెసిఆర్‌ను ఢీకొట్టే బండి సంజయ్ అంటే జనాలు నమ్మారు. ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఖాళీ చేసి బిజెపి పక్కన చేరినారు.దక్షిణాదిన బిజెపిని ఎలాగైనా అధికారంలోకి తేవాలని అధిష్టానం అనేక ప్రయత్నాలు చేస్తుంటే, తెలంగాణ బిజెపిలో నాయకుల మధ్య ముసలం పుట్టింది. ఓబిసిలుగా చెప్పుకునే ఈటెల ఒకవైపు, అరవింద్ ఒకవైపు బండి సంజయ్ పక్కలో బల్లెంలా మారడం,బండి సంజయ్ మూలంగా గెలుపు పక్కన పెడితే అసలు ఎన్ని నియోజకవర్గాల్లో డిపాజిట్లు దక్కవనే ఉచిత ప్రచారం అధిష్టానం నమ్మింది. ఓబిసి బిడ్డ బండికి ఉద్వాసన పలికింది. బండి సంజయ్ అధ్యక్ష పదవిపోవడం జీర్ణించుకోలేదు.దానితో లుకలుకలు మొదలైనాయనే విమర్శ ఉంది.బండి సంజయ్ మార్పుతో కాంగ్రెస్ నుంచి వచ్చిన వలస నేతలు సొంత గూటికి ఒక్కొక్కరు ఎలక్షన్ల సమయానికి చేరుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో గోషామహల్‌కు చెందిన బిజెపి ఎమ్మెల్యే ప్రవక్తపై ఉద్దేశించిన వ్యాఖ్యలకుగాను గత యేడాది ఆగస్టులో రాజాసింగ్‌పై ఆపార్టీ నాయకత్వం సస్పెన్షన్ వేటేసింది. ముస్లిం ఓటుబ్యాంక్ కోసం హిందూత్వ పార్టీగా చెప్పుకునే బిజెపి సైతం రాజాసింగ్ సస్పెన్షన్ ప్రజలు జీర్ణించుకోలేదు. తెలంగాణ బిజెపిలో అగ్నిపర్వతం బద్ధలైనట్లుగా ఒక్కసారిగాఅంతర్గత కుమ్ములాటలను తెరపైకి తెచ్చాయి.త్వరలో బిజెపిఅధ్యక్షుడు మారిపోతున్నాడంటూ మీడియాలో వార్తల్లు. ఆరోపణలకు ఆజ్యంపోసినట్టుగా కిషన్ రెడ్డికి పట్టంకట్టారు. ఓబిసి అయినందునే ఆరుగాలం కష్టపడి పార్టీగ్రాఫ్ పెంచిన సంజయ్‌ను తొలగించి సూర్యాపేట సభలో అమిత్‌షా గెలిపిస్తే బిసిలను సిఎంగా చేస్తామని చెప్పిన మాటలను విశ్వసించలేదు.తులసివనం లాంటి బిజెపితో గంజాయి మొక్కలాంటి వ్యక్తులుచొరబడ్డారని అందుకే కెసిఆర్ ఉన్నంతకాలం తెలంగాణలో బిజెపి గెలవడం కష్టమని బిజెపి నాయకురాలు వ్యాఖ్యానించారు. బిజెపికి ఓబిసిలంటే గిట్టదనే ప్రచారం ఉంది. బండి రెడ్డి, వెలమ కులం అయితే ఇవి ఏమి అడ్డొచ్చేవి కాకపోయేవని బిసి సమాజం తప్పుపట్టింది. అందుకే ఎన్నికల్లో ప్రత్యామ్నాయం కాంగ్రెస్ పార్టీయేనని నమ్మి పట్టం కట్టింది. ఈ రోజు బిఆర్ఎస్ ఓటమికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేలవమైన నాయకత్వం కారణమనే భావన అందరిలో నెలకొంది.బండి సంజయ్ అధ్యక్షుడుగా ఉంటే కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగేది కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు.బిజెపి జాతీయనాయకత్వం తీసుకున్న నిర్ణయంతో పార్టీ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. విచిత్రమేమిటంటే నలుగురు ఎంపిలు ఎమ్మెల్యేలుగా పోటీ చేస్తే ఏఒక్కరిని అసెంబ్లీ గేట్ తాకనీయలేదు.దీనికికారణం రాష్ట్రనాయకత్వం స్వయంకృతా పరాధాలే. ఏడు దశాబ్దాల తర్వాత బిజెపికి జవసత్వాలు నింపిన బండి సంజయ్ మారడానికి బిఆర్ఎస్ పార్టీయే కారణమని బిజెపి నాయకులు సైతం చెవులు కొరకడం కన్పించింది. కేవలం రెండుశాతం లోపే ఓట్ షేరింగ్ తేడా ఉన్నందున బండి సంజయ్ అధ్యక్షులుగా ఉంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది కాదు. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 28 మందితో మధ్యప్రదేశ్ కేబినెట్

## 11 మంది ఒబిసి మంత్రులే..18 మందికి కేబినెట్ బెర్తులు




**భోపాల్, డిసెంబరు 25:** మధ్యప్రదేశ్ కొత్తకేబినెట్ కొలువుదీరింది. మొత్తం 28 మంత్రులు సోమవారం ప్రమాణ స్వీకారంచేసారు. వీరిలో 11 మంది ఒబిసి కేటగిరికి చెందినవారే కావడం గమనార్హం. గవర్నర్ మంగుభాయ్ పటేల్ వీరందరిచేత రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేయించారు. ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌తో పాటు ఇద్దరు డిప్యూటి సిఎంలు జగదీష్ దేవ్‌డా, రాజేంద్ర శుక్లాలు కూడాప్రమాణం చేసారు. అలాగే కేంద్ర మాజీ మంత్రులు ప్రహ్లాద్ పటేల్; బిజెపి జాతీయ కార్యదర్శి కైలాష్ విజయ్ వర్గియాలుకూడా మంత్రులుగా ప్రమాణంచేసినవారిలో ఉన్నారు. వీరిలో 18 మంది కేబినెట్ బెర్త్‌ల్లోకి రాగా మిగిలిన 10 మంది జూనియర్ మంత్రులు లేదా సహాయ మంత్రులుగా ప్రమాణంచేసారు. కొత్తకేబినెట్‌లో ఐదుగురు మహిళలు కూడా ఉన్నారు.

మాజీ సిఎం ప్రతిష్టాత్మకంగాప్రారంభించిన లాడ్లీ బెహనా యోజనా పథకంతోనే ఓటుబ్యాంకు భారీ ఎత్తున పెరిగిందని భావిస్తున్న బిజెపి కేవలం ఐదుగురికి మాత్రమే మహిళలకు అవకాశాలిచ్చింది. కొత్తకేబినెట్‌లో 12 మంది ఒబిసికి చెందినవారు. ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌కూడా ఒబిసి కేటగిరికి చెందినవారే కావడం గమనార్హం. సామాజిక సమీకరణాలను సమతుల్యం చేసుకోవాలని భావిస్తున్న బిజెపి వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని అందరికీ సమాన అవకాశాలిచినచంది. ప్రమాణ స్వీకారంచేసిన వారిలో నిర్మలా భూరియా, నారాయణ్ కుష్వాహ్, నాగర్‌సింగ్ చౌహాన్‌లు కూడా ఉన్నారు. భూరియా గతంలో జూనియర్ ఆరోగ్యమంత్రిగా పనిచేస్తే కుష్వాహ్ జూనియర్ హోంమ ంత్రిగాపనిచేసారు. గిరిజన నాయులు సంపతీయ ఉయ్‌కే, విజయ్‌షా, కరణ్‌సింగ్ వర్మ, రాకేష్‌సింగ్; విశ్వాస్ సారంగ్, రాకేష్ శుక్లా,చైతన్య కశ్యప్, ఇందర్‌సింగ్ పర్మార్, ఉదయ్ ప్రతాప్‌సింగ్‌లు కూడా ఉన్నారు. వీరితో పాటుగానే ప్రధుమన్‌సింగ్ తోమర్ గత కేబినెట్‌లో ఇంధన మంత్రిగాపనిచేసారు. జలనవరులశాఖలో పనిచేసిన తులిసీ రామ్ సిలావత్, రెవెన్యూ, రవాణా మంత్రిగాపనిచేసిన గోవింద్‌సింగ్ రాజ్‌పుత్, ఐదల్‌సింగ్ కన్సా నాలు ఉన్నారు. వీరు నలుగురు కూడా కేంద్ర మంత్రి, మాజీ కాంగ్రెస్ నేత జ్యోతిరాదిత్య సింధియాకు మద్దతుగా నిలిచి పార్టీని వీడి బిజెపిలోకి వచ్చిన సంగతి తెలిసిందే. వీరివల్లనే కమల్‌నాథ్‌ప్రభుత్వం మధ్యప్రదేశ్‌లో కుప్పకూలింది.

ఇక జూనియర్ మంత్రులు స్వతంత్ర వ్యవహారాల కేటగిరిలో కృష్ణగౌర్, ధర్మేంద్ర భావ్ లోధి, దిలిప్ జైస్వాల్, గైతమ్ తేత్వాల్, లఖన్‌పటేల్; నారాయణ్ సింగ్ పవార్‌లు ప్రమాణంచేసారు. సహాయ మంత్రులుగా నసరేంద్ర శివాజీ పటేల్, ప్రతిమా బాగ్రి, దిలీప్ అహిర్‌వార్, రాధాసింగ్‌లు కూడా ప్రమాణంచేసినవారిలో ఉన్నారు. కొత్తపాత ముఖాలతోనే కొత్తకేబినెట్‌ను ఏర్పాటుచేసారు. మూడేళ్ల క్రితం కాంగ్రెస్‌నుంచి బిజెపిలోకి దూకినవారికి కూడా బిజెపి ఈసారి ప్రాధాన్యతనిచ్చింది. అలాగే చౌహాన్‌ప్రభుత్వంలో పనిచేసిన సీనియర్లకు కూడా పెద్దపీటవేసింది.

గత కేబినెట్‌లో పనిచేసి ఎన్నికల్లో ఓటమి పాలయినవారు 12 మందివరకూ ఉన్నారు. ఇతరత్రా పోటీచేసి గెలిచినవారిలో ఆరుగురికి మంత్రిపదవులు దక్కాయి. వీరిలో భూపేంద్రసింగ్, గోపాల్ భార్గవలున్నారు. వీరిలో భార్గవ తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. భోపాల్‌లో మంత్రివర్గం మొత్తం 35 మందికి మించకుండా ఉండాలి.

కొత్తగా ఉఎన్నికైన వారికి మంత్రిపదవులు ఇవ్వంలో హైకమాండ్‌తోను, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డాతోను విస్తృత స్థాయి చర్చలుజరిపిన తార్వతనే వారికి ఛాన్స్ ఇచ్చారు. మొత్తం 230 స్థానాల్లో బిజెపి 163 స్థానాలను గెలచుకుంది. కాంగ్రెస్ పార్టీ 66 స్థానాలకే పరిమితం అయిన సంగతి తెలిసిందే. కేవలం ఎంపిలోనే కాకుండా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ లలో కూడా కాంగ్రెస్‌ను గద్దెదించి బిజెపి మళ్లీ పగ్గాలుచేపట్టింది.



## బీజింగ్‌లో రికార్డుస్థాయిలో హిమపాతం!

**బీజింగ్, డిసెంబరు 25:** ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంత స్థాయిలో సుదీర్ఘంగా హిమపాతం, చలిని బీజింగ్ చవిచూసింది. డిసెంబరు 11వ తేదీ నుంచి ఇక్కడ 0 డిగ్రీ సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రత నమోదవడం మొదలైంది. దాదాపు 300 గంటలు నిరంతరంగా మైనస్ డిగ్రీల్లోనే ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దాదాపు రెండు వారాల తర్వాత ఆదివారం బీజింగ్‌లోని నాంజియావ్‌లో ఉష్ణోగ్రత 0 డిగ్రీల సెల్సియస్ దాటింది. 1951 తర్వాత ఇంత సుదీర్ఘకాలం డిసెంబర్‌లో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడం ఇదే తొలిసారి. ఈ సారి చాలా చోట్ల ఉష్ణోగ్రతలు పడిపోయి -40డిగ్రీలకు కూడా చేరుకొన్నాయి. ఈ నెలలో చైనాలో చలి తీవ్రత దారుణంగా పెరిగింది. ఉత్తర చైనాలోని పలు నగరాల్లో గృహాలకు వెచ్చదనాన్ని ఇచ్చే సౌకర్యాలను పూర్తి సామర్థ్యం మేరకు వాడుకున్నారు.

హెనాన్ ప్రావిన్స్‌లో మంచు కారణంగా హీటింగ్ వ్యవస్థలు మొరాయించాయి. ముఖ్యంగా వాంగ్ ఫెంగ్ పవర్ ప్లాంట్‌లో సమస్య కారణంగా జియావ్‌ఝూ నగరంలోని హీటింగ్ వ్యవస్థలో సమస్యలు ఎదురయ్యాయి. పుయాంగ్, పింగ్‌డింగ్ షాన్ నగరాల్లోని ప్రభుత్వ భవనాల్లో హీటింగ్ వ్యవస్థలు నిలిచిపోయాయి. ఈ ప్రావిన్స్‌లో చాలా చోట్ల ఉష్ణోగ్రతలు ఈ వారం -15 డిగ్రీలుగా ఉన్నాయి.

ఇక బీజింగ్ మెట్రో వ్యవస్థ కూడా చలికి తీవ్రంగా ప్రభావితమైంది. మంచు పరిస్థితుల కారణంగా ఇటీవల రెండు మెట్రో రైళ్లు ఢీకొనడంతో వందల మంది గాయపడ్డారు. గన్సు ప్రావిన్స్‌లో భూకంప ప్రభావిత ప్రాంతాల్లో కూడా మంచు కారణంగా సహాయక చర్యలు మందకొడిగా సాగుతు న్నాయి. ఇప్పటి వరకు ఈ భూకంపంలో మరణించిన వారి సంఖ్య 149కి పెరిగింది. గత వారం ఇక్కడ 6.2 తీవ్రతతో భూకంపం వచ్చిన విషయం విదితమే. భూకంపం కారణంగా 2లక్షల ఇళ్లు దెబ్బతినగా, 15వేల గృహాలు కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. దాదాపు 1,45,000 మంది నిర్వాసితులయ్యారు. తాజాగా దేశంలో హిమపాతం వీరి సమస్యలను మరింత పెంచింది.

## దయ, సేవాభావం ప్రస్తుత సమాజానికి అవసరం

### క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, డిసెంబరు 25:** ఏసుక్రీస్తు జీవిత సందేశాన్ని ప్రధాని నరేంద్రమోడీ కొనియాడారు. దయ, సేవాభావం ప్రస్తుత సమాజానికి అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం అందడానికి యేసుక్రీస్తు పనిచేశారని చెప్పారు. సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన పనిచేశారని కొనియాడారు. ఈఆలోచనలు దేశ అభివృద్ధికి మార్గనిర్దేశం చేస్తున్నాయని ప్రధాని మోడీ అన్నారు. తన నివాసంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రధాని మోడీ మాట్లాడారు. యేసుక్రీస్తు జన్మదినాన్ని మనం క్రిస్మస్‌గా జరుపుకుంటాం. ఆయన అందించిన జీవిత సందేశం, విలువలను గుర్తుంచుకోవడానికి ఇది ఒక సందర్భం. దయ, సేవ ఆదర్శాలతో ఆయన జీవించారు. ప్రతి ఒక్కరికి న్యాయం అందే సమ్మిళిత సమాజాన్ని రూపొందించడానికి ఆయన కృషి చేశారు. ఈ ఆదర్శాలు మనదేశ అభివృద్ధికి మార్గదర్శకంగా పనిచేస్తాయి అని ప్రధాని మోడీ అన్నారు. ప్రసంగంలో భాగంగా పోప్‌ను కలిసిన సమయాన్ని ప్రధాని మోడీ గుర్తు చేసుకున్నారు. చిరస్మరణీయ క్షణంగా ఆయన పేర్కొన్నారు. ప్రపంచాన్ని మెరుగైన ప్రదేశంగా మార్చడానికి సామాజిక సామరస్యం, సోదరభావం, వాతావరణ మార్పు, సమ్మిళిత అభివృద్ధి వంటి అంశాలపై చర్చించామని ఆయన చెప్పారు.

## మహారాష్ట్ర మంత్రికి కొవిడ్ పాజిటివ్

**ముంబై, డిసెంబరు 25:** మహారాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ధనుంజయ్ ముండేకు కొవిడ్ సోకినట్లు ఆ రాష్ట్ర డిప్యూటీ సిఎం అజిత్ పవార్ తెలిపారు. అయితే వైరస్ ఇన్‌ఫెక్షన్ గురించి ఎవరూ భయపడనవసరం లేదని పవార్ అన్నారు. 'నా కేబినేట్ సహచరుడు ధనుంజయ్ ముండేకు కొవిడ్ పాజిటివ్ వచ్చింది. నాగ్‌పూర్‌లో జరిగిన అసెంబ్లీ శీతాకాల సమావేశాల చివరి రోజు ముండేకు కొవిడ్ నిర్ధారణ అయింది. రాష్ట్రంలో కొవిడ్ వ్యాప్తి చెందకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని పవార్ తెలిపారు. 'కొవిడ్ నిర్ధారణ అయితే వెంటనే మంత్రి హోం ఐసోలేషన్‌కు వెళ్లి చికిత్స తీసుకున్నారు.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఏరివేతకు సైన్యం వేట

### రంగంలోకి ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే



**జమ్మూకాశ్మీర్, డిసెంబర్ 25:** భారత భూభాగంలో భారత సైనికులపై దాడి చేసిన ఉగ్రవాదులను ఏరివేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఇటీవల నలుగురు జవాన్లు అమరులైన ఘటనతో మరింత అప్రమత్తమైన ఇండియన్ ఆర్మీ ఉగ్రవాదుల కోసం వేట కొనసాగిస్తోంది. డిసెంబర్ 21వ తేదీన రాజౌరీలో జరిగిన ఉగ్రదాడికి కారణమైన వారిని పట్టుకునేందుకు చేపట్టిన గాలింపు ఆపరేషన్ ముమ్మరంగా సాగుతోంది. ఈ క్రమంలోనే రాజౌరీ, పూంఛ్ సెక్టార్‌లలో కొనసాగుతున్న ఉగ్రకార్యకలాపాలపై భారత సైన్యం దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే స్వయంగా కాశ్మీర్ చేరుకుని సమీక్ష నిర్వహించనున్నారు. జమ్మూకాశ్మీర్‌లోని రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్రవాదుల కోసం ముమ్మరంగా ఇండియన్ ఆర్మీ గాలింపు చేపట్టింది. దీనికోసం ఉగ్రవాదుల మధ్య కనెక్షన్లు ఉండకూడదని ఇవాళ మూడోరోజు కూడా ఇంటర్నెట్ సేవలను బంద్ చేశారు.

మరోవైపు ఇక్కడ కూంబింగ్ ఆపరేషన్లను కూడా సైన్యం ముమ్మరం చేసింది. ముఖ్యంగా ఇటీవల సైనిక వాహనాలపైకి ఉగ్రవాదులు కాల్పులు జరిపిన దేరాకి గలీ, బాఫియాజ్ ప్రాంతాలపై భద్రతా దళాలు కీలకంగా దృష్టి సారించాయి. ఇటీవల పూంఛ్ జిల్లాలోని దేరాకి గలీ, బాఫియాజ్ ప్రాంతంలో సైనికులను తరలిస్తున్న రెండు వాహనాలపై నలుగురైదుగురు ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. ఈ ఘటనలో నలుగురు భారత జవాన్లు అమరులయ్యారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే ఆ ప్రాంతంలో ముగ్గురు పౌరులు సైనిక కస్టడీలో అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోవడం సంచలనంగా మారింది. ఈ ఘటనను చాలా తీవ్రంగా పరిగణించిన ఇండియన్ ఆర్మీ, అంతర్గత దర్యాప్తు చేపట్టింది. దీనికి బాధ్యతగా కొందరు అధికారులపై చర్యలు తీసుకునేందుకు కూడా సిద్ధమైంది. సైన్యం చేపట్టిన దర్యాప్తు 72 గంటల్లో పూర్తి కావాల్సి ఉంది. ఇక ఉగ్రదాడిలో మరణించిన సైనికులు వీరేంద్రసింగ్, గౌతమ్‌కుమార్ భౌతిక కాయాలకు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి నివాళులు అర్పించారు.

ఇటీవల రెండు సైనిక వాహనాలపై ఉగ్రదాడి జరిగి నలుగురు జవాన్లు అమరులైన రాజౌరీ సెక్టార్‌లో సోమవారం ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే పర్యటించనున్నారు. ఈ ప్రాంతంలో సైన్యం చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల తీరును ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో సమీక్షించనున్నారు. ఈ క్రమంలోనే ఉగ్రదాడిలో మృతి చెందిన సైనికులకు ఆర్మీ చీఫ్ మనోజ్‌పాండే నివాళి అర్పించనున్నారు. ఇక జమ్మూలోని నగ్రోటలో ఆర్మీ వైట్‌నైట్ కోర్ ప్రధాన కార్యాలయంలో ఆర్మీ చీఫ్ సమీక్ష జరపనున్నారు. ఏడాది వ్యవధిలోనే ఇక్కడ జరిగిన దాడుల్లో దాదాపు డజను మందికిపైగా సైనిక సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. వీరిలో కెప్టెన్, మేజర్‌స్థాయి ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

## ఇజ్రాయెల్, గాజా యుద్ధంతో బెత్లెహాంలో క్రిస్మస్ వేడుకలు రద్దు




**బెత్లెహాం, డిసెంబరు 25:** ఇజ్రాయిల్ గాజాలమధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న యుద్ధం కారణంగా గాజాపట్ల సానుభూతి తెలుపుతూ క్రీస్తు జన్మస్థలం బెత్లెహాంలో ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలు రద్దయ్యాయి. గాజాలో పెరుగుతున్న మరణాలు, విధ్వంసం ప్రపంచదేశాలను కలవరపరుస్తున్న తరుణంలో ఇజ్రాయిల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్ నగరంలోనూ క్రిస్మస్ వేడుకలు నిలిపివేసారు. అయితే అక్కడకు చేరుకున్న లాటిన్ మతపెద్దమాత్రం గాజాలోని పాలస్తీనియన్లపట్ల సానుభూతి పలుకుతూ శాంతి సందేశం ఇచ్చారు. ఓపక్క భీకరయుద్ధం జరుగుతున్న తరుణంలోక్రిస్మస్ వేడుకలకు ప్రజలే దూరంగా ఉంటున్నారు. క్రీస్తు జన్మస్థలం అయిన బెత్లెహాం నగరం పూర్తిగా ఎడారిగా మారిపోయింది.

క్రిస్మస్ ట్రీలు ఏర్పాటుకాలేదు. చర్చి పెద్దలు కూడా ఎలాంటి అనవసర వేడుకలు నిర్వహించవద్దని, గాజా ప్రజలకు సానుభూతిగా కొనసాగాలని సందేశం ఇచ్చారు. జెరూసలమ్ చర్చి పెద్ద పీయర్‌బాట్టిస్టా పిజ్జాబాల్లా బెత్లెహాంకు వచ్చారు. సాంప్రదాయంగా ధరించే నలుపు, తెలుపు దుస్తులు ధరించి ఆయన శాంతి సందేశం ఇచ్చారు. మా హృదయాలన్నీ గాజాచుట్టూనే ఉన్నాయని, గాజాలోని క్రైస్తవ ప్రజానీకానికి ఎలాంటి హాని కలుగకూడదన్నదే తమ అభిమతమని అన్నారు.

సిస్టర్ నబిల్లా సలాహ్ గాజాలోని కేథలిక్ హోలీచర్చినుంచి వచ్చిన ఆమె మాట్లాడుతూ అన్ని క్రైస్తవ వేడుకలను రద్దుచేసినట్లు తెలిపారు. ట్యాంకులు, బాంబులు, తుపాకులమోతమధ్య మా చర్చిగంటలను ఎలా మోగించగలమని, ఎలా వేడుకలు నిర్వహించుకోగలమని ఆమె ప్రశ్నించారు. ఎవరికీ సంతోషం లేదని, క్రిస్మస్ ట్రీలు లేవని, ఎలాంటి అలంకరణలు లేవని, ఫ్యామిలీ డిన్నర్‌లు ఎకనకడా లేవని ఆమె వాపోయింది.

## హమాస్ సొరంగంలో బందీల మృతదేహాలు

**జెరూసలెం, డిసెంబరు 25:** హమాస్ చెరలో ఉన్న మరో ఐదుగురు బందీలు ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలను హమాస్‌కు చెందిన సొరంగంలో గుర్తించినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. హమాస్ చెరలో ఉన్న బందీలను విడిపించేందుకు ఇజ్రయెల్ తీవ్రంగా యత్నిస్తోంది. హమాస్ ఉగ్రవాదులే లక్ష్యంగా ఐడిఎఫ్ దళాలు దాడులను తీవ్రతరం చేశాయి. ఈ క్రమంలోనే హమాస్‌కు చెందిన ఒక సొరంగంలో ఐదుగురు బందీల మృతదేహాలను ఇజ్రాయెల్ రక్షణ దళాలు గుర్తించాయి. వీరికి ఇజ్రాయెల్ సైన్యం నివాళులర్పించింది. మృతదేహాలను ఇజ్రాయెల్‌కు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

కాగా ఈ సొరంగానికి సంబంధించిన విడియోను కూడా సైన్యం ఎక్స్‌లోపోస్టుచేసింది. ఇటీవల గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న దాడుల్లో శత్రువులుగా పొరబడి ఇజ్రాయెల్ సైన్యం ముగ్గురు బందీలనుకాల్చేసిన విషయంవిదితమే. ఇది తమకు అంతులేని విషాదమంటూ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

## షాపులన్నీ కన్నడ భాషలో బోర్డులు పెట్టాల్సిందే

### బెంగళూరు చీఫ్ కమిషనర్ ఉత్తర్వులు

**బెంగళూరు, డిసెంబరు 25:** బెంగళూరు మహానగరంలోని అన్ని షాపులు కూడా వారి బోర్డుల్లో కనీసం 60శాతం కన్నడభాషలో ఉండాలని మున్సిపల్ కార్పొరేషన్ ఆదేశాలు జారీచేసింది. హిందీ వర్సస్ కన్నడ వివాదం చెలరేగుతున్న నేపథ్యంలో బెంగళూరు కార్పొరేషన్ షాపర్లకు ఈ ఆదేశాలు జారీచేసింది. బృహత్ బెంగళూరు మహానగర పాలికే కమిషనర్ తుషార్ గిరినాథ్ ఈమేరకు సోమవారం అందరికీ ఉతనతర్వులు జారీచేస్తూ ఆదేశాలు పాటించనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కన్నడ రక్షా వేదికసంస్థ కార్యక్రమంలోప్రసంగిస్తూ కన్నడ భాషపైఎంతో ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. నగరంలో 1400 కిలోమీటర్లమేర ప్రధాన రోడ్లు, ఉప మార్గాలు ఉన్నాయని, అన్నింటిలోను వాణిజ్య కార్యకలాపాల షాపులు ఉన్నాయని, వీటిని జోన్ల వారీగా సర్వేచేసామని తెలిపారు. సర్వే తర్వాత వారికి నోటీసులు జారీచేసామని, 60 శాతం కన్నడభాషలో బోర్డులుండాలని చెప్పామన్నారు. వారికి వచ్చేఏడాది ఫిబ్రవరి 28వరకూ గడువు ఇచ్చామని, కన్నడ భాషలోనే నేమ్‌ప్లేట్‌లు ఉండాలని, అలా చేసిన తర్వాత వాటిఫోటోలతో నివేదికలను సంబంధిత జోనల్ కమిషనర్లకు పంపించాలనిసూచించారు. గడువు తేదీ తర్వాత వాటి లైసెన్సులు సస్పెండ్‌చేయడం జరుగుతుందని లేదా పూర్తిగా రద్దు అయినా చేస్తామనిచీఫ్ కమిషనర్ చెప్పారు. కర్ణాటకలో కొన్ని షాప్‌ల సైన్‌బోర్డులు కొన్ని కన్నడ భాషలోను మరికొన్ని హిందీ, ఇంగ్లీషు భాషల్లో ఉన్నాయి. షాప్‌కీపర్లు ప్రస్తుత ఉత్తర్వులను పెద్దగా పట్టించుకోవడంలేదు ఎందుకంటే అందరూ మూడుభాషల్లో నేమ్‌ప్లేట్లు పెడుతున్నందున ఇబ్బంది ఏముంటుందని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రిగా సిద్ధరామయ్య పగ్గాలుచేపట్టినప్పటినుంచి కూడా రాష్ట్రంలో ఎవ్వరైనా సరే కన్నడ భాషను నేర్చుకోవాలని, మనందరం కన్నడిగులమని, ఈప్రాంతంలో విభిన్న భాషలు మాట్లాడేవారంతా కూడా ఉన్నారని, వారంతాకూడా కన్నడ భాషను నేర్చుకోవాల్సిందేనని అన్నారు. తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఉత్తరప్రదేశ్‌లలో స్థానిక భాషను నేర్చుకోకుండా అక్కడ మనుగడ కష్టంగా మారుతోంది. అయితే కన్నడ నాడులో మాత్రం కన్నడ మాట్లాడలేకపోయినా మనగలుగుతున్నారని అన్నారు. మన భాషను ఇతరులకు నేర్పడం కంటే వారిభాషలను ముందు మనం నేర్చుకుంటున్నామన్నారు. అంతకు ముందు కూడా సిద్ధరామయ్య తన హయాంలో కన్నడాభాషను విరివిగా ఉపయోగించాలనికోరారు. అంతేకాకఉండా బెంగళూరులోని మెట్రో స్టేషన్లలో హిందీపేర్లను టేపులు వేసి కప్పిన ఆందోళన కూడా తెలిసిందే.

## పట్టాలు తప్పిన అజ్మీర్ సీల్డా ఎక్స్‌ప్రెస్

**అజ్మీర్(రాజస్థాన్), డిసెంబరు 25:** రాష్ట్రంలోని అజ్మీర్‌జంక్షన్‌లో అజ్మీర్ సీల్డా ఎక్స్‌ప్రెస్‌లోని నాలుగు కోచ్‌లు ఈ ఉదయం 7.50 గంటలకు మదార్ రైల్వే యార్డ్ వద్దసేఫ్టీబ్రేక్‌లను వదులుతున్నపుడు బోల్ ఓవర్ కారణంగా పట్టాలు తప్పింది. రైల్వే అధికారులు, డిఆర్‌ఎం స్పాట్‌కు చేరుకుని నాలుగు కోచ్‌లను మళ్లీ పట్టాలపైకి తెచ్చే ఏర్పాట్లు ముమ్మరంచేసారు. ఎలాంటిప్రాణనష్టం జరగలేదని సిపిఆర్ఒ కెప్టెన్ శశికిరణ్‌చెప్పారు. రైళ్ల రాకపోకలకు కూడా అంతరాయం కలగలేదన్నారు. రెండోలైను గుండా రైళ్లు వెళుతున్నాయని చెప్పారు. నిర్వహణ నిమిత్తం రైలు మదార్‌యార్‌నడకు వెళుతుండగా 12988 అనే నెంబరుగల రైలు పట్టాలు తప్పిందని సమాచారం వచ్చిందన్నారు. కాగా ఇదేనెలలో ముంబయికి 100 కిలోమీటర్ల దూరంలో ఉనన కసారా సెంట్రల్‌రైల్వే నెట్‌వర్క్‌లోని టిజిఆర్-3 స్టేషన్‌మధ్య 24వ తేదీన గూడ్స్‌రైలులోని ఏడు లోడ్ అయిన వ్యాగన్లు పట్టాలు తప్పాయి.

అంతకుముందు కూడా బాంద్రా టెర్మినస్ జోధ్‌పూర్ సూర్యనగరిఎక్స్‌ప్రెస్‌పట్టాలు తప్పింది. జోధ్‌పూర్ డివిజన్‌లోని రాజ్‌కియావాస్ బొమద్రా సెక్షన్‌మధ్య పట్టాలు తప్పింది.ఎక్స్‌ప్రెస్ రైలు పట్టాలు తప్పడంతో 11 కోచ్‌లు దెబ్బతి న్నాయి. జోధ్‌పూర్ డిజవిన్‌లోని రాజ్‌కియావాస్ బొమద్ర సెక్షన్‌మధ్య ఈ ఘటన జరిగింది.

# క్రిస్మస్ రోజు బ్రిటన్ రాజ కుటుంబీకుల భోజనం ఇదే!



**శాండ్రింగ్‌హామ్, డిసెంబరు 25:** క్రిస్మస్ రోజు బ్రిటన్ రాజకుటుంబం విందు వినోదాలతో చాలా ఖరీదైన వంటకాలను ఆరగిస్తారని చాలా మంది అనుకుంటుంటారు. కానీ అది నిజం కాదని మాజీ చెఫ్ డారెన్ మెక్‌గ్రాడీ తెలిపారు. బ్రిటన్‌లోని సామాన్యుల ఇళ్లలో పండుగ రోజు ఏ వంటలైతే ఉంటాయో అవే రాజకుటుంబీకులూ స్వీకరిస్తారని తెలిపారు. ఈ విషయంలో వాళ్లు చాలా సంప్రదాయంగా వ్యవహరిస్తారని వివరించారు. 1980, 1990లలో శాండ్రింగ్‌హామ్‌లో క్రిస్మస్ వేడుకల్లో రాజకుటుంబీకులకు డారెన్ మెక్‌గ్రాడీ స్వయంగా వంట చేసి వడ్డించేవారు. ఇటీవల ఆయన 'ఒకే' అనే మ్యాగజైన్‌తో మాట్లాడుతూ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. అవి ఆయన మాటల్లోనే..

క్రిస్మస్ ముందురోజు రాజకుటుంబీకులంతా శాండ్రింగ్‌హామ్‌కు చేరుకోవడంతో వేడుకలు ప్రారంభమవుతాయి. ఆ రోజు మధ్యాహ్నం తేనీరు, రుచికరమైన శాండివిచ్‌లు, కేక్‌లతో విందు భోజనాలు ప్రారంభమవుతాయి. తర్వాత కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయ పలకరింపులుంటాయి. రాత్రి భోజనంలో చేపల వంటకాలు, సలాడ్, శాండ్రింగ్‌హామ్ ఎస్టేట్‌లో పెంచిన లేడి మాంసం వంటివి వడించేవాళ్లం. డెజర్ట్ కింద 'టార్టే టాటిన్' లేదా రాణి ఎలిజబెత్-11కు అత్యంత ఇష్టమైన 'చాకొలెట్ పర్ఫెక్షన్ పై' ఉండేవి. డ్రింక్స్ విషయంలోనూ రాయల్ ఫ్యామిలీ చాలా సంప్రదాయంగా ఉండేది. సాయంత్రం 'జిన్', 'డుబోనెట్'తో డ్రింక్స్ ప్రారంభిస్తారు. రాయల్ సెల్లార్‌లోని సైనికుడొకరు రాత్రి భోజన సమయంలో షాంపైన్, ఫైన్ వైన్స్ సర్వ్ చేసేవారు. భోజన సమయంలో కుటుంబీకులంతా కొన్ని నియమాలను కచ్చితంగా ఆచరించేవారు. రాణి వచ్చే వరకు ఎవరూ కూర్చునేవారు కాదు. అలాగే ఆమె తినడం ప్రారంభించేవరకు మిగతా ఎవరూ భోజనాన్ని స్వీకరించేవారు కాదు. వీటిలో చాలా నియమాలు ప్రస్తుత రాజు ఛార్లెస్-111 హయాంలోనూ కొనసాగుతాయని అనుకుంటున్నా. తర్వాత అదే రోజు రాత్రి నేను సాఫ్ట్ డిస్కోకు డిజెగానూ వ్యవహరించేవాణ్ని. రాత్రి ఒంటిగంట వరకు అది కొనసాగేది. ఒకసారి ఈ డిస్కో వేడుకకు ప్రిన్సెస్ దయానా కూడా వచ్చారు. క్రిస్మస్ రోజు ఉదయం అల్పాహారంతో భోజనాలు ప్రారంభమయ్యేవి. రాజకుటుంబంలోని మహిళలంతా వాళ్ల పడక గదుల్లోనే తర్వాతి కార్యక్రమాలకు సిద్ధమవుతూ అల్పాహారాన్ని స్వీకరించేందరు. మధ్యాహ్నం సరిగ్గా 1:15 గంటలకు భోజనానికి కూర్చునేవారు. స్థానికంగా నోర్ఫోక్ ప్రాంతంలో పెంచిన టర్కీ కోళ్లతో చేసిన వంటకం ఇందులో ప్రధాన ఆకర్షణ.

రాణి ఎలిజబెత్-11కు వడ్డించే వంటకాల్లో అల్లం ఉపయోగించేవాళ్లం కాదు. అలాగే ఘాటుగా ఉండే ఉల్లిని కూడా వాడేవాళ్లం కాదు. ప్రజలతో మాట్లాడేటప్పుడు ఎలాంటి వాసన రావొద్దని ఆమె ఉల్లికి దూరంగా ఉండేవారు. ఉదయం ఆరు గంటల నుంచి మధ్యాహ్నం 2:30 వరకు వంట చేసేవాళ్లం. తర్వాత రాణి ప్రసంగానికి హాజరయ్యేవాళ్లం. ప్రస్తుత రాజు ఛార్లెస్-111 కూడా ఈ సంప్రదాయాలన్నింటినీ కొనసాగిస్తారని అనుకుంటున్నా. ముఖ్యంగా సేంద్రియ ఆహారాన్ని ఆయనెక్కువగా ఇష్టపడతారు. పైగా దిగుమతి చేసుకున్న వాటి కంటే స్థానిక వస్తువులు, సరుకులు, కూరగాయలనే ఉపయోగించాలని ఆయన చెబుతుంటారు.

అయితే రాయల్ కుటుంబంలో ఇప్పుడు కొంతమంది తమ వ్యక్తిగత ఆహార అలవాట్లకు అనుగుణంగా వంటి చేయించుకుంటున్నారు. కానీ నేను పనిచేసిన సమయంలో అలా ప్రత్యేకమైన నియమాలేమీ ఉండేవి కాదు. క్రిస్మస్ రోజు రాణి సమక్షంలో ఏది వడ్డిస్తే అందరూ అది తినాల్సిందే. ఒకవేళ నచ్చకపోతే మానేయడం తప్ప నచ్చిన వంటకం వడ్డించడం అనే సంప్రదాయం ఉండేది కాదు. క్రిస్మస్ రోజు రాత్రి ఏదైనా స్వీట్‌తో విందు భోజనాలు ముగిసేవి.

## దేశంలో కరోనా తాజాకేసులు - 628

### మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్25:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 628 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఒకరు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,09,248కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,71,860మంది కోలుకోగా 4054మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,334కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి (రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,72,135కి చేరగా,80,23,418మంది వరకు కోలుకున్నారు.1,48,564 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,13,721కి చేరింది.అందులో 68,38,529 మంది కోలుకున్నారు. 72,064 మంది మరణించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# భోగాపురం కల్వర్టులో పడి అనుమానాస్పదంగా వ్యక్తి మృతి



ప్రభాతవార్త–ఏలూరు : అనుమానాస్పద స్థితిలో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన పోతునూరు గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించి దెందులూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు నగరంలోని పెన్షన్ లైన్ ప్రాంతానికి చెందిన షేక్ అబ్దుల్లా (28 సంవత్సరాలు) అనే వ్యక్తి తాడేపల్లిగూడెంలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. ఈ తరుణంలో అబ్దుల్లా ఆదివారం రాత్రి తన స్నేహితులతో కలిసి దెందులూరు మండలం పోతునూరులో మద్యం సేవించి భోగాపురం సమీపంలోని కల్వర్టు వద్ద అనుమానస్పదంగా మృతి చెంది ఉన్నాడు. ఏలూరుకు చెందిన అబ్దుల్ గుండుగోలను గ్రామం శివారులోని భోగాపురానికి చెందిన మౌనిక అనే మహిళను ఐదు సంవత్సరాల క్రితం కులాంతర వివాహం చేసుకున్నాడు. ఆదివారం తాడేపల్లిగూడెం నుండి భోగాపురం గ్రామంలోని అత్తగారింటికి వచ్చిన మౌనిక, మృతుడు అబ్దుల్లా స్నేహితులతో కలిసి ఆదివారం పూటుగా మద్యం సేవించాడని చెబుతున్నారు. అయితే సోమవారం ఉదయం భోగాపురం శివారులోని కల్వర్టులో అనుమానాస్పదస్థితిలో మృతి చెంది ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన పోలీసులు సంఘటన స్థానిక చేరుకొని మృతిక గల కారణాలను విచారించారు. ఇదిలా ఉండగా అబ్దుల్లా తండ్రి సలీం



మాత్రం నా కొడుకు మృతిలో అనుమానాలు ఉన్నాయని విచారణ చేయాలని పోలీసులు ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు తో పాటు ద్విచక్ర వాహనం కూడా కల్వర్టులో పడిపోయి ఉండటం పలు అనుమానాలకు తావిస్తోంది. నిజంగా మృతుడు మద్యం మత్తులో కల్వర్టులో పడి మృతి చెందాడ లేదంటే ఎవరైనా హత్య చేశారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## శ్రీవారి నిత్య అన్నదాన పథకానికి 2లక్షలు విరాళం


ద్వారకాతిరుమల ప్రభాతవార్త : శ్రీ ఓకుళ మాత నిత్యాన్నదాన పథకానికి వివిధ ప్రాంతాలకు చెందిన ఇద్దరు దాతలు విజయవాడకు చెందిన శ్రీ అప్ప రాజు వెంకట శేష కామేష్ 1 లక్ష 1116 రూపాయలు విరాళాన్ని, ఏలూరు కు చెందిన రామశ్యామల వెంకట శివ నారాయణ కుటుంబ సభ్యులు ఒక లక్ష విరాళాన్ని ఆలయం ఆఫీసు వద్ద సిబ్బందికి అందజేశారు.కుటుంబ సమేతంగా విచ్చేసిన వారికి ఆలయ ఏ ఈ ఓ మెట్టుపల్లి దుర్గారావు, సూపర్డెంట్ రమణ రాజు స్వామి వారి ప్రసాదాలను బాండ్ పత్రాలను అందజేసి స్వామివారి ప్రత్యేక



దర్శన భాగ్యాన్ని ఏర్పాటు చేసి వారికి అభినందనలు తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల్లో మంత్రి కారుమూరి

అత్తిలి – డిసెంబర్ 25( ప్రభాత వార్త ) : తణుకు పట్టణంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు పాల్గొన్నారు. పలు చర్చి లలో కేక్ ను కోసి క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు . చర్చి ఫాదర్ లు ప్రార్థనలు చేసారు. పట్టణ వైసీపీ అధ్యక్షుడు మంగెన సూర్య , మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీ వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

చాట్రాయి, డిసెంబర్ 25, ప్రభాతవార్త : క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని క్రైస్తవ సోదరులు ఏసుప్రభువును కొలుస్తూ భక్తిశ్రద్ధలతో పండుగ ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన చాట్రాయి ఆర్సీఎం చర్చిలో ఆదివారం రాత్రి నుండే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం క్రిస్టమస్ పండుగ కావటంతో మండలంలో ప్రతి గ్రామంలో ఉన్న చర్చిలలో క్రైస్తవులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులతో కిటకిటలాడాయి. పోలవరం లోని సెయింట్ జోన్ సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించగా వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. చనుబండ, ఆరుగొలను పేట జనార్ధరవరం



తుమ్మగూడెం తదితర గ్రామాల్లో కూడా క్రిస్టమస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు






నరసాపురం పట్టణం 'ఏ ' క్లాస్ పేరిష్ శతవార్షిక క్రీస్తు లూథరన్ దేవాలయంలో సంధ్యా క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు.. ప్రభాతవార్త నరసాపురం

## శ్రీకృష్ణ భగవాన్ ఆలయంలో గొబ్బిళ్లు సంబరాలు

భీమవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త : ధనుర్మాసం సందర్భంగా గునుపూడి బంట్రోతు వారి వీధిలోని శ్రీకృష్ణ భగవాన్ స్వామివారి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చిన్నారులచే గొబ్బిళ్లు సంబరాలను నిర్వహించారు. మన సంస్కృతి సాంప్రదాయాలలో పండుగలు ప్రధాన భాగమని పండుగ విశిష్టతను నేటి చిన్నారులకు తెలియజేయాలనే ప్రతివారం శ్రీకృష్ణ భగవాన్ స్వామివారి ఆలయంలో గొబ్బిళ్లు సంబరాలను నిర్వహిస్తున్నామని అన్నారు. చిన్నారులు కామిరెడ్డి హర్షినీ దేవి, యలకల మేఘన, మధిర అమృత వల్లి, అమ్మటి నాగ మూనీశ్వరి, జై నాగ సాయిచే ఆలయ అర్చకులు కొమ్ము శ్రీనివాస్ గొబిళ్లు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. అరసవల్లి ఈశ్వరమ్మ వీరవెంకట ఆచారి



చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అరసవల్లి సుబ్రమణ్యం సౌజన్యంతో చిన్నారులకు చిరు కానుకలు అందజేశారు.

## ఘనంగా మాజీ ప్రధాని వాజపేయ్ జయంతి

భీమవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త : భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి 99 వ జయంతి పురస్కరించుకొని భీమవరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పలు శక్తి కేంద్రాలలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కాగిత సురేంద్ర, సీనియర్ నాయకులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, వాబిలిశెట్టి ప్రసాదరావు, షేక్ మొహిద్దిన్, అరసవల్లి మణికంత వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గ కన్వీనర్ సురేంద్ర మాట్లాడుతూ భారతదేశ గర్వించదగ్గ గొప్ప విలక్షణమైన వ్యక్తిత్వం గల అటల్ బిహారీ వాజ్పేయి గారు మూడు సార్లు ప్రధానిగా, 98లో అనుపరీక్ష విజయవంతం చేయడంలో, 1999లో కార్గిల్ యుద్ధంలో భారతదేశ గెలుపును ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయంగా, హైవేలు నిర్మాణం దగ్గర నుంచి భారతదేశం



నిలిచిపోయే విధంగా చేయడంలో వాజ్పేయి గారి కృషి, 99 వ జయంతి సందర్భంగా ఆయనకి ఘన నివాళు లర్పిస్తున్నాను.

## లక్ష తమలపాకులతో దాసాంజనేయునికి అలంకరణ

భీమవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త : భీమవరం శ్రీమారుతి టాకీస్ సెంటర్ లోని శ్రీదాసాంజనేయ స్వామివారి దేవస్థానంలో శ్రీహనుమద్వ్రత వార్షిక మహోత్సవాలలో భాగంగా లక్ష తమలపాకులతో ప్రత్యేక అలంకరణ చేశారు. ఆలయ ఈవో గొట్టుముక్కల నాగ సీతారామరాజు పర్యవేక్షణలో ఆలయ అర్చకులు ఘంటసాల భాస్కర శర్మ స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం 1300 అరటిపళ్ళతో, లక్ష తమలపాకులతో ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## వాజ్ పేయి జీవితం ఆదర్శంగా తీసుకోవాలి

ఆగిరిపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త.: అటల్ బిహారీ వాజ్పేయి మదన్మోహన్ మాలవ్య జన్మదినోత్సవ సందర్భంగా సోమవారం స్థానిక సంస్కృత వేద పాఠశాలలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కే రంగారావు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. వాజ్పాయి మాళవియ జీవిత విశేషాలు తెలియజేసి ప్రేరణ పొందవలసిందిగా విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సూరి శర్మ కమిటీ సభ్యులు పార్థసారథి మండల బిజెపి అధ్యక్షులు ఉపాధ్యక్షులు వెంకట సత్యనారాయణ కోశాధికారి శ్రీనివాసరావు వైద్యులు మల్యం లక్ష్మీనారాయణ ప్రమీల నాగరాజు తదితరులు పాల్గొన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నిరాశ పరిచిన కొబ్బరి ధర

- ఏడాది పొడవునా నాలుగు ఐదే
- పెరిగిన చీడపీడలు
- ఎర్ర నల్లితో ఎండి పోతున్న కొబ్బరి



ప్రభాతవార్త.... ఏలూరు, పశ్చిమ : కొబ్బరి ధర ఈ ఏడాది పొడవునా నిరాశ పరిచింది. వరి ఆక్వా తర్వాత ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి రైతులకు గిట్టుబాటు కాలేదు. 2021 22 లో ఉన్న ధర కూడా ఈ ఏడాది పలకలేదు. రైతు వద్ద వ్యాపారస్తులు నాలుగు రూపాయలకు ఐదు రూపాయలు దాటి కాయ కొనడం అనేది లేదు. పైగా గతంలో 45 రోజులకు ఒకసారి తప్పితే 60 రోజులకు కొబ్బరి దింపు తీసేవారు. ఎగుమతి రంగంలో ప్రోత్సాహకాలు లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుండి ఆర్డర్లు రాక కంపెనీలు బిల్లులు చెల్లించకపోవడంతో కొబ్బరి వ్యాపారస్తులు 80 90 రోజులకు గాని దింపు తీయడం లేదు. పశ్చిమ లో ఐదారు మండలల్లో కొబ్బరి సాగు విస్తారంగా ఉంది. రొయ్యల చెరువులు చాపల చెరువులు పెరిగాక రియల్ ఎస్టేట్ వ్యాపారం పుంజుకున్నాక వేలాది చెట్లను ఉమ్మడి పశ్చిమ లో నరికి వేశారు. అయినా కొబ్బరి ధరలో కదలిక లేదు. వ్యాపారస్తులు కూడా కొబ్బరిని ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసి బిల్లులు రాక గగ్గోలు పెడుతున్నారు. కేరళ తమిళనాడు కర్ణాటక గుజరాత్ రాష్ట్రాల్లో కొబ్బరి సాగు విస్తారంగా పెరిగింది. దీంతో ఆంధ్ర తెలంగాణ నుంచి వెళుతున్న కొబ్బరికాయకు డిమాండ్ లేకుండా పోయింది. వేసవిలో కొబ్బరి బొండాలు కొన్న ధరతో పోలిస్తే కొబ్బరికాయ ధర 25 శాతం కూడా ఉండడం లేదు. ధరతో పాటు ఏడాది తీవ్ర వర్షాభావం వల్ల ఎర్ర నల్లి తెగులు కూడా విపరీతంగా పెరిగింది. దీంతో పచ్చటి కొబ్బరి ఆకులు ఎండిపోయి కొబ్బరికాయ చిన్న సైజు గా మారిపోయింది. ఈ తరహా కొబ్బరికాయలు మూడు కాయలు ఒక కాయ కింద వ్యాపారు లు కొంటున్నారు. అంటే సగటున కొబ్బరికాయ చిన్న సైజు రూపాయిన్నర కూడా పడడం లేదు. ఎగుమతి లేక ధర పడిపోయి తెగుళ్ల తగ్గకా రైతులు విలవిలలాడుతున్నారు. నమ్ముకున్న కొబ్బరి చెట్టు కూడా రైతును వమ్ము చేసింది .





## భీమవరం లో నేడు "ఆడుదాం ఆంధ్ర "మారాధాన్

భీమవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త : భీమవరం అల్లూరి సీతారామరాజు విగ్రహం నుండి అంబేద్కర్ చౌక్ వరకు నేడు ( డిసెంబర్ 26న) "ఆడుదాం ఆంధ్రా" మారథాన్ నిర్వహించనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా విన్నూతన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం లిఆడుదాం ఆంధ్రాలి పేరిట ఆటల పోటీలను ఈనెల 26 నుండి 47 రోజులపాటు జరిపేందుకు వేడుకలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్రీడలు ద్వారా మంచి ఆరోగ్యం, శరీర దృఢత్వానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లోనూ ఈ క్రీడల ద్వారా పేద ప్రజల్లో ఉన్న క్రీడా స్ఫూర్తిని రగిలించి ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడం లక్ష్యంగా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఈ క్రీడలను నిర్వహించేందుకు పంచాయతీరాజ్ శాఖ, మున్సిపాలిటీలు, విద్యాశాఖ, స్పోర్ట్స్ అథారిటీస్ నాలుగు శాఖలను కలిపి సమన్వయం పరిచినట్లు తెలిపారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మంగళవారం ఉదయం 7.00 గంటలకు మారథాన్ నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ఈ మారథాన్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, తదితరులు పాల్గొననున్నట్లు తెలిపారు. మారథాన్ అనంతరం లూథరన్ గ్రౌండ్స్ నందు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉత్సాహవంతులు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆడుదాం..ఆంధ్ర అవగాహన మారథాన్ విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



## వైభవంగా హరినామ యజ్ఞం- ఆ జన్మంత హరినామ దీక్ష తీసుకున్న భక్తులు



ఆగిరిపల్లి డిసెంబర్ 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని అడ్డరోడ్డు గొల్లగూడెం లో వేదాంత సైన్స్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానములో హరినామ యజ్ఞము అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ అజ్ఞ సమయంలో సుమారు 15 మంది భక్తులు జీవిత కాలం హరినామ దీక్ష తీసుకొనటం ఇన్ జరిగింది. ఈ సందర్భంగా వారు కృష్ణ చైతన్య లలో కొనసాగుతామని యజ్ఞ సాక్షిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం భక్తి వేదాంత ట్రస్ట్ చైర్మన్ భక్త స్వరూప గజపతి స్వామి ప్రెసిడెంట్ భక్తి గజేంద్ర స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రెసిడెంట్ కృష్ణ విశ్వదాస్ రుత్వికులు పీతాంబర కృష్ణ దాస్ ముకుంద దాస్ వేణు మాధవ దాస్ శ్రీనివాసాచారి ఝాన్సీ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## యావత్తు ప్రపంచంలోనే క్రిస్మస్ పెద్ద పండగ - ఎమ్మెల్యే రామానాయుడు



నరసాపురం ప్రభాతవార్త : క్రిస్మస్ యావత్ ప్రపంచంలోనే పెద్ద పండగని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని పాలకొల్లు మండలం ఆగర్రు చర్చి లో జరిగిన ఆరాధన ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏసుక్రీస్తు బోధనలను భూమ్మీద పుట్టిన ప్రతి మనిషి ఆచరించి అనుసరిస్తే సుఖ సంతోషాలతో ఆనందంగా ఆరోగ్యంగా మెలుగుతారని ఎమ్మెల్యే రామానాయుడు తెలిపారు. నేడు సమాజంలో స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలైనా నాణ్యమైన విద్య వైద్యం అందడం లేదన్నారు. స్వాతంత్రయానికి ముందే క్రిస్టియన్ మిషనరీ సంస్థలు విద్యా వైద్యం వంటి నాణ్యమైన సేవలను అందించాయన్నారు. తాను స్వగ్రామమైన ఆగర్తిపాలెంలో లూధరన్ పాఠశాలల్లోనే చదివానని తెలిపారు. బైబిల్ లోని ఒక వాక్యం వినిపిస్తూ ప్రతి పేజీ ప్రతి వాక్యం మన ఇబ్బందులు, సమస్యలు కష్టాలు తొలగిపోయేలా సేవా తత్పరతను పెంపొందిస్తాయన్నారు. అందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈనెల 29వ తేదీన ఆయన కార్యాలయం వద్ద జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనాలని ఎమ్మెల్యే రామానాయుడు కోరారు. ముందుగా చర్చి సౌండ్ బాక్స్ ను ఆయన ప్రారంభించారు.



## ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ జన్మదిన వేడుకలు



పెనుమంట్ర, డిసెంబర్-25, ప్రభాతవార్త: మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి వేడుకలు ఆచంట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ నాయకులలో అగ్రగణ్యులు వాజ్ పేయి అని అన్నారు. ఆయన పాలనా కాలంలో పేదలకోసం అంత్యోదయ అన్న యోజన పథకం ,స్వర్ణచతుర్భుజి రహదారుల నిర్మాణం, గ్రామీణ సడక్ యోజన లాంటి అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కె.హెచ్. ప్రసాద్ రెడ్డి, కో కన్వీనర్ కొత్త భాస్కర నాగ భూషణం, ఆచంట,పెనుగొండ మండల అధ్యక్షులు ముచ్చర్ల నాగ సుబ్బారావు, దొడ్డిపట్ల నాగూర్, నేదునూరి శ్రీనుబాబు, హరి శివరామక్రిష్ణ, కాజ సర్వేశ్వరరావు, నేలపూడి ఏసురత్నం, అందే బసవ గణపతి, గుబ్బల బేబి, మారుతీ కృష్ణ, పొదల సుమన్, రామకృష్ణ, సుందరరావు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి



పెనుమంట్ర, డిసెంబర్-25, ప్రభాతవార్త: పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణం తగ్గించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ ఆచంట నియోజకవర్గ కార్యకర్తలు ఆచంట కచేరీ సె%శీ%టర్ లో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొవ్వూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని విమర్శించారు. సామాన్య ప్రజలు విద్యుత్ చార్జీలు చెల్లించలేక అల్లాడుతుంటే సర్ చార్జీలు, సుంకాలు, రుసుములు అంటూ పరోక్షంగా అనేక రకాల చార్జీలు బిల్లులో కలిపి తడిపి మొదలవుతుందని అన్నారు. ఇవన్నీ కలిపి సామాన్య, మధ్యతరగతి ప్రజల కు కరెంటు బిల్లు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు విద్యుత్ చార్జీల విషయం లో వైసిపి ప్రభుత్వం పునరాలోచించి పేద, మధ్యతరగతి ప్రజల కు కరెంటు బిల్లుల కష్టాలు తొలగించాలని లేదంటే వచ్చే ఎన్నికల లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కె. హెచ్. ప్రసాద్ రెడ్డి, ఆచంట మండల బిజెపి అధ్యక్షులు ముచ్చర్ల నాగ సుబ్బారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ కొత్త భాస్కర నాగ భూషణం , పెనుగొండ మండల అధ్యక్షులు దొడ్డిపట్ల నాగూర్, ఆచంట, పెనుమంట్ర ప్రధాన కార్యదర్శులు నేదునూరి శ్రీనుబాబు, మారుతీ కృష్ణ, హరిశివరామక్రష్ణ, నేలపూడి ఏసురత్నం, కాజ సర్వేశ్వరరావు, రామిశెట్టి రామచంద్ర రావు, కలగ రామకృష్ణ, వేంద్ర కొండల రావు, ఆదిమూలం నాగేశ్వరరావు, గుబ్బల బేబి, పొదల సుమన్,అందే బసవ గణపతి, సుందరరావు, కొప్పిశెట్టి విజయ్ కుమార్ ఆరుమిల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెంలో వాజ్‌పేయి జయంతి వేడుకలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు మండల బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం పుట్లగట్లగూడెంలో రూరల్ పార్టీ అధ్యక్షుడు పారేపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా సీనియర్ నాయకులు అర్జుల మురళీకృష్ణ, కొల్లూరు సతీష్, కలకండ మోహన్, దాసరి బోస్, సాయిసింగ్ తివారీ పాల్గొన్నారు. తొలుత వాజ్‌పేయి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలు, బీజేపీ పార్టీ అభివృద్ధికి చేసిన కృషిని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బాదరాల వెంకటేశ్వరరావు, పేరాబత్తుల వెంకట్రావు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ మనసు కరగాలని అంగన్‌వాడీ వర్కర్లు ప్రార్థనలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలో తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె సోమవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. సీఐటీయు ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం సమీపంలో జరుగుతున్న ఈ సమ్మె సందర్భంగా వర్కర్లందరూ టెంట్‌లోనే క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. మందార పూలు చెవిలో పెట్టుకుని నిరసన తెలిపారు. తమ బాధను ప్రార్థన రూపంలో సీఎం జగన్మోహన్‌రెడ్డికి అర్థమయ్యే విధంగా రోదనతో ఆయన మనసు కరగాలని వర్కర్లందరూ ప్రార్థన చేశారు. సీఐటీయు నాయకులు పసల సూర్యారావు అధ్యక్షతన జరిగిన సభలో నాయకురాలు షేక్ సుభాషిణి మాట్లాడుతూ అంగన్‌వాడీ వర్కర్లకు క్రిస్మస్ పండుగ లేకుండా సీఎం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చింతలపూడి ఎమ్మెల్యే ఎలీజా జోక్యం చేసుకుని, డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, మహిళా అయినా మహిళలకు మద్దతు ఇవ్వడం లేదని ఆరోపించారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు లక్ష్మీదేవి, కార్యదర్శి సత్యవేణి, జగదీశ్వరి, షకీలా, భాను, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆరుగొలనుపేటలో మరో మూడు వికెట్లు అవుట్

### - చిన్నం చెంతకు చేరిన ముగ్గురు నేతలు
### - ఇద్దరు వార్డు మెంబర్లు, విద్యా కమిటీ చైర్మన్



ఆరుగొలనుపేట(చాట్రాయి), డిసెంబర్ 25, ప్రభాతవార్త : చాట్రాయి మండలం,ఆరుగొలనుపేట గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇద్దరు వార్డు నెంబర్లు, విద్యా కమిటీ చైర్మన్ దంపతులు నూజివీడు మాజీ శాసనసభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య చెంతకు చేరారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు నూజివీడు నియోజకవర్గంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకుంటున్న రామకోటయ్యకు రోజురోజుకు బలం పెరుగుతోంది. ఆరుగొలనుపేటలో విద్యా కమిటీ చైర్మన్ పుచ్చకాయల శ్రీదేవి, భర్త చంద్రశేఖర్ రెడ్డి, మూడవ వార్డు నెంబర్ పుచ్చకాయల సుధాకర్ రెడ్డి, 9వ వార్డు నెంబరు చాట్రాయి మండల ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు కొమ్ము ప్రసాద్ లు సోమవారం రామకోటయ్య సమక్షంలో మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా రామకోటయ్య మాట్లాడుతూ తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేందుకు రంగంలో దిగానని మద్దతు ప్రకటించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. నూజివీడు నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడపాలని ఆలోచనతోనే పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు ఆయన ప్రకటించారు. ప్రజలు మద్దతు ఉంటే గెలుపు సునాయసమని సంక్రాంతి పండుగను తర్వాత నుండి రాజకీయ కార్యకలాపాలు ముమ్మరంగా సాగుతాయని మీరందరూ అండగా నిలవాలని ఆయన కోరారు. దీనిపై స్పందించిన చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పూర్తి మద్దతు ఇస్తున్నామని మీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆరుగొనలపేటలోని చర్చి లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అక్కడ కూడా చాలామంది ప్రజలు బయటకు వచ్చి రామకోటయ్యకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాట్రాయి మాజీ సర్పంచ్ కోట జోషి, గోళ్ళ సురేష్, దారా సుందరం,అంబోజు పెద్ద సీతయ్య, తిరువీధి ఏసుబాబు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఐక్య వేదిక ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



అత్తిలి - డిసెంబర్ 25( ప్రభాత వార్త ):కుల మతాలకి, పార్టీలకి అతీతంగా స్థానిక రాష్ట్రపతి రోడ్, బాయ్స్ హై స్కూల్ ఎదురుగా, వల్లూరి వారి వీధిలో సామాజిక ఐక్య వేదిక 16వ వార్షికోత్సవ క్రిస్తుమస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, మంత్రి కారుమురి వెంకట నాగేశ్వరరావు తనయులు కారుమూరి సునీల్ కుమార్ పాల్గొన్నారు. సామాజిక ఐక్యవేదిక గౌరవ అధ్యక్షులు న్యాయవాది.పొట్లసురేష్ , విశిష్ట అతిథులుగా వైయస్సార్ పార్టీ టౌన్ అధ్యక్షులు మంగిన సూర్య, వివిధ పార్టీ నేతలు పాల్గొన్నారు. టిడిపి మారుతి రావు, జనసేన అనుకూల రమేష్, కాంగ్రెస్ దిరిసిపో రామకృష్ణ, సీపీఎం ప్రతాప్, బీఎస్పీ లంక ప్రసాద్.సామాజిక ఐక్యవేదిక సభ్యులు పోట్ల రమేష్, వల్లూరి శ్రీరామ్, ఇర్ఫాన్, సాయిరాం పెయింట్స్ వారు, ముఖ్తర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలు చేస్తూ ముందుకు వెళుతున్న సామాజిక ఐక్యవేదిక మరిన్ని కార్యక్రమం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఐక్యవేదిక సభ్యులు వివిధ రాజకీయ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కారుమూరి పరామర్శ

అత్తిలి - డిసెంబర్ 25( ప్రభాత వార్త ):అత్తిలి మండలం కె సముద్రపుగట్టు గ్రామానికి చెందిన వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుంగా పద్మారావు సోదరుడు ప్రమాదంలో మృతి చెందగా రాష్ట్ర వ్యవహారాలు శాఖ మంత్రి కారుమూరి వెంకట



బుంగా రామకృష్ణ ఇటీవల జరిగిన రోడ్డు పౌరసరఫరాల, వినియోగదారుల నాగేశ్వరరావు మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ప్రభుత్వపరంగా అవసరమ్మెన సహాయాన్ని అందజేయగలమన్నారు. వైసీపీ నాయకులు ఊడిమూడి ప్రసాద్ , కంకటాల సతీష్, యాళ్ల రాజేష్ ,కముజు శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.


వార్త

**విలేకరులు కావలెను**

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## యజ్రాశాస్త్రీకి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు



జీలుగుమిల్లి-ప్రభాతవార్త : మండల కేంద్రం జీలుగుమిల్లిలో క్రిస్మస్ సందర్భంగా స్థానిక గ్రేస్ మందిర్ వ్యవస్థాపకులు, పాస్టర్ బి యజ్రాశాస్త్రిని జనసేన నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యజ్రాశాస్త్రికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మండల ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, పారాబత్తుల డేవిడ్ రాజు, దేవా లక్ష్మణరావు, అశోక్, గంగాధర్ రావు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించండి

### - ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన వాలంటీర్లు



చాట్రాయి, డిసెంబర్ 25, ప్రభాతవార్త: వార్డు వాలంటీర్లుగా పనిచేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలంటూ చాట్రాయి మండల వాలంటీర్లు నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావుకు వింత పత్రం అందజేశారు. వాలంటీర్లు కూడా అవుట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ ఉద్యోగులుగా గుర్తించాలని నెలసరి వేతనం 18000 ఇవ్వాలని వినతి పత్రం ద్వారా ఎమ్మెల్యేని వేడుకున్నారు. పని భారం ఎక్కువగా ఉన్నందున తమ శ్రమను గుర్తించి ప్రభుత్వం మాపై దయ చూపి ఉద్యోగ భద్రతతో పాటు వేతనం కూడా పెంచే విధంగా ముఖ్యమంత్రికివిన్నవించాలని కోరారు. ప్రభుత్వం దీనిపై స్పందించకుంటే ఈనెల 25 26 కార్యాలయాల వద్ద, 27 28 జిల్లా కార్యాలయం వద్ద సమ్మెకు దిగేందుకు సిద్ధమవుతున్నట్లు వినతి పత్రంలో పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ నుండి డిగ్రీ పీజీ చదివే వారు కూడా వాలంటీర్లుగా పని చేస్తున్నందున ప్రభుత్వం గుర్తించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఆరిమిల్లి



అత్తిలి - డిసెంబర్ 25( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకల్లో ఆరిమిల్లి పాల్గొన్నారు. నియోజకవర్గంలో ఉన్న చర్చలకు ఆరిమిల్లి రాధాకృష్ణ నాయకత్వంలో ఆయా గ్రామ నాయకులచే కేకులు పంపిణీ చేశారు. పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు హయాంలో క్రిస్మస్ కానుక ఉండేదని ఈ ప్రభుత్వం వచ్చాక క్రిస్మస్ కానుకను రద్దు చేశారని అన్నారు, మరలా నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వస్తుందని, అందరికీ మంచి రోజులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఉందుర్తి పాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



అత్తిలి - డిసెంబర్ 25( ప్రభాత వార్త ):ఉందుర్తి పాల్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో తణుకు చివర డంపింగ్ నివాసం ఉంటున్న వారి మధ్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కేక్ కటింగ్, కొత్త బట్టలు ఇవ్వడం, భోజన ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తొందరలోనే వారికి ఇళ్ల స్థలాలు వస్తాయని అదే విధంగా ఇల్లు కట్టి అందించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకొని ముందుకు సాగాలని అన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉందుర్తి ప్రసన్నకుమార్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త డాక్టర్ జేపీ ప్రసాద్ మాట్లాడుతూ పౌండేషన్ సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది కలిదిండి పద్మవతి, తమ్మయ్య నాయుడు, గాలికి ఆశ,ఉందుర్తి పాల్, ఉందుర్తి పద్మారావు,వార్నర్ పాల్, కారుమంచి పిన్స్,తదితరులు పాల్గొన్నారు.

## రాధాదేవి కుటుంబ సభ్యులను పర్శామరించిన రాష్ట్రప్రభుత్వ చిప్ విప్ ముదునూరి



మొగల్తూరు డిశంబర్ 25 ప్రభాతవార్త : మొగల్తూరు మండలం మొగల్తూరు కొట గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందిన శ్రీ కలిదిండిరాధదేవిగారి కుటుంబ సభ్యులను సోమవారం రాష్ట్ర ప్రభుత్వచీఫ్ విప్ నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు వైఎస్సార్కాంగ్రెస్పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి పర్యామరించారు

## ఇరుముళ్ళు కార్యక్రమంలో జనసేన నాయకులు




జీలుగుమిల్లి, డిసెంబర్-25, ప్రభాతవార్త: జీలుగుమిల్లిలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఇరుముళ్ళు కార్యక్రమానికి ఆలయ కమిటీ, గ్రామస్తుల ఆహ్వానం మేరకు జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్, మరియు పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి చిర్రి బాలరాజు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. సౌండ్ సిస్టానికి విరాళం: శ్రీ అభయాంజనేయ ఆలయానికి సౌండ్ సిస్టం కోసం రూ.50,000 రూపాయలు ఆలయ కమిటీ వారికి జనసేన నాయకులు చెక్ రూపంలో అందజేశారు. ఆలయానికి మా వంతు ప్రోత్సహం ఎప్పటికి ఉంటుందని గడ్డమడుగు రవికుమార్, ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ చిర్రి బాలరాజు తెలిపారు. పవిత్రమైన ఈ కార్యక్రమంలో అవకాశం కల్పించిన ఆలయ కమిటీకి, గ్రామస్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, జనసేన నాయకులు రాజకుమార్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా రామారావు జన్మదిన వేడుక



ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 25 : మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడ గంజి మాల రామారావు జన్మదిన వేడుకను గంజి మాల యువసేన యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొయ్యలగూడెం గ్రామ శివారు వద్ద ఉన్న రోటరీ క్లబ్ కల్పవృక్ష వృద్ధాశ్రమం లోని సభ్యులకు పుల్లా పల్లి రవి ,జెనీగే కిషోర్,యువ సేన వారు ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్లను, బ్రెడ్ ,పంపిణీ చేశారు .అనంతరం ఎంపీపీ తో ఆయన స్వగృహంలో కేక్ కటింగ్ చేయించారు. ఎంపీపీ రామారావు మాట్లాడుతూ నా జన్మదిన వేడుక రోజున వృద్ధులకు పండ్లు ఇవ్వడం ద్వారా నాకు ఎంతో సంతోషంగా ఉందని సేన ని కొనియాడారు

## నిడదవోలులో ఘనంగా నిర్వహించిన వాజ్ పాయ్ జన్మదిన వేడుకలు



నిడదవోలు డిసెంబర్ 25 (ప్రభాతవార్త) : స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి బిజెపి అగ్రనేత అటల్ బిహారీ వాజ్ పాయ్ 100వ జన్మదిన సందర్భంగా బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు నీలం రామారావు మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి పాలనలో అనేక సంస్కరణలతో కూడిన జన రంజికమైన పాలన అందించారని కొని ఆడారు. పార్టీలో ఆయన సేవలు ప్రధానమంత్రిగా ఆయన నిర్వర్తించిన విధులు మరుపురానివని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిఆర్ సూర్యనారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి గొన్నబత్తుల విజయకృష్ణ, జీవీ రమణ, సుంకర నరసింహం, గొన్నాబత్తుల సత్యనారాయణ, పినిశెట్టి సూర్యారావు, గంజి పిచ్చమ్మ, దేవన వెంకట పాపారావు, శెట్టి చిన్ని, ఎం సాయిబాబా, ఎం అయ్యప్ప, నిడమర్తి భాస్కరరావు, రామచంద్రరావు, సతీష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం చర్ల సుశీల వృద్ధాశ్రమం నందు వృద్ధులకు స్వీట్లు ఫ్రూట్స్ పంపిణీ చేశారు.

## మండలంలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న

### రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి

మొగల్తూరు డిసెంబర్ 25 ప్రభాతవార్త : మండలంలో పాతపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చి ను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు సోమవారం ప్రారంభించారు అనంతరం క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకులు కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు మండలంలో వివిధ గ్రామాల్లో ఆయన పర్యటించి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు క్రిస్మస్ గురించి సువార్త బోధించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు పుట్టినరోజు జరుపుకోవడం చాలా ఆనందదాయకమని అన్నారు క్రీస్తు ప్రతి ఒక్కరికి దేవాది దేవుడు అన్నారు క్రీస్తు అడుగుజాడల్లో మానవులు ప్రతి ఒక్కరూ నడుచుకుని చెడును వదిలి మంచి మార్గంలో నడవాలి అన్నారు మన నర్సాపురం నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో ప్రతి పల్లిలో పని పట్టణంలో క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా జరగటం చాలా సంతోషంగా ఉంది అన్నారు అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు వివిధ గ్రామాల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు





ద్వారకా తిరుమల ప్రభాతవార్త : మండలంలోని పలు క్రైస్తవ దేవాలయాల్లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయాలను సర్వాంగ సుందరంగా విద్యుత్ దీపలతో అలంకరించారు, అలాగే ప్రతి దేవాలయం దగ్గర క్రిస్మస్ పశువుల పాకను ఏర్పాటు చేసి బాల యేసును విశ్వాసులు భక్తి విశ్వాశాలతో బాల యేసును దర్శించుకుని దీవెనలు పొందారు అలాగే దొరసాని పాడు గ్రామంలో క్రిస్మస్ పండుగ రోజు మరియ తల్లి స్వరూపాన్ని ఊరేగించే ఆచారం ఉంది. అలాగే క్రైస్తవ భక్తులు మరియ తల్లి పవిత్ర తేరు మోయటం ద్వారా ఆ ప్రభువు తల్లిని దర్శించుకోవడం ద్వారా సంతానం లేని దంపతులు సంతానం పొందుతారని పూర్వం నుండి ఒక ఆచారం కొనసాగుతుంది.అలాగే సుమారు చాలా మంది భక్తులు విజయవాడ,అలాగే పరిసర గ్రామ ప్రాంత ప్రజలు సంతానం పొందాలని గొప్ప గొప్ప సాక్షాలు దేవాలయంలో తెలియచేశారు, అలాగే గ్రామంలోని హైందవులు, ముస్లింలు,మరియ తల్లిని పవిత్ర తేరును వారి ఇండ్లలోనికి ఆహ్వానించి ఆ తల్లికి కానుకలు సమర్పించి దీవెనలు పొందుతారని విచారణ గురువులు రెవ ఫాదర్ చార్లెస్ కాకి తెలియజేశారు.

## క్రీస్తు మార్గాన్ని అనుసరించాలి

నూజివీడు, డిసెంబరు25 ప్రభాతవార్త: సువార్త క్రైస్తవ సంఘం వారి ఆధ్వర్యంలో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. నూజివీడు పట్టణంలోని శ్రీ విజ్ డం స్కూల్ నందు క్రిస్మస్ వేడుకలు అంగరంగ వైభవంగా 2 రోజులపాటు నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రతిమను జై జై ద్వానాలతో పట్టణంలోని పురవీధులలో పల్లకి ఊరేగింపు కార్యక్రమమును ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఏఎంసి మాజీ చైర్మన్ నియోజకవర్గ టిడిపి నాయకులు, రావిచెర్ల సర్పంచ్ కాపా శ్రీనివాసరావు, క్రైస్తవులు మరియు ఐదు రాష్ట్రలలోని నలుమూలల నుండి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి త్రైత సిద్ధాంత భక్తులు అందరూ పాల్గొని ప్రభువుని ఘనపరుస్తూ ఊరేగింపు నిర్వహించారు.

## క్రీస్తు సందేశాలు అనుసరణీయం - టిడిపి ఇంచార్జ్ ముద్రబోయిన



నూజివీడు, డిసెంబరు25 ప్రభాతవార్త: మహోన్నత సందేశాలను తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించారని,యేసు ప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికి అనుసరణీయం, క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం నూజివీడు రూరల్ మండలం, మిట్టగూడెం గ్రామంలోని సీఎస్ఐ చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఆడుదాం ఆంధ్రా పోటీలు ప్రారంభం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం 9 గంటలకు జంగారెడ్డిగూడెంలోని ఎంబీ సోషల్ క్లబ్ షటిల్ స్టేడియంలో ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలు కార్యక్రమాన్ని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా ప్రారంభిస్తారని వైసీపీ పట్టణాధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## మద్దిలో ఇరుముడి మహోత్సవం



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయంలో సోమవారం అధిక సంఖ్యలో హనుమాన్ దీక్షాపరులు ఇరుముడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం మహాపూర్ణాహుతి కార్యక్రమం జరగనున్నదని ఆలయ కార్యనిర్వహనాధికారి ఆకుల కొండలరావు తెలిపారు.

## టీడీపీ నాయకురాలు సుగుణ మృతి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు పసుపులేటి సుగుణ మృతి చెందారు. సోమవారం పట్టణ టీడీపీ అధ్యక్షుడు రావూరి కృష్ణ ఆమె భౌతిక కాయంపై టీడీపీ జెండాను ఉంచి నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపిన వారిలో టీడీపీ నాయకులు అల్లూరి రామకృష్ణ, షేక్ యాకూబ్, బోసు, శీలం ప్రసాద్, నాయుడు శ్రీను తదితరులు ఉన్నారు.

## జీసస్ జగన్ మనసు మార్చాలని అంగన్వాడీలు చర్చిలో ప్రార్థనలు...



ఉండి. డిసెంబర్.25 ప్రభాత వార్త: క్రిస్మస్ పర్వదినాన అంగనవాడి ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే దిశగా జీసస్ జగన్మోహన్ రెడ్డి మనసు మార్చాలని క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పలు చర్చిల్లో సోమవారం ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద 13వ రోజు నిరసన దీక్షలో భాగంగా కొవ్వొత్తులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్ష కార్యదర్శులు ఎం. చైతన్య, డి. సత్యవేణి, గడి కుసుమ, మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించడంలో మొండు వైఖరి విడనాడాలని చర్చిల్లో ప్రార్థన నిర్వహించడం జరుగుతుందన్నారు. జగన్ మనసు మార్చాలని ఆ జీసస్ ని వేడుకున్నట్లు తెలిపారు. తమ ప్రార్థనలు వల్ల జగన్లో పరివర్తన వస్తుందని ఆకాంక్షించారు. తమ డిమాండ్లు పరిష్కరిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ డిమాండ్లు పరిష్కరించి మహిళా పక్షపాతిగా జగన్ నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఝాన్సీ, మేరీ, చిట్టి మరియ, హేమ, దుర్గా, చైతన్య, విజయలక్ష్మి, అనంతలక్ష్మి, నాగమణి, ఎర్ర లక్ష్మి, జయ శ్రీ, కుసుమ, బిందు, స్వర్ణ కుమారి, హేమ, అనుశ్రీ, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, ఎలీషా, మేరీ, మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ మండల అధ్యక్షులుగా పిల్లి రుద్ర ప్రసాద్



పోడూరు, డిసెంబర్25, ప్రభాత వార్త : ఆచంట మండల వైసీపీ యూత్ అధ్యక్షులుగా పిల్లి రుద్ర ప్రసాద్ నియమితులైన్నారు. ఈ సందర్భంగా సోమవారం తూర్పుపాలెం క్యాంప్ కార్యలయంలో మాజీ మంత్రివ వర్యులు, ఆచంట శాసనసభ్యులు చేరుకువాడ శ్రీరంగనాధరాజు ను మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో యువత ముఖ్య పాత్ర పోషించే విధంగా కృషి చేయాలని అన్నారు. రుద్ర ప్రసాద్ కి పలువురు వైసీపీ నాయకులు అభినందనలు తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో వాజపేయి జయంతి వేడుకలు



ప్రభాతవార్త కొయ్యలగూడెం డిసెంబర్ 25 : అటల్ బిహారీ వాజపేయి జయంతిని మండల పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మ బాబు ఆధ్వర్యంలో సోమవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బొమ్మ బాబు మాట్లాడుతూ జిల్లా మహిళా మోర్చా తమ్మిశెట్టి మల్లీశ్వరి ఇంటి వద్ద పార్టీ పతాక జండా ఆవిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళ మోర్చా అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్ పాల్గొన్నారు .మధ్యప్రదేశ్ లోని గోలియా షిండే పరిధిలో ఉన్న గ్రామంలో 1924 డిసెంబరు 25 సంవత్సరంలో వాజపేయి జన్మించాలన్నారు. వాజపేయ అనే యాగం తన పూర్వీకులు చేయడంతో వాజపేయి అని ఇంటి పేరు వచ్చిందని తెలియజేశారు .చదువులో గొప్ప ప్రతిభను కనబరిచే వారిని లో కార్పూర్ లో డిగ్రీ చదివారని వాజపేయి గురించి జీవిత సత్యాలు ప్రజలకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గొలిశెట్టి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బాలమ్ నరేష్ ,తపన సేవ ప్రతినిధి ఆరేటి ఏసుబాబు ,వీరవరపు నివాస్ ,తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సెయింట్ మేరీస్ ఆసుపత్రిలో క్రిస్మస్ వేడుకలు



భీమవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త : సెయింట్ మేరీస్ ఆసుపత్రి ప్రాంగణంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించి సంఘ సేవకులు ఎస్ కే చాన్ భాషాను సత్కారం స్వీట్స్ పంపిణీ కార్యక్రమాన్ని ఆసుపత్రి సిస్టర్స్ అధ్వర్యంలో నిర్వహించారు. ఆసుపత్రి సుపీరియర్ సిస్టర్ మేరీ మాట్లాడుతూ క్రీస్తు బోధనలు ఆశయాలు నేరవెర్చినపృడే క్రిస్మస్ పండుగను ఆదర్శమని, మతాలు ఏమైనా ప్రతి మతంలోని సారాంశం సహాయ పడటమేనని అన్నారు. ఆసుపత్రి సీనియర్ జోగ్ మోరి, సిస్టర్స్ లిస్సా, సిస్టర్స్ లిస్సీ, సిస్టర్స్ ఎల్విరా, సిస్టర్స్ యాని, సిస్టర్ అర్మడా లు దైవ ప్రార్థనలు నిర్వహించారు. చెరుకువాడ రంగసాయి తోటివారికి సహాయ పడటంలోనే ఒక సంపూర్తి ఉంటుందని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజంలో పేదవారికి ఇతోదిగా సహాయ పడుతున్న ఎస్ కే చాన్ భాషాను ఆసుపత్రి వర్గాలు సత్కరించారు. అనంతరం పేదవారికి స్వీట్స్ పంపిణీ చేశారు.

## జనవరి 3 నుంచి 105వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు



భీమవరం డిసెంబర్ 25 ప్రభాతవార్త : జనవరి 3 నుంచి 8వ తేదీ వరకు శ్రీత్యాగరాజ మ్యూజిక్ అకాడమీ (త్యాగరాజ భక్త సభ) అధ్వర్యంలో 105వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు, త్యాగరాజ స్వామి వారి 176వ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మ్యూజిక్ అకాడమీ అధ్యక్ష, కార్యదర్శులు ఉద్దరాజు కాశీ విశ్వనాథ రాజు, కారుమూరి ఆదిత్య తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో బ్రోచర్ ను విడుదల చేసి మాట్లాడారు. జనవరి 3 నుంచి 6 తేదీ వరకు సాయంత్రం 6.30 గంటల నుంచి ఆర్యవైశ్య వర్తక సంఘ భవనం, 7,8 తేదీల్లో ఏఎస్ఆర్ లోని అల్లూరి సీతారామరాజు సంస్కృతిక కేంద్రంలో 105వ త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యక్షులు గన్నాబత్తుల శ్రీనివాస్, సభ్యులు చెరుకువాడ వెంకట్రామయ్య, రంగసాయి మాట్లాడుతూ 3న ఉదయం 8.30 గంటలకు స్వామివారి ఊరేగింపు, సాయంత్రం 6.30 నిమిషాలకు సురేంద్రనాథ్ అండ్ పార్టీ 24 మంది బృందంతో నృత్యం, 4న జె యోగవందనచే వీణ కచేరి, 5న లతాంగి సిస్టర్స్ చే గాత్రం, 6న ఉదయం 10 గంటలకు శ్రీత్యాగరాజ స్వామివారి పంచరత్న కీర్తనలు, సాయంత్రం 6.30 గంటలకు బెంగళూరు బ్రదర్స్ వారిచే గాత్రం, 7న జంధ్యాల కృష్ణకుమారి బృందంచే హరికథ, 8న పోపూరి గౌరినాథ్ బృందం వారిచే పాహిరామ ప్రభో సంగీత రూపకం నిర్వహిస్తున్నామని తెలిపారు. అందరూ పాల్గొని ఈ 105వ త్యాగరాజ ఆరాధనోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో వబిలిశెట్టి వెంకటేశ్వర రావు, కారుమూరి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాజ్పేయి జన్మదిన వేడుకలు



ఉండి. డిసెంబర్25 ప్రభాతవార్త. మండల కేంద్రమైన ఉండి పెద్ద వంతెన సెంటర్లో మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజ్పేయి పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా కన్నులు పండుగగా సోమవారం జరిగాయి. వాజ్పేయి పుట్టినరోజు కేకును కట్ చేసి పలువురికి అందజేశారు. పిల్లలకు పెద్దలకు మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. వాజ్పేయి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు గాదిరాజు వెంకటేశ్వరరాజు కొమ్మన నాగబాబు మాట్లాడుతూ వాజ్పాయ్ దేశానికి సుపరిపాలన అందించారని కొనియాడారు. దేశానికి వాజ్పేయి చేసిన సేవలను కొనియాడారు. నేటి ప్రధానులు వాజ్పేయిని ఆదర్శంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటి కాలిపై నిలబడి అంగన్వాడీల నిరసన



మండవల్లి డిసెంబర్ 25 (ప్రభాతవార్త): మండల కేంద్రమైన మండవల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ లు చేపట్టిన నిరవధిక దీక్ష సోమవారం నాటికి 12వ రోజకి చేరింది. కైకలూరు ప్రాజెక్ట్ లీడర్ చెల్లెమ్మ అధ్వర్యంలో ఒంటి కాలిపై నిలబడి అంగన్వాడీలు నిరసన తెలిపారు. కనీస వేతనాలు ఇస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని జగన్ ప్రభుత్వం విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## కొనసాగిన అంగన్‌వాడీల సమ్మె



నిడమర్రు, డిసెంబరు 25, ప్రభాతవార్త : అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె నిడమర్రులో కొనసాగింది. రిలే నిరాహార దీక్షలనుద్దేశించి సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు నారపల్లి రమణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరికీ బటన్ నొక్కుతానని, అందరి జీవితాల్లో వెలుగులు నింపుతానని చెబుతున్న జగన్మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ వర్కర్ల సమ్మె విషయంలో ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. 13 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్ పట్ల దయా, కరుణ చూపించలేని ఈ ప్రభుత్వానికి రాబోయే కాలంలో కార్మికవర్గం చేతిలో బటన్ ఉంటుందని, ఇంటికి సాగనంపుతామని హెచ్చరించారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సాయంత్రం గ్రామంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.రామలక్ష్మి, నిమ్మల పార్వతి, కోన జయమ్మ, ధనలక్ష్మి, కేవీ.సత్యవతి, సబీనా, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో క్రమశిక్షణ



నిడమర్రు, డిసెంబరు 25, ప్రభాతవార్త : రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యక్రమాలకు హాజరు కావడం ద్వారా క్రమశిక్షణ పెరుగుతుందని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. సోమవారం ఉంగుటూరు భారతీయ విద్య కేంద్రంలోని శాఖ జట్ల శిబిరంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘ సేవక్ జి.సత్యనారాయణ, రాష్ట్ర సంఘ సేవక్‌లు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## గోకవరం చర్చిలో ప్రార్థనలు

నిడమర్రు, డిసెంబరు 25, ప్రభాతవార్త : ఉంగుటూరు మండలం ఎ.గోకవరం గ్రామంలోని క్రీస్తు ప్రార్థనా మందిరంలో సోమవారం క్రిస్మస్ వేడుక నిర్వహించారు. జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీస్తు విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జనసేన ఉంగుటూరు మండల అధ్యక్షుడు పంది రాంబాబు, గ్రామ అధ్యక్షుడు నెర్సు శ్రీను, అయితం ప్రసాద్, లంక రాంబాబు, తానేటి జోగేశ్వరరావు, వెజ్జు బాబునాయుడు, చిన్నం ఆనంద్, ముదునూరి ప్రసాద్, గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

## భీమడోలు ఆర్‌సీఎం చర్చిలో క్రిస్మస్ వేడుక



నిడమర్రు, డిసెంబరు 25, ప్రభాతవార్త : భీమడోలు ఆర్‌సీఎం చర్చిలో సోమవారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు సర్వదా అనుసరణీయమన్నారు. ఆయన వెంట జనసేన భీమడోలు మండల అధ్యక్షుడు ప్రత్తి మదన్, వెజ్జు రాంబాబు, తాటిమళ్ళ రామ్మూర్తి, నీలం అజయ్, ముప్పిరిశెట్టి దుర్గారావు, భీమన దుర్గ, పల్లవి, లక్కాకుల శ్రీను, వెజ్జు సూరిబాబు, కే.శ్రీను, జి.బుజ్జి, కనుమూరి లీలా కృష్ణ, వెజ్జు బాబు, ఈతకోట మున్నా, చిట్టూరి సతీష్, అయితం ప్రసాద్, తానేటి జోగేశ్వరరావు, చిన్నం ఆనంద్, ముదునూరి ప్రసాద్, జనసైనికులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : బ్రాహ్మణులందరూ ఐకమత్యంతో ముందుకు సాగాలని జంగారెడ్డిగూడెం ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ గౌరవాధ్యక్షుడు మల్లాది సీతారామారావు (ఎంఎస్ఆర్) అన్నారు. స్థానిక పేరంపేట రోడ్డులోనిశివాలయం వద్ద సోమవారం ప్రాంతీయ బ్రాహ్మణ పరిషత్ నూతన కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు చిలుకూరి సాయిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శక్తివంచన లేకుండా తాను బ్రాహ్మణ జాతి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాబోయే ఎన్నికల్లో బ్రాహ్మణ సామాజికవర్గాన్ని గుర్తిస్తూ అన్ని రాజకీయ పార్టీలు తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. సమావేశంలో కూచిభట్ల రాము, ననిడుమోలు చిరంజీవిరావు, లంకా నాగకుమార్, సమయమంత్రి రాధాకృష్ణ, కూచి త్రినాథరావు, గన్నవరపు మాధవరావు, మదనంబేడి కృష్ణప్రియ, ఈమని శశి, కల్లూరి రాధాకృష్ణ, కనుపర్తి వేణు, చిలుకూరి లక్ష్మీనారాయణ, మహంకాళి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## జంగారెడ్డిగూడెం లో క్రిస్మస్ వేడుకలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణంలోనూ, మండలంలోనూ సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి నుంచి స్థానిక సీఎస్ఐ, ఆర్‌సీఎం తదితర చర్చిలలో పలువురు క్రైస్తవులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఆయా చర్చి ఫాదర్లు, పాస్టర్లు క్రీస్తు సందేశాలను వినిపించారు. పలువురు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు అందజేశారు. మండలంలోని లక్కవరం, తాడువాయి, దేవులపల్లి తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు జరిగాయి.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పితాని




పెనుగొండ, డిసెంబర్–25, ప్రభాతవార్త: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆచంట నియోజకవర్గ ప్రజలకు మాజీ మంత్రి, తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు పీతాని సత్యనారాయణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమాపణ ఉండాలని కోరారు. ఆకాశ మంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత సహజీవనం, శత్రువుల పట్ల సైతం క్షమా గుణం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ప్రభువు ఇచ్చిన మహోన్నత సందేశాలని అన్నారు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయి అని పితాని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరిగేలా ఎల్లప్పుడూ దేవుడి ఆశీస్సులు లభించాలని ఆకాంక్షించారు.

## అంగన్వాడీ కార్యకర్తలు నిరస



పెనుమంట్ర, డిసెంబర్–25, ప్రభాతావార్త: అంగన్వాడీ కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారానికి సోమవారం కొవ్వొత్తులతో లబ్ధిదారులతో నిరసన తెలిపారు. ముఖ్యంగా మార్టేరు, నెగ్గిపూడి, వెలగలేరు, పెనుమంట్ర, మాముడూరు , జుత్తిగ తోపాటు ఆయా గ్రామాల్లోని అంగన్వాడి కేంద్రాల్లో లబ్ధిదారులు తమ చిన్నారులతో కలిసి నిరసన తెలిపినట్లు సిఐటియు మండల కార్యదర్శి కోడే శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. ఈ నిరసన కార్యక్రమాలు పెనుమంట్ర, ఆలమూరు, మార్టేరు సెక్టర్ లీడర్లు సరస్వతి, మౌనిక, సాయి మహాలక్ష్మి తో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సందర్భంగా చర్చిలకు బివి రావు అరటి గెలలు పంపిణీ



కైకలూరు డిసెంబర్ 25 (ప్రభాతవార్త) క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త సిఏ బివి రావు ఆధ్వర్యంలో నియోజక వర్గంలో ఉన్న పలు చర్చ్ లకి అరటి పండ్లు గెలలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా బీవీ రావు పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని రాష్ట్రం లో రాబోవు ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన– తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావాలని మరియు కైకలూరు నియోజకవర్గంలో జనసేన జెండా ఎగుర వేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## ఏసుక్రీస్తు ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలి- మాజీ మంత్రి కామినేని





కైకలూరు డిసెంబర్ 25 (ప్రభాతవార్త) యేసుప్రభు కృప కటాక్షాలు నియోజకవర్గంలోని ప్రజలందరికి ఉండాలని, మాజీ మంత్రివర్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ గారు కోరారు.సోమవారం మండలంలోని వరహాపట్నం గ్రామంలో జరుగుతున్న క్రిస్మస్ వేడుకలలో కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభువైన యేసుక్రీస్తు యొక్క కృపా, కరుణ కటాక్షములు తన నియోజకవర్గ ప్రజలతోపాటు రాష్ట్రంలో సుభిక్షణ పాలన రావాలని, ప్రజలందరికి చక్కని ఆయురారోగ్యాలను ఆ ప్రభువు అందింస్తూ వారి కృప తోడై ఉండాలని యేసుప్రభును ప్రార్థించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు, దైవజనులు, సంఘ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# తోటి మహిళలకు స్ఫూర్తి ..

2023 స్త్రీ శక్తి

చరిత్రలో మొదటి వ్యక్తిగా నిలిచిపోయే అవకాశం ఒక్కరికే వస్తుంది. వీళ్లంతా అటువంటి ప్రత్యేకమైన వ్యక్తులే! తమ శక్తి, సామర్థ్యాలతో తోటి మహిళల్లో స్ఫూర్తి నింపుతున్నారు.

**సైగలతో న్యాయం...** కేరళలోని


సారా

కొట్టాయంకు చెందిన సారా బధిరురాలు. తండ్రి చార్టర్డ్ అకౌంటెంట్. తల్లి గృహిణి. బెంగళూరు సెయింట్ జోసెఫ్ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బి పూర్తి చేసింది. కర్ణాటక బార్ కౌన్సిల్‌లో సభ్యురాలు. సుప్రీంకోర్టులో జరిగిన ఓ కేసు విచారణలో సైగలభాషతో వాదించి అందరినీ ఆశ్చర్యపరిచింది. సైన్ లాంగ్వేజ్‌లో వాదనలు జరగటం దేశంలో ఇదే మొదటిసారి. ఈమె వాదనను ఇండియన్ సైన్ లాంగ్వేజ్ వ్యాఖ్యాత సౌరవ్‌రాయ్ చౌదరి అనువదించారు. 'ఈ విజయంతో నాలాంటి వారందరిలో స్ఫూర్తి నింపాలనే నా కల నెరవేరింది. ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచింద'ని చెబుతోంది సారా.

**దుబాయ్ సిరిమంతురాలు...** చదువులో తమ తలరాతను మార్చుకున్న వాళ్లెందరో.. ఆ కోవకే చెందుతారు జులేకా హాస్పిటల్ గ్రూప్ ఛైర్మన్


జులేకా

జులేకా దౌడ్. ఈమెది నాగపూర్. పేద కుటుంబం. తండ్రి కూలీ. కుటుంబ పరిస్థితుల్ని అర్థం చేసుకున్న జులేకా కష్టపడి చదివారు. నాగ్‌పూర్‌లోని గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో మెడిసిన్, గైనకాలజీలో స్పెషలైజేషన్ పూర్తి చేశారు. 1964లో ప్రాక్టీస్ కోసం యూఎస్ వెళ్లిన.. తొలి భారత మహిళా వైద్యురాలిగా రికార్డుకెక్కారు. 1992లో జులేకా హాస్పిటల్ గ్రూప్‌ను ప్రారంభించి, అడ్వాన్స్‌డ్ హెల్త్‌కేర్ సర్వీసులను అందిస్తున్నారు. 10వేలకు పైగా ప్రసవాలు చేశారు. ఈమె కృషిని గుర్తించిన భారత ప్రభుత్వం 2019 'ప్రవాసి భారతీయ సమ్మాన్' అవార్డుతో సత్కరించింది. 'ఫోర్బ్స్ మిడిల్ ఈస్ట్ ఆఫ్ 100 ఇండియన్ లీడర్స్ ఇన్ యుఎఇలో చోటు దక్కించుకున్న 84 ఏళ్ల జులేకా ప్రస్తుతం రూ.3632 కోట్ల రెవెన్యూతో దుబాయ్‌లోనే అత్యంత సంపన్న భారతీయ మహిళగా రికార్డు సృష్టించారు.

**తండ్రి చూపిన బాటలో..** అమ్మాయిలు ఫలానా పనే చేయాలి. అనే మూస ధోరణికి స్వస్తి


సీమా

చెబుతూ మన దేశంలోనే మొదటి మహిళా వోల్వో పైలట్‌గా రికార్డు సృష్టించింది సీమా ఠాకూర్. సీమా తండ్రి హిమాచల్ రాష్ట్ర రవాణా విభాగంలో పనిచేసేవారు. చిన్నప్పుడు ఆగి ఉన్న బస్‌లో నాన్న ఒళ్లో కూర్చుని స్టీరింగ్‌ను అటూ ఇటూ కదుపుతూ అల్లరిచేసేది సీమీ. అలా డ్రైవింగ్‌పై ఆసక్తి పెంచుకున్న ఈమె.. నాన్న మరణాంతరం ఆయన స్థానంలోకి అడుగుపెట్టి.. హిమాచల్ రోడ్‌వేస్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌లో తొలి మహిళా బస్సు డ్రైవర్‌గా నియమితురాలైంది. హిమాచల్‌లోని క్లిష్టమైన రహదారుల్లో డ్రైవింగ్ చేస్తూ ప్రయాణికులను గమ్య స్థానాలకు చేరుస్తోంది. రొహ్రూ నుంచి సిమ్లా మీదుగా ఢిల్లీకి 500 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 12 గంటల్లో చేరుకుంది. దృఢ సంకల్పంతో అడుగులు వేస్తే మహిళలు ఏ రంగంలో అయినా రాణించగలరని నిరూపిస్తోంది సీమ.

**ఎక్స్‌ప్రెస్ వేగంతో దూసుకొచ్చి...** మగవాళ్లకి


సురేఖా

మాత్రమే సాధ్యమనుకున్న రంగంలో మూడు దశాబ్దాల క్రితమే అడుగుపెట్టి ఆసియాలోనే మొదటి మహిళా రైలు డ్రైవర్‌గా గుర్తింపు పొందారు మహారాష్ట్రకు చెందిన సురేఖాయాదవ్. తల్లిసోనాబాయి. తండ్రి భోస్లే. కరాడ్‌లోని గవర్నమెంటు పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో డిప్లొమా చేసిన సురేఖ.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కి మొట్ట మొదటి లోకో పైలట్‌గా ఎంపికై మరోసారి చరిత్ర సృష్టించారు.

**ఫైర్ ఫైటర్‌గా...** దిశది గోవాలోని పెర్నెం. చిన్నప్పటి నుంచి సాహసాలంటే ఇష్టం. ఆ మక్కువతోనే యూనిఫాం ధరించి, దేశ సేవకు అంకితమయ్యే ఉద్యోగమే చేయాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలోనే విమానాశ్రయాల్లో అగ్నిమాపక సేవలందించే 'ఏరోడ్రోమ్ రెస్క్యూ ఫైర్ ఫైటింగ్ యూనిట్‌కు ఎంపికై గోవాలోనే తొలి మహిళా ఫైర్‌ఫైటర్‌గా ఘనత సాధించింది. ఇటీవలే మరో మెట్టెక్కి


దిశ.

'క్రాష్ ఫైర్ టెండర్ ఆపరేటర్‌గా సర్టిఫికేషన్ పొందిన దిశ.. ఈ ఘనత సాధించిన మహిళా ఫైర్‌ఫైటర్‌గా చరిత్రకెక్కింది.

**గోల్ కొట్టింది.....** ఈ ఏడాది జరిగిన ఆసియా క్రీడల్లో సిల్వర్ దక్కించుకుని, భారత మొట్టమొదటి మహిళా గోల్ఫర్‌గా చరిత్ర సృష్టించింది. అదితి అశోక్. నాన్న అశోక్ గోల్ఫ్ క్రీడాకారుడు. ఆయన స్ఫూర్తితో ఐదున్నరేళ్ల వయసులోనే క్రీడల్లోకి అడుగుపెట్టిన అధితి. కొన్నాళ్లకే బెంగళూరు గోల్ఫ్ క్లబ్, కర్ణాటక గోల్ఫ్ అసోసియేషన్ తరఫున ఎన్నో పోటీల్లో పాల్గొంది. 2015 వరకు అమెచ్యూర్ గోల్ఫర్‌గా రాణించిన ఈమె.. ఏషియన్ యూత్ గేమ్స్, యూత్ ఒలింపిక్స్, ఆసియా క్రీడలు.. ఈ మూడింటిలో పాల్గొన్న తొలి, ఏకైక భారత గోల్ఫ్ క్రీడాకారిణిగా నిలిచింది. 2016లో జరిగిన లేడీస్ యూరోపియన్ టూర్‌లో


అదితి

విజయం సాధించి.. ఈ ఘనత అందుకున్న తొలి గోల్ఫ్ క్రీడాకారిణిగా నిలిచింది. 2017లో మహిళల ప్రొఫెషనల్ గోల్ఫ్ అసోసియేషన్ (ఎల్‌పిజిఎ) ప్లేయర్‌గా అర్హత పొందిన మొదటి ఇండియన్‌గానూ రికార్డులకెక్కింది అదితి. ❑

# 10వ పాశురం

నోత్తుచ్చువర్క్కమ్ పుగుగిన్ఱ అమ్మనాయ్!
మాత్తముమ్ తారారో వాశల్ తిఱవాదార్
నాత్త తుళాయ్‌ముడి నారాయణన్, నమ్మాల్
పోత్తప్పఱై తరుమ్ పుణ్ణియనాల్, పణ్డొరునాళ్,
కూత్తత్తిన్ వాయ్‌వీళ్న్ద కుమ్బకరణనుమ్
తోత్తమునక్కే పెరున్దుయిల్ తాన్ తన్దానో
ఆత్త అనన్దలుడై యాయ్! అరుంగలమే!
తేత్తమాయ్ వన్దు తిఱవేలో రెమ్బావాయ్!



## తిరుప్పావై


పదవ పాట

మంచినోము నోచి, స్వర్గఫలముల దోచన
గొల్లభామలందు గొప్పదానవమ్మ
అతిశయమ్ము వీడి అరుదెంచవమ్మ
మనసార మా తోటి మాటలాడమ్మ
కుంభకర్ణుడు ఓడి నిదురనీకిచ్చెనా?
అతినిద్ర పోతగున అతనినే మించి
శ్రీకృష్ణుదాచిన ఓ చిన్నదానా
పట్టి ఇచ్చెను తులసి పరిమళాలు
మా గొప్ప గోష్ఠికి మణివినీవమ్మ
పరిశుభ్రముగ వచ్చి తలుపు తెరువమ్మా!

**భావం:** ఇంకొక గోపిక ముందుగానే నోమునోచినది. సుఖానుభవము పొందుచున్నది. తలుపులు తెరవకపోయినను మాతో మాట్లాడరాదా, నిదురలో నీచే ఓడిపోయినందుకు కుంభకర్ణుడు తన సొత్తు అయిన గాఢనిదురను నీకు కప్పంగా ఇచ్చాడా? అధికమైన నిదురమత్తును వదులు, మైకము వీడు అని గోపికను మందలిస్తున్నారు. తులసీమాలల అలంకరణతో, కిరీటముగల నారాయణుడు, పుణ్యస్వరూపుడు అయిన కృష్ణుణ్ణి మంగళాశాసనములు పాడిన 'పఱ'యను వాయిద్యమును మనకి చ్చును. మాకందరకు మణిరత్నం లాంటి దానివి అని పొగుడుతూ త్వరగా వచ్చి తలుపు తీయవమ్మా అని వెలుపలి గోపికలు లోపలి గోపికను కోరుతున్నారు.

**ఫలం:** అన్ని కష్టాలు తీరుట కొరకు. ❑


## ముత్యాల ముగ్గు



15 చుక్కలు
3 వరుసలు
ఇటు అటు వదిలి
3 వరకు


-సాయి శరణ్య
కెఆర్ఆర్ హిల్స్


సి. రాజ్యలక్ష్మి
ఎస్ఆర్ నగర్



15 చుక్కలు
3 వరుసలు
3 వరకు
సరి చుక్కలు

# గుడ్డు పెంకులతో చర్మ సౌందర్యం ..



వ్యర్థాలు అంటూ వంటింట్లో చాలా పదార్థాల్ని పడేస్తుంటాం. కానీ వాటితోనూ బోలెడన్ని ఉపయోగాలున్నాయని తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాం. గుడ్డు పెంకులు కూడా అలాంటివే! ఇంటి మొక్కలకు ఎరువుగా, చీడపీడల్ని నివారించడానికి.. ఇలా పలు రకాలుగా ఉపయోగపడే ఇవి చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలోనూ దోహదం చేస్తాయంటున్నారు నిపుణులు అదెలాగో తెలుసుకుందాం..



**ముఖానికి మెరుపు ....** చర్మంపై ఏర్పడే మృతకణాల వల్ల ముఖం అంద విహీనంగా కనిపిస్తుంది. అయితే వాటిని తొలగించి.. వాటి స్థానంలో కొత్త కణాల్ని ఉత్పత్తి చేసే గుణాలు గుడ్డు పెంకుల్లో ఉన్నాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులోని క్యాల్షియం కొత్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందుకోసం మన చేయాల్సిందల్లా. కొన్ని గుడ్డు పెంకుల్ని తీసుకొని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత వాటిని మెత్తటి పొడిలా చేసుకొని.. ఒక గుడ్డ తెల్లసొలో వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంటయ్యాక కడిగేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ వల్ల ముఖానికి తేమ అందుతుంది. ఇది చర్మనికి ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. తద్వారా మృతకణాలు తొలగిపోయి ముఖం మెరుపును సంతరించుకుంటుంది. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే సత్వర ఫలితం ఉంటుంది.

**సున్నితమైన చర్మమా? ...** సున్నితమైన చర్మం ఉన్న వారు ఏ వాతావరణాన్నీ తట్టుకోలేదు. ఎండ వేడికి త్వరగా కందిపోవడం, చల్లటి వాతావరణంలో చర్మం పొడిబారిపోవడం, ఎర్రటి దద్దుర్లు.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఇలాంటి వారు గుడ్డు పెంకుల్ని ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు. ఇలాంటి వారు గుడ్డ, పెంకుల్ని ఉపయోఇస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం గుడ్డు పెంకుల్ని బాగా కడిగి పొడి చేసుకోవాలి. ఒక బౌల్ యాపిల్ సిడార్ వెనిగర్ తీసుకొని.. ఈ పొడిని అందులో వేసి బాగా కలుపుకొని రోజుల పాటు నాననివ్వాలి.ఆ తర్వాత ఒక కాటన్‌ని ఈ మిశ్రమంలో ముంచి, పిండి ముఖానికి అప్లై చేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుముఖం పట్టడం గమనించచ్చు. మంచి ఫలితాన్నిస్తుంది కదా అని ఏదైనా అతిగా వాడితే అనర్థమే.. అలాగే గుడ్డు పెంకుల్లోని క్యాల్షియం కూడా మోతాదుకు మించితే మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ ప్యాక్‌లో ఎంత వాడాలన్న విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల్ని సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది. ❑

# చదివింది గుర్తుండాలంటే...



చదివింది గుర్తుండాలంటే పదే పదే చదవాలంటారు. కానీ అందరికీ నచ్చక పోవచ్చు. ఇలాంటప్పుడు ఏం చేయాలంటే ..

**చూడకుండా రాయాలి:** చదివింది మర్చి పోకుండా ఉండాలంటే, చూడకుండా రాయాలి. నేర్చుకున్న పాఠం వెల్లవేయడం కన్నా, చూడకుండా రాసే క్రమం లో మెదడు చదివింది గుర్తు చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఫలితంగా పాఠం ఎక్కువ కాలంపాటు గుర్తుండిపోతుంది.

**నేర్పాలి :** చదివింది ఎంత వరకూ ఒంటబట్టిందో తెలుసుకోవా లంటే ఐదు నేర్చుకున్న పాఠాన్ని ఇంకొకరికి నేర్పాలి.

**బొమ్మలు, పేజీ నంబర్లు :** కొన్నిసార్లు పాఠం ఆ పాఠం ఉన్న పేజీ నంబరు లేదా ఆ పేజీలో ఉన్న బొమ్మతో సహా గుర్తుండిపోతుంది. ఇలాంటప్పుడు పాఠంలోని అంశం గుర్తురాకపోతే అక్కడ ఉన్న బొమ్మ లేదా పేజీ నంబరు స్ఫురణకు తెచ్చుకునే ప్రయత్నం చేయాలి.

**కోడ్:** ఒక దీర్ఘమైన సమాధానాన్ని గుర్తు పెట్టుకోవడం కష్టం అయితే అదే సమాధానం లోని సబ్ హెడ్డిం గుల మదటి అక్షరాలన్నీ తెలిపి ఓ కెడ్ వర్డ్‌గా గుర్తుపెట్టుకుంటే, పరీక్ష హాలులో పూర్తి సమాధా నం తొందరగా జ్ఞాపకం వచ్చే వీలుది. ❑

# ఎముకలు దృఢంగా ..



ఎముకలు దృఢంగా ఉండాలంటే పెరుగు, జున్ను లాంటి పాల ఉత్పత్తులు తినాలి. సీతాఫలం, సపోటా పండ్లల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. వీటిని తరచూ తినాలి. బాదం, పిస్తా, నువ్వులు, పప్పుల్లో కూడా కాల్షియం బాగా ఉంటుంది. వీటిని క్రమం తప్పకుండా తీసుకోవాలి. చిరు ధాన్యాల్లో కూడా కాల్షియం బాగా ఉంది. వీటిని తింటే కూడా ఎముకలు గట్టిగా ఉంటాయి.❑

# కరివేపాకు పచ్చడి..

**కావలసినవి :**

కరివేపనాకులు- రెండు కప్పులు, ఎండుమిర్చీ-10, చింతపండు-పెద్ద ఉసిరికాయ అంత పరిమాణం, పొట్టు తీసిన మినపగుళ్లు - ఒకటిన్నర టేబుల స్పూను, నువ్వులు, టీ స్పూను, ఉప్పు రుచి సరిపడా, పచ్చికొబ్బరి తురరుము-ముప్పావు కప్పు, బెల్లం-టేబుల్ స్పూను,

**తయారీ :**

- బాణలిలో నూనెవేసి కాగనివ్వాలి. కాగిన నూనెలో మినపగుళ్ళ, ఎండు మిర్చి వేయించి పక్కన పెట్టుకోవాలి.
- ఇదే బాణలిలో నువ్వులు వేసి దోరగా వేయించాలి. ఇవి వేగిన తరవుఆత కరివేపాకు ఆకులు, చింతపండు , రుచి సరిపడా ఉప్పువేసి వేయించాలి.
- కరివేపాకు వేగిన తరువాత దించేసి, కొబ్బరి తురుము వేసికలిపి పక్కన పెట్టుకోవాలి.
- కరివేపాకు మిశ్రమం వేడి తగ్గిన తరువాత బెల్లం వేసి మెత్తగా నూరుకుంటే కరి వేపాకు పచ్చడి రెడీ. అన్నం, చపాతీ, ఇడ్లీ, దోశవల్లోకి బావుంటుంది. ❑



# మీ మధ్య డబ్బు గొడవలా..



మధ్య డబ్బు గొడవలా.. వైవాహిక జీవితంలో చికాకులు తలెత్తడానికి కారణం.. డబ్బు సమస్యలు కూడా. ఆ కారణంగా మీ బంధం విచ్ఛిన్నం కాకూడదంటే ఈ సూత్రాలను తప్పక పాటించాలంటారు నిపుణులు..

ఏ ఇంట్లో అయినా సరే. రాబడిని బట్టే ఖర్చులు ఉండాలి. లేదంటే ఆర్థిక క్రమశిక్షణ లోపించి ఒడుదొడుకులు తప్పకపోవచ్చు. ఇద్దరూ కలిసి కూర్చుని కుటుంబ అవసరాలను నిర్ణయించుకోండి. ఈ క్రమంలో ఇద్దరూ వేర్వేరు అభిప్రాయాలతో ఉండొచ్చు. కొన్ని సార్లు మీకు అవసరమనిపించింది మీ వారికి అనవసరంగా తోచొచ్చు. అలాగని వాదులాడుకోకండి. ఓపిగ్గా ఎదుటివారికి నచ్చచెప్పండి. అర్థం చేసుకుంటారు. దేనికైనా పట్టూ విడుపూ ఉండాలన్న విషయాన్ని మాత్రం మరిచిపోవద్దు.

**క్రమశిక్షణ కావాలి: ...** మంచి జీవితం గడపాలన్నా, సమాజంలో మనుగడ సాధించాలన్నా డబ్బు కావాలి. అలాగని విచ్చలవిడిగా ఖర్చు చేయడం లేదంటే ప్రతి చిన్న విషయంలోనూ పిసినారితనం చూపించడం వంటివి వద్దు. చాలా సందర్భాల్లో ఇవే వాదులాటకు కారణమవుతాయి. చిన్న మొత్తాలను పొదుపు చేయడం, అనవసర ఖర్చులను తగ్గించుకోవడం, ఉన్నదానిలో సంతోషంగా ఉండటానికిప్రయత్నించడం వంటివి మీ భవిష్యత్తునే కాదు, మీ బంధాన్నీ సంతోషంగా ఉంచుతాయి.

**నమోదు చేయాల్సిందే :** ఇద్దరూ ఉద్యోగులైతే.. ఖాతాలో నెల జీతం జమ అయిన రోజు నుంచి తీసిన ప్రతి రూపాయి లెక్క రాయండి. అదనపు ఖర్చుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయండి ఈ పద్ధతి వల్ల డబ్బు ఎక్కడ వృథాఅవుతోందో అర్థమవుతుంది. చెల్లింపులకు సంబంధించిన రసీదులు, ఈ ఎమ్ఐలూ, బీమా పాలీలు, క్రెడిట్ కార్డు బిల్లులు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు వంటివన్నీ దగ్గర ఉంచుకోండి. లేదంటే మీ ఖర్చుల్ని లెక్కేయడానికి, మీ పొదుపు వివరాలను పొందుపరచడానికీ ఇప్పుడు ఎన్నో స్మార్ట్ యాప్‌లూ ఉన్నాయి. వాటిల్లో లాగిన్ అయితే సరి సులువుగా మీ లావాదేవీలు పట్టు చిక్కుతాయి. భవిష్యత్తు మీద భయంతో గొడవలు పడే పరిస్థితీ ఎదురుకాదు.

**. సంతోషాలూ ఉండాలి. ...** అలాగని సరదాలు కోల్పోవాల్సిన అవసరం లేదు. దానికీ కొత్త బడ్జెట్ పెట్టుకోండి. అలాగే అనుకోని అపదలూ ముంచుకురావచ్చు. ఇలాంటి వాటి కోసం కొంత సొమ్ముని ప్రతి నెల పక్కన పెట్టండి. ❑

**ముగ్గులకు ఆహ్వానం:** మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.మెయిల్ : cheli@vaartha.com



## బౌలింగ్ అటాక్‌కోసమే పేసర్లపై ఆర్సీబీ ఫోకస్

**బెంగళూరు:** ఐపిఎల్ మినీ వేలంలో ఆర్సీబీ నిర్ణయాలపై మిశ్రమ స్పందన వస్తోంది. బౌలింగ్ అటాక్ బలోపేతంచేసుకునేందుకు వేలంలోకి వచ్చిన ఫ్రాంచైజీ అంచనాలు లేని ప్లేయర్లపై భారీ ధర వెచ్చించింది. తమ నిర్ణయాలు సరైనవని ప్రణాళికప్రకారమే సొంతంచేసుకున్నామని ఆర్సీబీ కోచ్ ఆండీఫ్లవర్ అన్నాడు. వెస్టిండీస్ ప్లేయర్ అల్జారీ జోసెఫ్ కోసం ఆర్సీబీ రూ.11.50 కోట్లు ఖర్చుచేసింది. అన్‌క్యాప్డ్‌ప్లేయర్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్‌యశ్‌దయాల్‌కోసంరూ.5 కోట్లు పెట్టింది. అలాగే లాకీ ఫెర్గుసన్‌పై రెండుకోట్లు, టామ్ కరన్‌పై 1.50 కోట్లు, సౌరభ్ చౌహాన్‌పై 20 లక్షలు, స్వప్నిల్ సింగ్ 20 లక్షలు పెట్టి వేలంలో కొనుగోలుచేసింది వేలంకంటే ముందే ముంబయి జట్టునుంచి కామెరాన్‌గ్రీన్‌ను ట్రేడింగ్‌చేసింది. గ్రీన్‌రాకతో మిడిలార్డర్ బలంపెరిగిందని, నాలుగైదు స్థానాల్లో గ్లెన్ మాక్స్‌వెల్, కామరెనాన్‌లు బ్యాటింగ్‌కు వస్తారన్నాడు ఆరోప్లేస్‌లో దినేశ్‌కార్తిక్, టాప్ ఆర్డర్‌లో డుప్లెసిస్, విరాట్‌కోహ్లీ, రజత్‌పటీదార్‌లు ఉంటారని గొప్ప బ్యాటింగ్‌ఆర్డర్ అని చెప్పుకొచ్చాడు. వేలానికి ముందు ఆర్సీబీ వదనద ఉన్న వారు ఫాఫ్‌డుప్లెసిస్, గ్లెన్ మాక్స్‌వెల్, విరాట్‌కోహ్లీ, కామరాన్‌గ్రీన్, రజత్‌పటీదార్, అనుజ్‌రావత్, దినేశ్‌కార్తీక్, సుయాస్ ప్రభుదేశాయ్, విల్ జాక్స్, మహిపాల్ లోమ్రోర్, కర్ణ్‌శర్మ, మనోజ్ భాండాగే, మయాంక్ దాగర్, ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్ రీస్ టాప్లీ, హిమాన్షు శర్మ, రాజన్‌కుమార్, విజయ్‌కుమార్ వైషాక్‌లున్నారు. వదిలేసిన వారిలో హసరంగ, హర్షల్, హేజిల్‌వుడ్, పిన్ అలెన్, బ్రేస్‌వెల్, విల్లీ, పార్నెల్, సోనుయాదవ్, షాబాజ్ అహ్మద్, అవినాశ్‌సింగ్, సిద్ధార్థ్‌కౌల్, కేదార్‌జాదవ్‌లున్నారు.

## షమీ లేకున్నా భారత్‌తో పోటీ సవాలే!

### సఫారీ కెప్టెన్ టెంబా బవుమా



**సెంచూరియన్:** స్టార్‌పేసర్ మహ్మద్ షమీ జట్టులో లేకున్నా టీమిండియా బౌలింగ్ లైనప్ పటిష్టంగా ఉందని సౌతాఫ్రికా టీమ్ కెప్టెన్ టెంబా బవుమా అన్నాడు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్2023-25లో భాగంగా సొంతగడ్డపై జరిగేరెండు టెస్టల సిరీస్‌లో పరానయటకభారత్‌తో సౌతాఫ్రికా రెడీ అవుతోంది. ఈ సిరీస్‌లోని తొలిమానయచ్ మంగళవారం సెంచూరియన్ వేదికగా జరు గుతోంది. ఈ మ్యాచ్‌నేపథ్యంలో మీడియా తో మాట్లాడిన టెంబా బవుమా మహ్మద్‌ష మీ లేకున్నా భారత బౌలింగ్ దళం పటిష్టంగానే ఉందన్నాడు. గడచిన ఐదు పదేళ్లలో టెస్ట్‌ల్లో భారత్ అద్భుత విజయాలు సాధించిందన్నాడు. వారి బౌలింగ్ అటాక్‌పటిష్టంగా మారడం వల్లే ఇది సాధ్యమైందని బవుమాచెప్పాడు. భారత్‌ను ఓడించాలంటే తీవ్రంగా కృషిచేయాలని, క్రికెటర్లుగా మంచి ప్రత్యర్థితో ఆడాలనే కోరుతామని, షమీ బౌలింగ్‌లో మాజట్టులో చాలా మంది బ్యాటర్లు ఆడాలనే కోరతారని అయితే గాయం కారణంగా రానప్పటికీ టీమిండియా బలంగానే ఉందని అన్నాడు. బౌలింగ్ ఎవరుచేసినా మమ్మల్ని ఒత్తిడికి గురిచేస్తారని, సొంతగడ్డపై ఆడటం సానుకూల అంశమే అయినా బలమైన బౌలింగ్ లైనప్ ఉన్న భారత్‌తో పోటీ సవాల్‌లాంటిదేనన్నాడు. ఇరుజట్లమధ్య జరిగే తొలి టెస్ట్‌కు భారీ అడ్డంకి వస్తోంది. ఈ మ్యాచ్ ఝరిగే సెంచూరియన్‌లో భారీ వర్షం కురుస్తోంది. మంగళవారం కూడా వర్షంపడే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. ఇప్పటికే సెంచూరియన్ మైదానాన్ని పూర్తిగా కవర్లతోకప్పి ఉంచారు.

## ఆసీస్‌తో వన్డేసిరీస్‌కు ఉమన్ ఇండియా రెడీ



**న్యూఢిల్లీ:** వుమన్ ఇండియా మరో సిరీస్‌కు సిద్ధం అయింది ఇంగ్లండ్, ఆసీస్ టెస్టుల్లో ఆ జట్లను చిత్తుగా ఓడించి రికార్డుసృష్టించింది. స్వదేశంలో ఆసీస్‌తోజరిగే టి20 వన్డే సిరీస్‌లకు భారతమ హిళాజట్టును బిసిసిఐప్రకటించింద.ఇ నలుగురు అన్‌క్యాప్‌నడ ప్లేయర్లకు వన్డే జట్టులో చోటు దక్కింది. టి20ల్లో అరంగేట్రంచేసిన శ్రేయాంక పాటిల్, టిటాస్‌సాధు, సైకా ఇషాక్ వన్డేజట్టులోకి వచ్చారు. మరోవైపు 20 ఏళ్ల మన్నత్‌కశ్యకు వన్డే, టి20 జట్లలో ఛాన్స్ దక్కింది. స్వదేశంలో టీమిండియా ఆసీస్ జట్టుతోమూడు వన్డేలు, మూడు టి20లు ఆడుతుంది. ఈనెల 28 నుంచి వన్డే సిరీస్‌ప్రారంభం అవుతుంది. అన్ని వన్డేలు ముంబయిలోని వాంఖడే స్టేడియంలోనే జరుగుతాయి. టి20 సిరీస్ జనవరి ఐదవ తేదీనుంచి ప్రారంభం కానుంది. అన్ని టి20 మ్యాచ్‌లు ముంబయిలోని డివై పటేల్‌స్టేడియంలో జరుగుతాయి. వన్డే జట్టులో హార్మన్‌ప్రీత్ కెప్టెన్సీలో స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్, షెఫాలీ వర్మ, దీప్తశర్మ, యస్తికాభాటియా, రిచాఘోష్, అమంజోత్‌కౌర్, శ్రేయాంక పాటిల్, మన్నత్ కశ్యప్, సైకా ఇషాక్, రేణుకాసింగ్ ఠాకూర్, టిటాస్ సాధు, పూజావస్త్రాకర్, స్నేహ్‌రాణా, హార్లీన్ డియోల్‌లు ఉన్నారు.

## ఎల్‌ఎస్జీ మెంటార్‌గా సురేష్ రైనా?



**ముంబయి:** ఐపిఎల్ 2024 సీజన్‌లో సురేష్‌రైనా కొత్త పాత్రలో కనిపిస్తున్నాడు. ఈసారి చెన్నైజట్టుకు కాకుండామరోజట్టుకు సేవలందిస్తున్నట్లు తెలిసింది. లక్నో సూపర్‌జెయింట్స్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరించనున్నట్లు తెలుస్తోంది. మిస్టర్ ఐపిఎల్‌గా పేరున్న సురేష్‌రైనా ఇప్పటికే ఎల్‌ఎస్జీతో ఒపనపందంచేసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. దీనికితోడు రైనా చేసిన ట్వీట్‌కూడా బలంచేకూరుస్తోంది. అది అంతా అబద్ధం అని నెట్టింట వైరల్ అయితే అది నిజం ఎందుకు కాకూడదు అని రైనా చేసిన ట్వీట్‌తో ఎల్‌ఎస్జీ మెంటార్‌గా వెళుతున్నాడన్నది నిజం అని తెలుస్తోంది. ఇప్పటివరరకూ మాజీ ప్లేయర్ గౌతమ్‌గంభీర్ ఉన్నాడు. వేలానికి మందు ఆ పదవికి రాజీనామాచేసి తన పాతజట్టు కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తో డీల్‌కుదుర్చుకున్నాడు.గంభీర్‌స్థానం రైనాతోభర్తీచేసేందుకు ఎల్‌ఎస్జీ సిద్ధం అవుతోంది. ఐపిఎల్‌లో రైనాకు మంచి రికార్డు ఉంది. ఇప్పటివరకూ సీఎస్కే తరపున ఆడిన ఈ లెఫ్ట్‌హ్యాండర్ 2016, 2017లలో గుజరాత్ లయన్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. సిఎస్కే బ్యాన్ పూర్తయ్యాక మళ్లీజట్టుతరపున వచ్చాడు. 2022 సీజన్‌కుముందు రిటైర్మెంట్ పలికాడు. అప్పటినుంచి వ్యాఖ్యాతగా కొనసాగుతున్నాడు.

## దక్షిణాఫ్రికా పిచ్‌లపై బౌలర్లదే ఆధిపత్యం

### మ్యాచ్‌కు ముందు కెప్టెన్ రోహిత్



**సెంచూరియన్:** భారత్ ప్రొటీస్‌జట్లమధ్య జరిగే తొలిటెస్ట్‌పై మ్యాచ్‌కు ముందు కెప్టెన్ రోహిత్‌శర్మ మీడియాతోమాట్లాడాడు. ఈ సిరీస్‌ను విజయంతోఆరంభించాలని చూస్తున్న టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ దక్షిణాఫ్రికా పిచ్‌లపై బౌలర్లు ఆధిపత్యంతో ఉంటారన్నాడు. సఫారీ పిచ్‌లు పేసర్లకు అనుకూలంగా ఉంటాయని, బౌన్స్ ఎకునకవగా ఉండే వికెట్‌పై పేసర్లు పట్టు సాధిస్తారన్నాడు. మానయచ్‌జరుగుతున్న కొద్దిపిచ్‌పై పగుళ్లు వల్లబానయటర్లకు కష్టం అవుతుందని, మ్యాచ్‌జరిగే ఐదురోజులు మొత్తంపిచ్ ఒకేలా ఉంటుందని, ఐదు రోజులూ బంతి బౌన్స్ అవుతూనే ఉంటుందన్నాడు. ప్రతిరోజూ బౌలర్లను ఎదుర్కొనడం సవాలేనని, గతంలో ఇక్కడ ఆడిన అనుభవం ఉంది. ప్రస్తుతంజట్టులో చాలామంది సీనియర్లు ఉన్నారని, ఇలాంటపరిస్థితుల్లోప్రొటీస్ క్వాలిటీ బౌలింగ్ అటాక్‌పైచేయి సాధించడం అంత ఈజీ కాదని, ఇలాంటిపరిస్థితుల్లోనే అద్భుతంగా పోరాడి విజయం సాధిస్తే సంతోషంగా ఉంటుందన్నాడు టెస్టుకు సిద్ధం కావడానికి మంచి సమయం ఉందని, విజయం సాధించేందుకుప్రయత్నిస్తామని రోహిత్ అన్నాడు.

## ధోనీ రికార్డుపై కన్నేసిన రోహిత్

**ముంబయి:** వన్డే వరల్డ్‌కప్ ఓటమి తర్వాత రెస్ట్‌లో ఉన్న కెప్టెన్‌రోహిత్‌శర్మ మళ్లీ టెస్ట్ సిరీస్‌తో సిద్ధం అయ్యాడు. రోహిత్‌తోపాటు సీనియర్ ఆటగాళ్లు విరాట్‌కోహ్లీ, జస్‌ప్రీత్‌బుమ్రా ఈసిరీస్‌లోభాగం కానున్నారు. మంగళవారంనుంచి సెంచరియన్ వేదికగా జరిగే తొలిటెస్టుతోసిరీస్ షురూ అవుతోంది. ఈటెస్టుకుముందు రోహిత్‌శర్మను అరుదైన రికార్డు ఊరిస్తోంది. మొదటి టెస్ట్‌లో హిట్‌మ్యాన్ రెండు సిక్స్‌లు కొడితే టెస్టుక్రికెట్‌లో అత్యధిక సిక్స్‌లు బాదిన రెండో భారత ఆటగాడిగా రికార్డుల కెక్కుతాడు. ఈక్రమంలో భారత మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీని రోహిత్ అధిగమిస్తాడు. టెస్టుల్లో ఇప్పటివరకూ రోహిత్‌శర్మ 77 సిక్స్‌లు, ధోనీ 78 సిక్స్‌లు బాదు. ఇక ఈ అరుదైన ఘనత సాధించిన జాబితాలో టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ 90 సిక్స్‌లతో తొలిస్థానంలో ఉన్నాడు.

## బాక్సింగ్‌డే టెస్టుకు భారీ వర్షం ముప్పు

### నేడు టీమిండియా వర్సెస్ సౌతాఫ్రికా తొలిటెస్ట్



**సెంచూరియన్:** దక్షిణాఫ్రికా పర్యటనలోఉన్న టీమిండియా ప్రపంచటెస్ట్ ఛాంపియన్‌షిప్ 23-25లోభాగంగా ఆతిథ్య దక్షిణానరఫికాతో రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. మంగళవారం జరిగే బాక్సింగ్‌డే టెస్ట్‌కు విజయమే లక్ష్యంగా బరిలోకి వస్తోంది.అయితే ఈ బాక్సింగ్ డే టెస్ట్‌కు భారీ వర్షం అడ్డంకి అవుతోంది. మంగళవారం కూడా భారీ వర్షం పడే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికలతో మైదానాన్ని పూర్తిగా కవర్లతో కప్పి ఉంచారు. వర్షం కారణంగా టీమిండియా తమ చివరి ప్రాక్టీస్ సెషన్‌ను రద్దుచేసుకుంది. మ్యాచ్‌జరిగే సమయంలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షంకురిసే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే తొలిరోజు ఆటపూర్తిగా రద్దయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. తొలిరోజే కాకుండా రెండోరోజు ఆటకూడా రద్దయ్యే అవకాశాలున్నాయి. వర్షంకారణంగా మ్యాచ్‌కు అంతరాయం కలిగి ప్రారంభం అయితే పిచ్‌పూర్తిగా బౌలర్లకు సహకరిస్తుంది. పేసర్లు స్వింగ్, రివర్స్ స్వింగ్‌తోనిప్పులు చెరుగుతారు పేస్‌కు అనుకూలంగా ఉండే దక్షిణాఫ్రికా పిచ్‌లపై బ్యాటింగ్ బ్యాటర్లకు సవాలే. ఇక టెస్ట్ టీమ్‌లో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్, యశస్విజైస్వాల్, విరాట్‌కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కెఎస్‌భరత్, కెఎల్‌రాహుల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, శార్దూల్‌ఠాకూర్, మహ్మద్ సిరాజ్, ముకేష్‌కుమార్, జస్‌ప్రీత్‌బుమ్రా, ప్రసిద్‌కృష్ణలు బరిలోకి దిగుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 5-69, Pratipadu (V), Pentapadu (M), West Godavari Dist., Tadepalligudem-534146. Telefax:08818-220791, 225046, RNI No. APTEL/2004/13724, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.